ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కర్నూలు
బుధవారం 23 ఆగస్టు 2017 | 16



ఈవీఎం ఓటింగ్‌పై అవగాహన కల్పిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి సత్యనారాయణ

నేడే

నంద్యాల ఉప ఎన్నిక



నంద్యాల టూటౌన్ పోలీసుస్టేషన్ వద్ద ఐజీ ఇక్బాల్, ఇతర పోలీసు అధికారులు..

వివరాలు 6, 7 పేజీలు, సెంటర్‌స్ప్రెడ్‌లో..



- ఉదయం 7 గంటల నుంచి పోలింగ్
- సామగ్రితో కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది
- పకడ్బందీ ఏర్పాట్లు చేసిన ఎన్నికల అధికారులు
- పర్యవేక్షించిన జిల్లా ఎన్నికల అధికారి సత్యనారాయణ

నంద్యాల ఓటరు తీర్పు ఇచ్చే సమయం రానే వచ్చింది. బుధవారం ఉదయం 7 నుంచి 6 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుంది. సాయంత్రం ఆరు లోపు క్యూలో ఉన్న వారు ఓటు వేసేవరకు సమయం ఇస్తారు. ఎన్నికల అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. సిబ్బంది సామగ్రి తీసుకుని పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. బరిలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి, వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి సహా మొత్తం 15 మంది ఉన్నారు.

ఓటర్లు, ఏర్పాట్ల వివరాలు

నియోజకవర్గం	: నంద్యాల
మొత్తం ఓటర్లు	: 2,18,858
మహిళలు	: 1,10,018
పురుషులు	: 1,07,778
ఇతరులు	: 62
పోలింగ్ కేంద్రాలు	: 255
అత్యంత సమస్యాత్మకం	: 141
సమస్యాత్మకం	: 70
సాధారణ కేంద్రాలు	: 44
పోలింగ్ సిబ్బంది	: 1,630
ఈవీఎంలు	: 320
ఎన్నికల నిర్వహణ సిబ్బంది	: 1500
రక్షణ సిబ్బంది	: 6,000
రూట్లు	: 20
జోన్లు	: 20

ఆ అప్పులు వసూలు చేయాలి

తిరిగిరాని రూ. 8 లక్షల కోట్లు రాబట్టాలి 2
ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలి
యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ డిమాండ్



కర్నూలులో నినాదాలు చేస్తున్న వివిధ బ్యాంకుల సిబ్బంది

మట్టి గణపతిని పూజిద్దాం

రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలతో అనర్థం 16
పర్యావరణహితంగా చవితి వేడుకలు జరుపుకుందాం
25 నుంచి వినాయక చవితి నవ రాత్రోత్సవాలు





పొదుపు భవన్‌లో మాట్లాడుతున్న న్యాయపోరాట కమిటీ కన్వీనర్ బాలసుందరం

సిట్టింగ్ న్యాయమూర్తితో విచారణ జరిపించాలి

- ప్రీతిబాయిది ఆత్మహత్య కాదు.. హత్యే
- సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశం
- జనార్దన్‌రెడ్డిని, ఆయన కుమారులను అరెస్టు చేయాలి
- ప్రీతిబాయి న్యాయ పోరాట కమిటీ

కర్నూలు(కలెక్టరేట్): కట్టమంచి రామలింగారెడ్డి రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థిని ప్రీతిబాయిది ఆత్మహత్య కాదని అది హత్యేనని ప్రీతిబాయి న్యాయపోరాట కమిటీ కన్వీనర్ బాలసుందరం ఆరోపించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని పొదుపు భవన్‌లో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రీతి బాయిది ఆత్మహత్య కాదని.. హత్యేనని అందుకు కారకులైన జనార్దన్‌రెడ్డి, ఆయన కుమారులు హర్షవర్ధన్‌రెడ్డి, దివాకర్ రెడ్డిలపై ఎస్సీ ఎస్టీ కేసు, నిర్భయ కేసు, హత్య కేసులను నమోదు చేసి అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సాక్ష్యాలను తారుమారు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, విచారణ పేరుతో మృతురాలి తల్లిదండ్రులను అధికారులు తమ కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటూ బెదిరిస్తున్నారని ఆరోపించారు. ప్రీతిబాయి మృతిపై సిట్టింగ్ న్యాయమూర్తితో విచారణ చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉన్నతమైన స్థానంలో ఉన్న కేవీసుబ్బారెడ్డి, బజరంగదళ్ ప్రతాప్‌రెడ్డి, సర్పంచుల సంఘం నాయకుడు బిర్రు ప్రతాప్ రెడ్డి కట్టమంచికి మద్దతుగా రావడం శోచనీయమన్నారు. ప్రీతిబాయి మృతిపై ప్రభుత్వం వేసిన త్రిసభ్య కమిటీపై తమకు నమ్మకం లేదని ఆ కమిటీలో విద్యార్థి, ప్రజా సంఘాల నుంచి ఒక్కో నాయకుడ్ని సభ్యుడిగా చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు ఈనెల 24న ఇచ్చిన రాష్ట్ర బంద్ కార్యక్రమాన్ని ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రీతిబాయి తల్లిదండ్రులు, దాదాపు 45 విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

బంద్ చేపట్టవద్దు: జేసీ-2 రామస్వామి

శ్రీనివాసరెడ్డిపై విద్యార్థి సంఘాల నాయకులు చేసిన దాడికి నిరసనగా ఆంధ్రప్రదేశ్ అన్-ఎయిడెడ్ పాఠశాలల సంఘం ఈనెల 24వ తేదీన ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త బంద్‌ను ఉపసంహరించుకోవాలని జాయింట్ కలెక్టర్-2 రామస్వామి ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్లయ్యకు సూచించారు. మంగళవారం జేసీ-2 చాంబర్‌లో ఆంధ్రప్రదేశ్ అన్-ఎయిడెడ్ పాఠశాలల సంఘం నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ-2 మాట్లాడుతూ ప్రీతిబాయి మృతి సమస్య రోజురోజుకూ జటిలం అవుతున్న దృష్ట్యా ఈనెల 24న చేపట్టనున్న రాష్ట్ర వ్యాప్త బంద్‌ను ఉపసంహరించుకోవాలన్నారు. ఈ సమావేశంలో డీఈవో తాహెరాసుల్తానా, తదితరులు ఉన్నారు. కాగా శ్రీనివాసరెడ్డికి మద్దతుగా రెడ్ల యువజన సంక్షేమ సంఘం చేపట్టిన ర్యాలీకి ఆంధ్ర ప్రదేశ్ అన్-ఎయిడెడ్ పాఠశాలల సంఘానికి సంబంధం లేదని ఆంధ్రప్రదేశ్ అన్-ఎయిడెడ్ పాఠశాలల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్లయ్య తెలిపారు.

అహోబిలంలో కలెక్టర్, ఎన్నికల వ్యయ పరిశీలకుడు


కలెక్టర్‌కు స్వాగతం పలుకుతున్న వేద పండితులు

ఆళ్లగడ్డ: అహోబిల లక్ష్మీ నరసింహ స్వామిని కలెక్టర్ సత్యనారాయణ, ఎన్నికల వ్యయ పరిశీలకుడు ముక్కంటికెవెన్ మంగళవారం దర్శించుకున్నారు. వీరికి ఈవో కామేశ్వరమ్మ, ప్రధాన అర్చకులు వేణుగోపాలన్, వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వీరు దిగువ, ఎగువ అహోబిల లక్ష్మీనరసింహస్వాములకు వేద పండితులతో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం పీఠాధిపతి రంగనాథ యతీంద్ర మహాదేశికన్‌ను కలిసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు.

రైతుబంధు రుణం ఇక ఆన్‌లైన్‌లో..

అక్రమాలకు చెక్

కర్నూలు(అగ్రికల్చర్): రైతులు తమ పంట ఉత్పత్తులకు మార్కెట్లో సరైన ధర లేనప్పుడు యార్డులోని గోదాముల్లో నిల్వ చేసుకొని రైతు బంధు పథకం ద్వారా రుణం పొందేందుకు ఇక కమిటీ కార్యాలయాల వద్ద పడిగాపులుగాయాల్సిన పని లేదు. ప్రభుత్వం తీసుకున్న కొత్త నిర్ణయం ప్రకారం రైతులు ఆన్‌లైన్‌లో రుణం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దీని వల్ల రైతులు రుణం కోసం పడిగాపులు తప్పనున్నాయి. రుణం కోసం ఎవరినీ ప్రాధేయపడాల్సిన అవసరం ఉండదు. ఎవరికీ మామూళ్లు ఇచ్చుకోనవసరం లేదు. మార్కెటింగ్ శాఖ త్వరలోనే ఆన్‌లైన్‌లో రైతు బంధు రుణ విధానాన్ని అమలు చేయబోతోందని అధికార వర్గాలు తెలిపాయి. జిల్లాలో ఈ పథకం అమలుకు ప్రభుత్వం రూ. 7.56 కోట్లను మంజూరు చేసింది. కర్నూలుకు రూ. 25 లక్షలు, ఆదోనికి రూ. 50 లక్షలు, నంద్యాలకు రూ. 2.50 కోట్లు, ఎమ్మిగనూరు మార్కెట్ కమిటీకి రూ. 20 లక్షలు, ఆళ్లగడ్డకు రూ. 60 లక్షలు, డోన్‌కు రూ. 6 లక్షలు, నందికొట్కూరుకు రూ. 80 లక్షలు, ఆత్మకూరుకు రూ. 80 లక్షలు, బనగానపల్లెకు రూ. 5 లక్షలు, కోవెలకుంట్లకు రూ. 1.60 కోట్లు, ఆలూరుకు, పత్తికొండ మార్కెట్ కమిటీలకు రూ. 50 లక్షలు మంజూరు చేశారు. రైతులకు రైతుబంధు వరం లాంటిదని అధికారులు చెబుతున్నారు. అయితే జిల్లాలో చాలా మంది రైతులు ఈ పథకాన్ని వినియోగించుకోవడం లేదు. రుణం అవస్థలు పడలేక యార్డుకు తెచ్చిన సరుకును అయిన కాడికి తెగనమ్మి నష్టపోతున్నారు. మార్కెట్ కమిటీల్లోని గోదాముల్లో పంట సరుకును కుదువబెట్టి రూ. 2 లక్షల దాకా రుణం తీసుకోవచ్చు. 6 నెలల వరకు వడ్డీ చెల్లించాల్సిన అవసరం ఉండదు. కొన్ని కమిటీల్లో ఈ పథకం రుణం వ్యాపారులు, రాజకీయ నాయకులే దక్కించుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇకపై రైతుల బ్యాంకు అకౌంట్లకే రుణం జమ అవుతుందని, కర్నూలు మార్కెట్ కమిటీ సెక్రటరీ శివరామకృష్ణశాస్త్రి తెలిపారు. మార్కెట్ కమిటీ యార్డుల్లో అందుబాటులో ఉన్న గోదాముల వివరాలను ఆన్‌లైన్‌లో ఉంచుతారు. పంట సరుకు నిల్వకు రైతులు అనుకూలమైన గోదాములను ఎంపిక చేసుకొని ఆన్‌లైన్‌లోనే రుణం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

ఎక్కువ మంది రైతులకు రుణం

- సెక్రటరీ, శివరామకృష్ణశాస్త్రి

ఎక్కువ మంది రైతులకు రైతు బంధు ద్వారా రుణం అందించవచ్చు. మార్కెట్ కమిటీ యార్డుల్లో ఉన్న గోదాములు అందుబాటులోకి వస్తాయి. రైతులు పైరవీకారుల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదు.

ఆ అప్పులు వసూలు చేయాలి

తిరిగిరాని రూ. 8 లక్షల కోట్లు రాబట్టాలి

బ్యాంకుల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

ఎస్బీహెచ్ వద్ద బ్యాంకు ఉద్యోగుల సభ

కర్నూలు(న్యూసిటీ): దేశవ్యాప్తంగా రూ. 8 లక్షల కోట్లు తిరిగిరాని అప్పులు ఉన్నాయని, వాటిని వెంటనే రికవరీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ కన్వీనర్ బి.నాగరాజు డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా బ్యాంకుల సమ్మెలో భాగంగా జిల్లా వ్యాప్తంగా మంగళవారం అన్ని ప్రభుత్వ బ్యాంకులు మూసివేసి అధికారులు, ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. నగరంలోని గాయత్రి ఎస్టేట్ దగ్గర సేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్యాంకు వద్ద ఏర్పాటు చేసిన బహిరంగభలో యూనియన్ నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా కన్వీనర్ నాగరాజు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బ్యాంకుల్లో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేసేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బ్యాంకులని ప్రైవేటీకరించరాదని, ఒక దాంట్లో మరొకటి విలీనం చేయరాదని కోరారు. దేశవ్యాప్తంగా రూ. 8 లక్షల కోట్లు తిరిగిరాని



ఆంధ్రాబ్యాంకు వద్ద సమ్మె చేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది



ఎస్బీహెచ్ వద్ద సమ్మెలో ప్రసంగిస్తున్న యూఎఫ్‌బీయూ కన్వీనర్ నాగరాజు

అప్పులు ఉన్నాయని వాటిని వెంటనే రికవరీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. బ్యాంకు అప్పు ఎగవేతదారులను క్రిమినల్ నేరస్తులుగా పరిగణించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశ సంపదంతా బడా పారిశ్రామిక చేతుల్లోకి వెళ్లిపోయిందని, బ్యాంకింగ్ వ్యవస్థ కార్పొరేట్ వ్యక్తుల ఆధీనంలోని వెళ్లకుండా బయటకి తీసుకువచ్చే విధంగా ప్రణాళికలను రూపొందించాలని ఆయన కోరారు. సెప్టెంబర్ 15న లక్ష మంది బ్యాంకు ఉద్యోగులతో చలో పార్లమెంటు కార్యక్రమాన్ని చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఈఎఫ్‌బీయూ ఎన్‌సీబీఈ నాయకులు రోజారమణి, విద్యాసాగర్, విశ్వనాథ్, ఏఐబీఓసీ నాయకులు రమణ, విశ్వనాథ్, జగదీశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ఆంధ్రాబ్యాంకు జోనల్ కార్యాలయం వద్ద..

నగరంలోని ఆంధ్రాబ్యాంకు జోనల్ కార్యాలయం వద్ద అధికారులు, ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. యుఎఫ్‌బీయూ జోనల్ కార్యదర్శి కే.శివక్రిష్ణ, పి.మౌలాలి మాట్లాడుతూ కార్పొరేట్ ఎన్‌పీలను, బ్యాంక్ బోర్డు బ్యూరోలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్లయ్య, టి.దుర్గాప్రసాద్, రాఘవేంద్ర, సత్యమూర్తి, శివభాస్కర్, అధికారులు, ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

కాటమయ్యకు వాన పూజలు

పట్టణంలోని ఆలయాల్లో జలాభిషేకం

ఎడ్ల బండ్లతో ఊరేగింపు

నందికొట్కూరు రూరల్: నందికొట్కూరు పట్టణంలో వరుణ దేవుడి కరుణ కోసం కురువ సంఘం ఆధ్వర్యంలో కాటమయ్యకు పూజలు చేశారు. మంగళవారం కురువపేట నుంచి మహిళలు కలశాలు, బోనం కుండలు నెత్తిన పెట్టుకుని, ఎడ్లబండ్లతో ఊరేగింపు నిర్వహిస్తూ ప్రధాన ఆలయాల్లోని దేవుళ్లకు జలాబిషేకం నిర్వహించి పూజలు చేశారు. కలశాలు, ఎడ్లబండ్లతో ఊరేగింపు ముందుకు సాగుతుండగా డప్పు వాయిద్యాలతో యువతులు రోడ్డు వెంట బిందెలతో నీరు పోసుకుంటూ ఆలయానికి చేరుకున్నారు. ఆ తర్వాత పోతురాజు కుంటలోని కాటమయ్యకు పూజలు నిర్వహించారు. వర్షం కురువకపోతే ప్రతిసారి కాటమయ్యకు పూజలు నిర్వహించడంతో వర్షం కురుస్తుందన్న నమ్మకంతో ఈ పూజలు చేస్తున్నామని రైతులు తెలిపారు. పూజల అనంతరం పోతురాజుకుంటలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.


ఎడ్లబండ్లతో ప్రదర్శన

అన్నం తింటుండగానే..

- ఫిట్స్ వచ్చి విద్యార్థి మృతి
- ఊపిరితిత్తుల మార్గంలోకి అన్నం చేరడంతో

గడివేముల:

భోజనం చేస్తుండగా ఫిట్స్ వచ్చాయి. అన్నం ఊపిరితిత్తుల మార్గంలోకి వెళ్లడంతో ఊపిరాడలేదు. అస్వస్థతకు గురైన విద్యార్థిని ఆస్పత్రికి తరలిస్తుండగా చనిపోయాడు. ఈ ఘటన గడివేముల మండలంలో జరిగింది.

కె.బొల్లవరం గ్రామానికి చెందిన హేమచంద్రుడు, చంద్రకళకు ఇద్దరు కుమారులు. మొదటి సంతానం వంశీదర్ (10). మండల కేంద్రంలోని ఓ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నాడు. రోజులాగే మంగళవారం కూడా స్కూల్‌కు వెళ్లాడు. మధ్యాహ్న భోజనం తినేందుకు స్నేహితులతో కలిసి కూ ర్చున్నాడు. అన్నం తింటుండగా ఫిట్స్ రావటం తో ఆహారం అన్నవాహిక ద్వారా కాకుండా ఊపిరితిత్తుల మార్గంలోకి వెళ్లడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. పాఠశాల యాజమాన్యం వంశీధర్‌ను వెంటనే ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే చనిపోయాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు విగతజీవిగా మారిన కొడుకును చూసి గుండెలవిసేలా రోదించారు.



మృతి చెందిన వంశీధర్



రోదిస్తున్న కుటుంబసభ్యులు

పెద్ద తుంబళం వద్ద స్కార్పియో బోల్తా పడ్డ ఘటనలో

డ్రైవర్ మృతి



మృతి చెందిన రాజు (ఫైల్)

ఆదోని: ఆలూరు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ సోదరుడు కుమార్ గౌడ్ ప్రయాణిస్తున్న స్కార్పియో వాహనం బోల్తా పడ్డ ఘటనలో కుమార్‌గౌడ్ అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలిసిందే. ఇదే ఘటనలో తీవ్ర గాయాలపాలైన ఆదోని కార్వన్‌పేటకు చెందిన కారు డ్రైవర్ కురువ రాజు (28)కు ఆదోనిలో చికిత్స చేశాక మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం అర్ధరాత్రి మృతి చెందాడు. రాజుకు భార్య హారుణి, నెల వయసు ఉన్న కొడుకు, తండ్రి భీమన్న ఉన్నారు. రాజు మృతదేహానికి పంచనామా నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించామని పెద్దతుంబళం ఎస్ఐ హుసేన్‌బాషా తెలిపారు.

చెక్‌బౌన్స్ కేసులో జైలు, జరిమానా

కర్నూలు(లీగల్): చెల్లని చెక్కు ఇచ్చిన ఓ మెస్ నిర్వాహకుడికి న్యాయమూర్తి జైలు, జరిమానా విధించారు. ప్రసన్న మెస్ అధినేత, కర్నూలుకు చెందిన శ్రీని వాసులుకు రవికుమార్ 2011లో రూ.3లక్షలు అప్పు ఇచ్చాడు. 2014లో శ్రీనివాసులు రవికుమార్ బ్యాంక్ చెక్కు ఇచ్చాడు. డ్రా చేసుకునేందుకు వెళ్లగా ఖాతాలో డబ్బు లేకపోవడంతో చెక్కు బౌన్స్ అయింది. దీంతో రవికుమార్ కోర్టును ఆశ్రయించాడు. కేసు విచారణలో నేరం రుజువు కావడంతో శ్రీనివాసులుకు ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి కే.బాలకోటేశ్వరరావు ఏడాది జైలుశిక్ష, రూ.5వేలు జరిమానా విధించారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

మంత్రాలయం: మండలంలో 10 మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేశారు. చెట్నపల్లె గ్రామానికి చెందిన శివ, మల్లయ్య, అనుమంతు, వెంకట్రాముడు, లక్ష్మన్న, దుల్లయ్య, మహానంది, మల్లేష్, భీమేష్, లక్ష్మన్న గ్రామ సరిహద్దులో ఉన్న తుంగభద్ర నది తీరం లో పేకాట అడుతుండగా పట్టుకున్నారు. వారి నుంచి రూ. 5,100లను స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశామని ఎస్ఐ శ్రీనివాసనాయక్ తెలిపారు.

మహిళ అనుమానాస్పద మృతి

అదనపు కట్నం కోసం చంపారని తండ్రి ఫిర్యాదు



మృతి చెందిన లక్ష్మి

బనగానపల్లె: మండలంలోని బీరవోలు గ్రామానికి చెందిన లక్ష్మి (18) మృతిచెందింది. కాగా అదనపు కట్నం కోసం అత్తింటి వారు తన కూతుర్ని హత్య చేశారని మృతురాలి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

నందివర్గానికి చెందిన ఊసోళ్ల సుబ్బరాయుడు తన కూతురు లక్ష్మికి బీరవోలు గ్రామానికి చెందిన దేశపోగుల రాజమోహన్‌తో 9 నెలల క్రితం పెళ్లైంది. వివాహం జరిగినప్పటి నుంచి భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవి. అదనపు కట్నం తేవాలని భర్త, మామ, అత్త, చిన్నమామ, అవ్వ లక్ష్మిని శారీరకంగా, మానసికంగా హింసించేవారు. సోమవారం కూడా భార్యాభర్తలు గొడవపడ్డారు. లక్ష్మి అనుమానాస్పందంగా చనిపోయింది. కాగా తన కూతురు లక్ష్మిని ఆమె భర్త రాజమోహన్, మామ సుబ్బరాయుడు, అత్త అచ్చమ్మ, చిన్న మామ బాలుడు, అవ్వ తిమ్మమ్మ కలిసి గొంతు నులిమి హత్య చేసి, పారిపోయారని తండ్రి సుబ్బరాయుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రాజమోహన్‌తో పాటు పాటు మరో నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ హనుమంతరెడ్డి తెలిపారు. లక్ష్మి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

కూలిన మట్టి మిద్దె.. తప్పిన ప్రమాదం

చాగలమర్రి: చిన్నవంగలి గ్రామంలో వేమిరెడ్డి నర్సిరెడ్డికి చెందిన మట్టిమిద్దె మంగళవారం తెల్లవారుజామున కూలిపోయింది. ఇంట్లో నిద్రిస్తుండగా విరిగి పడుతున్న శబ్ధం వినిపించగానే కుటుంబ సభ్యులు భయాందోళనతో బయటకు వచ్చారు. దీంతో ప్రాణాపాయంతో బయటపడ్డారు. ఫ్రిజ్, టీవీ, బీరువా, ఇతర సామాగ్రి ధ్వంసమయ్యాయి. దాదాపు రూ.1.50 లక్షల దాకా నష్టం వాటిల్లిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం గురించి తహసీల్దార్ మాలకొండయ్యకు వినతి రూపంలో తెలియజేశారు. వీఆర్వో ఇమామ్ బాషా కూలిన మట్టిమిద్దెను పరిశీలించి నివేదికలను తహసీల్దార్ కార్యాలయంలో అందజేశారు.



కూలిన మట్టి మిద్దె

రైలు ఢీకొని చిరుత మృతి

నంద్యాల టౌన్: నల్లమల అడవి ప్రాంతంలో సోమవారం రాత్రి రైలు ఢీ కొని చిరుత మృతి చెందింది. నంద్యాల నుంచి విజయవాడకు వెళ్తున్న అమరావతి రైలు ఢీకొట్టడంతో చిరుత మృతి చెందినట్లు అటవీ శాఖ అధికారులు చెప్పారు. మృతి చెందిన చిరుతకు పోస్టుమార్టం నిర్వహిచారు.



చనిపోయిన చిరుత

'ఆర్ఎంపీలకు చట్టబద్ధతపై హర్షం'

నంద్యాల (ఎడ్యుకేషన్): రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎంపీలకు చట్టబద్ధత కల్పించింది. దీంతో ఆర్ఎంపీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం పట్టణంలోని సెవెన్ హిల్స్ హాస్పిటల్‌లో జరిగిన సమావేశంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు రాధాకృష్ణయ్య హాజరయ్యారు. 40 సంవత్సరాల సుదీర్ఘ పోరాటాలకు ఫలితంగా మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం రాజధాని అమరావతిలో ఆర్ఎంపీలకు చట్టబద్ధమైన గుర్తింపునిస్తూ జీవో జారీ చేయటం ఆనందంగా ఉందన్నారు. ఈ ఉత్తర్వుల పట్ల సీఎం చంద్రబాబు నాయుడుకు, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్‌కు ఆర్ఎంపీల సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

మురుగు.. వరద

● కాల్వల కోసం తీసిన గుంతలు

● ఇళ్ళల్లోకి చేరిన మురుగు, వర్షపు నీరు

నంద్యాల రూరల్: కాల్వలు తీశారు.. కట్టడం మరిచారని మండలంలోని పొన్నాపురం కాలనీవాసులు వాపోతున్నారు. గత 25 రోజుల క్రితం కాలనీలో మురుగు నీరు పోయేందుకు కాల్వాల కోసం ఇళ్ల ముందు గుంతలు తీసారు. అయితే పనులు జరగకపోవడంతో కాల్వల్లో మురుగు నీరు నిల్చి పోయిందని, దీనికి తోడు గత రెండు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో, వర్షాపునీరు కాల్వలోని మురుగు నీరు కలసి, కాల్వలు నిండి ఇండ్లల్లోకి వచ్చి నిల్చి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఇళ్లంతా దుర్వాసర కొట్టడంతో పాటు దోమల బెడద ఎక్కువైందన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి కాల్వల నిర్మాణం త్వరగా చేపట్టాలని కోరుకుంటున్నారు.



పొన్నాపురం కాలనీలో ఇంట్లోకి చేరిన వర్షపు నీరు



ఇంటి ఆవరణలో నిల్వ ఉన్న మురుగునీరు

25రోజులుగా తొవ్విన గుంతలను పూడ్చలేదు



కాలనీలో 25 రోజులుగా కాల్వల కోసం గుంతలు తీసి, కాల్వ నిర్మాణాలు చేపట్టకపోవడంతో కాల్వలో ఎక్కడి మురుగు నీరు అక్కడే ఆగిపోయింది. దీనికి తోడు వర్షపు నీరు కలవడంతో మురుగు నీరు ఇంట్లోకి వచ్చి ఆగిపోయింది. గత రెండు రోజులుగా వంట చేసుకోవడం కూడా కష్టంగా ఉంది. అధికారులు స్పందించి మురుగు పోయేందుకు చర్యలు తీసుకోవాలి.

- కమాల్‌బీ

'జాతీయ బ్యాంక్‌ల ప్రైవేటీకరణ ఆపాలి'



ధర్నాలో మాట్లాడుతున్న లోకల్ సెక్రటరీ పరదేశి కిరణ్

నంద్యాల రూరల్: కేంద్ర ప్రభుత్వం జాతీయ బ్యాంక్‌ల ప్రైవేటీకరణను వెంటనే ఆపాలని ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ లోకల్ సెక్రటరీ పరదేశి కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ ఆవరణలో యూఎఫ్‌బీయూ ఆధ్వర్యంలో అన్ని శాఖల బ్యాంక్ ఉద్యోగులు కలసి ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సీపీఎం నాయకులు ఎండీ గౌస్, కార్యదర్శి దేవేంధ్రనాథ్ రెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జాతీయ బ్యాంక్ వ్యతిరేక విధానాలకు స్వస్థి చెప్పకుంటే, బ్యాంక్‌ల మనుగడ కష్టమని అన్నారు. బ్యాంక్ రుణాలను ఎగ్గొటిన 30 కార్పోరేట్ యాజమాన్యాల పేర్లను బహిరంగపర్చాలని డిమాండ్ చేశారు. పార్లమెంటరీ స్టాడింగ్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలని కోరారు. జాతీయ బ్యాంక్‌లను ప్రైవేటీకరణ చేయడం వల్ల పేద, బడుగు వర్గాలు రుణాలు దొరకక ఆర్థికంగా చితికి పోతాయని తెలిపారు. ఈ ధర్నాలో మద్దిలేటి, ధర్మశేషు, సుబ్బన్న, పూర్ణ చంద్రరావు, నజీర్, మాధవీలత, పలు బ్యాంక్‌ల సిబ్బంది పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న 'శ్రీవిద్యా ప్రధాన గణపతి'

నంద్యాల (కల్చరల్): నంద్యాల సంజీవనగర్ కోదండ రామాలయంలో భగవత్ సేవా సమాజ్ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన శ్రీవిద్యా ప్రధాన గణపతి విగ్రహం ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటోంది. విద్యార్థులు గణపతి అనుగ్రహం పొందేందుకు ఈ సంవత్సరం విద్యా ప్రధాన గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు భగవత్ సేవా సమాజ్ కమిటీ అధ్యక్షుడు సముద్రాల సూరయ్య తెలిపారు. మంగళవారం సంజీవనగర్ రామాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినయం-విజ్ఞానం పొందడానికి శ్రీవిద్యా ప్రధాన గణపతికి సేవా సమాజ్ ఆధ్వర్యంలో ఈనెల 25 నుంచి 29వ తేదీ వరకు ఐదు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గత ఐదేళ్లుగా ప్రత్యేక ఆకర్షణలతో, వాతావరణ కాలుష్య రహిత గణపతులను వినూత్నరీతుల్లో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ ఏడాది శ్రీ విద్యా ప్రధాన గణపతిని 22 వేల పెన్సిళ్లు, పుస్తకాలు, పెన్నులు, తదితర విద్యాసంబంధమైన వస్తువులతో తయారు చేయించామన్నారు. నిమజ్జనం రోజున వీటిని విద్యార్థులకు పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. అనంతరం గణేష్ ఉత్సవాల కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు బింగుమళ్ల సుబ్బలక్ష్మయ్య, చక్రపాణి, పద్మనాభయ్య, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



శ్రీవిద్యా ప్రధాన గణపతి చిత్రం

ఘనంగా ఆరాధనా ఉత్సవాలు



సమాధి వద్ద పూజలు నిర్వహిస్తున్న శిష్య బృందం

గడివేముల: మండల పరిధిలోని బూజునూరు గ్రామ శివారులోని విజయదర్గానందగిరి మాతాజీ 8వ ఆరాధనా ఉత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. విజయదుర్గానందగిరి మాతాజీ సమాధిని పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మాగాయత్రి నందగిరి, శారదానంద మాతాజీ భక్తులకు హితోపదేశం చేశారు. అనంతరం ఆశ్రమం వద్ద అన్నదానం చేశారు.

ఈ కార్యక్రమంలో మాతాజీ శిష్యుడు శివనాందస్వామి, భక్తులు పాల్గొన్నారు.

'పాడి అభివృద్ధితో సేంద్రియ వ్యవసాయాభివృద్ధి'

పాణ్యం: రైతులు పాడి అభివృద్ధితో సేంద్రీయ వ్యవసాయాభివృద్ధి సాధించవచ్చని జిల్లా వ్యవసాయ ఉప సంచాలకులు ఉమామహేశ్వరమ్మ అన్నారు. మంగళవారం ఆమె బలపనూరులోని బీర పంటను పరిశీలించారు. బీర పంటకు రక్షణగా కంది పంట వేయడంతో చీడపీడలు నివారించవచ్చన్నారు. ప్రతి రైతు పాడి ఆవును పెంచుకోవడం ద్వారా సేంద్రీయ ఎరువులు అందుబాటులో ఉంచుకోవచ్చన్నారు. సేంద్రీయ ఎరువులతో నాణ్యమైన ఉత్పత్తులు దిగుబడి సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో ఏవో ఉషారాణి, బీపీఎం సంధ్యారాణి, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

'సమర్థులకే ఓటు వేయాలి'

నంద్యాల టౌన్: సమర్థవంతులైన నాయకులకే ఓటు వేయాలని ఏపీ వడ్డెర సంఘం నాయకుడు వెంకటేష్ అన్నారు. స్థానిక వడ్డెర సంఘ కార్యాలయంలో మంగళవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన అభివృద్ధి మన చేతిలో ఉందని ప్రజలు గుర్తించి ఓటు వేయాలని అన్నారు. సమావేశంలో రామసుబ్బయ్య, నాగరాజు, రాఘవేంద్ర పాల్గొన్నారు.

'ఏర్పాట్లు పూర్తి'

గోస్పాడు: నంద్యాల ఉప ఎన్నిక నేపథ్యంలో మండలంలో ఉన్న 39 పోలింగ్ బూత్‌లలో ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహసీల్దార్ సుధాకర్ తెలిపారు. మండలంలో దాదాపు 28,800 మంది ఓటర్లు ఉన్నారు. అందరికీ ఓటర్ స్లిప్‌లు బీఎల్‌వోల ద్వారా పంపిణీ చేశామన్నారు.

సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా: నంద్యాల ఉప ఎన్నిక నేపథ్యంలో మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన యాళ్లూరు, జిల్లెల్ల, కృష్ణాపురం, దీబగుంట్ల, కానాలపల్లెలో ప్రత్యేక పోలింగ్ నిఘా ఏర్పాటు చేశారు.

సీనియర్ ఫొటోగ్రాఫర్‌కు సన్మానం



ఫొటోగ్రాఫర్ వాసును సన్మానిస్తున్న నంద్యాల లైన్స్ క్లబ్ సభ్యులు

నంద్యాల రూరల్: ప్రపంచ ఫొటో గ్రాఫర్స్ దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ నంద్యాల సేవా ప్రగతి అధ్యక్షుడు పెసల శ్రీకాంత్ ఆధ్వర్యంలో సీనియర్ ఫొటోగ్రాఫర్ చింతలపల్లె వాసును మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ఫొటోగ్రాఫర్ వాసు గత 32 సంవత్సరాలుగా ఫొటోగ్రఫీని తన వృత్తిగా ఎంచుకొని ఎంతో మంది నాయకుల వద్ద మన్ననలు పొందారన్నారు. వాసు పట్టణంలో అందరికీ సుపరిచితుడని, నంద్యాలలో జరిగే ముఖ్యమైన రాజకీయ నాయకుల, స్వచ్ఛంద సంస్థల కార్యక్రమాల్లో పాల్గొంటుంటారన్నారు. ఒకవైపు ఫొటోగ్రఫీ వృత్తిలో ఉంటూనే, మరోవైపు బీజేపీ అనుబంధ సంస్థ ఆర్ఎస్ఎస్ శాఖ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటుంటారని అన్నారు. సన్మానంలో డాక్టర్ భార్గవర్ధన్‌రెడ్డి, చంద్రశేఖర్, వరప్రసాద్, నరేష్ పాల్గొన్నారు.

ట్రిపుల్ తలాక్‌పై సుప్రీం కోర్టు తీర్పు హర్షణీయం: సీపీఎం

నంద్యాల రూరల్: భారతదేశ అత్యున్నత న్యాయస్థానం ట్రిపుల్ తలాక్‌పై ఇచ్చిన తీర్పు హర్షనీయమని సీపీఎం పార్టీ నాయకుడు మస్తాన్‌వలి మంగళవారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ముస్లిం దేశాల్లో లేని నిబంధనలు, ముస్లిం పర్సనల్ లా పేరున అమలుచేస్తున్న ట్రిపుల్ తలాక్‌ను దేశ అత్యున్నత న్యాయస్థానం చెల్లదని తీర్పు ఇవ్వటం ముస్లిం మహిళల్లో ఆనందాన్ని నింపిందని అన్నారు. భవిష్యత్‌లో ఇక విడాకులు కావాలంటే కోర్టుకు వెళ్లాల్సిందేనని తెలిపారు. ఇది పురుష అహంకారానికి గొడ్డలి పెట్టని అన్నారు.

ఓటు వజ్రాయుధం..

- ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలి
- డబ్బు, మద్యానికి లొంగడం ప్రజాస్వామ్య వ్యవస్థ దౌర్భాగ్యమే..
- నంద్యాల ఉప ఎన్నిక పోలింగ్ నేడు

నంద్యాల: దక్షిణాది రాష్ట్రాల్లో ప్రస్తుతం జరుగుతున్న నంద్యాల ఉప ఎన్నిక ఓ హాట్ టాపిక్.. 2014లో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ మూడున్నరేళ్ళ పాలనకు ఈ ఎన్నికలు రెఫరెండం కాబోతున్నాయి. మరో పక్క ప్రతిపక్షంలో ఉన్న వైసీపీకి 2019 ఎన్నికల భవిష్యత్‌ను నిర్ణయించే ఎన్నికలుగా మారడంతో పోరు ఉత్కంఠ రేపుతోంది. నంద్యాల ఉప ఎన్నికలో 15 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నప్పటికీ ప్రధానంగా వైసీపీ, టీడీపీల మధ్య నువ్వానేనా అన్నట్లుగా పోటీ నెలకొంది. 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ సైతం మూడున్నరేళ్ల తరువాత ప్రజల ముందుకు వచ్చింది. ఉప ఎన్నికలోతి బలహీనపడిన కాంగ్రెస్ తమ అభ్యర్థిగా ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన నేతను బరిలోకి దింపింది. తద్వారా టీడీపీ, వైసీపీలకు భారీగా ఓట్లు చీల్చడం ద్వారా గెలుపు ఓటములపై సందిగ్ధత నెలకొల్పేంతగా ఉప ఎన్నికల బరిలో పావులు కదుపుతోంది. ఈ నేపథ్యంలో ఓట్ల కొనుగోళ్ల అంశం తెరపైకి వచ్చింది. గెలుపు, ఓటములు ప్రధానంగా డబ్బుపైనే ఆధారపడి ఉన్నాయని మేధావులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నంద్యాల ఉప ఎన్నికల సమరంలో అంతిమ ఘట్టం పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఇప్పటికే ఎన్నికల సమరంలో బరిలో నిలిచిన ప్రధాన పార్టీల అభ్యర్థులు గెలుపే ధ్యేయంగా ఓట్ల కోసం వివిధ రూపాల్లో కొనుగోలు వ్యవహారం ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యం చేసేదనే అభిప్రాయం ఉంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటుకు ఉన్న విలువను నోటుతో లెక్క కట్టి చేస్తున్న ఓట్ల కొనుగోళ్లతో ఓటుకు ఉన్న విలువ భవిష్యత్ రోజుల్లో ఇంకా ఎంత స్థాయికి దిగజారుతుందోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది. తమ గెలుపు మార్గాలను అన్వేషించు కొనేందుకు ప్రధాన నేతలందరు ఓట్ల కొనుగోళ్లకు రూ. కోట్లు గుమ్మరించారు. ఈ నేపథ్యంలో ఓటుకు ఉన్న విలువ ఇది అంటూ కొన్ని ప్రాంతాల్లో కళాజాతల ద్వారా ప్రచారం, ఫేస్ బుక్ లాంటి సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం జరిగినా నోట్లకు ఓట్లు అమ్ముడయ్యాయి. ఓటు విలువను తెలియజేస్తూ భారత ఎన్నికల కమీషన్ బహిరంగ హోర్డింగ్‌లు, వాల్‌పోస్టర్లు, కరపత్రాలతో ప్రజా చైతన్యానికి ఏర్పాటు చేసినప్పటికీ డబ్బు, మద్యం ప్రవాహం ఎక్కువగా అగుపిస్తోంది.



రాజులంతా ప్రజలే.. ప్రజలే పావులు

భారత దేశ ప్రజా స్వామ్య వ్యవస్థకు ప్రపంచ స్థాయిలో గుర్తింపు ఉందని మన అందరికి తెలిసిందే. అసలు విషయానికి వస్తే ప్రజా స్వామ్య వ్యవస్థలో ప్రజలే రాజులు .. అంటే రాజులు (ప్రజలు) చెప్పిందే వేదం, శాసనం కూడా. ప్రజాస్వామ్యంలో అతికీలకమైనదిగా ఉన్నా, ప్రజలచేత ఎన్నుకోబడే ప్రభుత్వాలు. ప్రజా ప్రతినిధులు ఉన్నారు. ఎన్నికల సమయంలో మంచివారికి ఓటేయాలని, ప్రజా సమస్యలపై స్పందించే వారికి ఓటేయాలని ప్రజలు నిర్ణయించుకున్నా అమల్లో ఆచరణ సాధ్యం కాక పోతుండడంతో ఓట్లకు నోట్లు హల్‌చల్ చేస్తున్నాయి. ఎన్నికలు రాగానే ఓటును కక్కుర్తి పడి అమ్మడం, కొనడం ప్రజాస్వామ్య వ్యవస్థకు దౌర్భాగ్యమైతే .. బ్రహ్మాస్త్రమైన ఓటు విలువ అధఃపాతాళానికి వెళ్లిపోతున్నదని మేధావులు, ప్రజాస్వామ్య వాదులు వాపోతున్నారు. ఓట్లకు నోట్లు ఎరగా వేసి కొనే నాయకులంతా అధికారంలోకి వస్తే కనీసం వారిని ఏ విషయంలోనైనా నిలదీయడానికి కూడా ఓటుకు నోటు అడ్డు రావడం ఖాయం. ఒకప్పుడు రూ.100, రూ.200లతో ప్రారంభమైన ఓటు విలువ నేడు ఒక పార్టీ రూ.1000 పంచితే మరో పార్టీ రూ.2000 వరకు పంచింది. ఎవరికి వారు ఓటర్లను ప్రలోభపెట్టేందుకు వివిధ రూపాల్లో కానుకలు, బహుమానాలు, గృహోపకరణాలను సైతం పంచారు.

నిర్లక్ష్యం వీడదాం .. ఓటు వేద్దాం..

ఓటు ఒక బ్రహ్మాస్త్రం అని, పాశుపతాస్త్రం అని తెలిసికూడా నోట్లకు అమ్ముడు పోయేవారు ఒక వైపు ఉండగా.. నాణేనికి రెండోవైపు ఓటు వేయడం ఎందుకు దండగ అంటూ ఓటు హక్కును వినియోగించని వారు కూడా చాలామంది ఉన్నారు. ఇందులో ముఖ్యంగా ఉన్నత చదువులు చదివి సమాజంలో బాగా స్థిరపడ్డవారు ఎందరో ఉన్నారు. వీరంతా నిర్లక్ష్యాన్ని వీడి ఓటు అనే వజ్రాయుధ్దాని వినియోగించాలి. ఓటు హక్కు వినియోగంలో లక్ష్యాన్ని 60 లేదా 70 శాతం కాకుండా 100 శాతం అయ్యేటట్లుగా చేస్తే సమాజ మార్పులో ఓటుకు ఉన్న విలువకు మరింత ప్రాధాన్యత పెరుగుతుందనడంలో సందేహం లేదు.

మీరు వెళ్లిపోండి

- శిల్పా చక్రపాణిరెడ్డిని కోరిన పోలీసులు
- అభ్యంతరం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్సీ

నంద్యాల(ఎడ్యుకేషన్): వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి ఇంటి వద్ద మంగళవారం రాత్రి పోలీసులు భారీగా మోహరించారు. ఇంటి లోపల, బయట ఏజెంట్లు, కార్యకర్తలు అధిక సంఖ్యలో ఉండటంతో.. ఎన్నికల నియమావళి అమల్లో ఉందని, గుంపులు గుంపులుగా ఉండకూడదని పోలీసులు హెచ్చరించారు. మోహన్‌రెడ్డి ఇంట్లో ఆయన సోదరుడు శిల్పా చక్రపాణిరెడ్డి ఉండటంతో.. ఆయన్ను కూడా వెళ్లిపోయాలని సూచించారు. అయితే చక్రపాణిరెడ్డి నిరాకరించారు. తాను స్థానికుడినని, తమది ఉమ్మడి కుటుంబమని, తన ఆధార్ కూడా ఇక్కడిదేనని చెప్పారు. దీంతో పోలీసులు, శిల్పా సోదరుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఎంతకూ శిల్పా చక్రపాణిరెడ్డి వెళ్లకపోవడంతో పోలీసు అధికారులు వెనుతిరిగి పోయి మోహన్‌రెడ్డి ఇంటి వద్ద షాడో టీమ్‌ను ఏర్పాటు చేశారు.



సీఐతో మాట్లాడుతున్న శిల్పా మోహన్ రెడ్డి, అతని కుమారుడు

కట్టు దిట్టమైన భద్రత మధ్య పోలింగ్

స్వేచ్ఛగా ఓటు వేయండి: ఎస్పీ గోపీనాథ్ జెట్టీ



పొన్నాపురం పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ గోపీనాథ్‌జెట్టి

నంద్యాల రూరల్: ఓటర్లు ప్ర శాంతంగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాట్లు చేసిన ట్లు ఎస్పీ గోపీనాథ్ జెట్టీ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అయ్యాలూరు, పొన్నాపురం లోని పోలింగ్ కేంద్రాలను ఆయ న పరిశీలించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఓట ర్లు నిర్భయంగా, స్వేచ్ఛగా ఓటు వేసేందుకు ప్రశాంత వాతావరణాన్ని కల్పించామన్నారు. మండలంలోని 54 కేంద్రాల వద్ద గట్టి బందోబస్తును ఏర్పాటు చేశామన్నా రు. విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది ప్రజల్లో భద్రతాభావాన్ని కల్పించే విధంగా శిక్షణ ఇచ్చామన్నారు. పోలింగ్ నిర్వహణ అంత వెబ్‌కాస్టింగ్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం ఉంటుందన్నారు. విశాఖపట్నం ఎస్పీ రాజశేఖర్‌బాబు నంద్యాల రూరల్ ఇన్‌చార్జిగా ని యమించామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది, ప్రజలు గుంపులు గుంపులుగా తిరగరాదన్ని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు వినియోగించుకోవాలి : డీఎస్పీ చక్రవర్తి

గోస్పాడు: నంద్యాల ఉప ఎన్నికల నేపథ్యంలో మండలంలో ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఆళ్ళగడ్డ డీఎస్‌పీ చక్రవర్తి అన్నారు.

మంగళవారం మండలంలోని గ్రామాల్లో ఆయన పర్యటించారు. పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగించుకోకుండా ఎవరైనా అడ్డుపడితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ యుగంధర్‌బాబు, ఎస్ఐ నరేష్ పాల్గొన్నారు.

ఇక్కడే.. అధిక ఓట్లు

● నంద్యాల మండలంలో అయ్యలూరు

● గోస్పాడు మండలంలో యాళ్లూరు

నంద్యాల టౌన్: నంద్యాల నియోజకవర్గంలో నంద్యాల, గోస్పాడు మండలాల్లో అధిక ఓట్లు ఉన్న గ్రామాలు అభ్యర్థుల విజయాన్ని నిర్ణయించే అవకాశం ఉంది. నంద్యాల మండలంలోని 20 గ్రామ పంచాయతీల పరిధిలో 47,386 ఓటర్లు ఉన్నారు. గోస్పాడు మండలంలోని 15 గ్రామ పంచాయతీల పరిధిలో 28,844 ఓటర్లు ఉన్నారు. నంద్యాల మండలంలోని అయ్యలూరు గ్రామంలో 4,366 ఓట్లు అధికంగా ఉండగా కానాలలో 3,951, పెద్ద కొట్టాలలో 3,861, పోలూరులో 3,451 ఓటర్లు అధికంగా ఉన్నాయి. గోస్పాడు మండలంలో యాళ్లూరులో అధికంగా 4,788 ఓటర్లు, రెండో స్థానంలో దీబగుంట్ల 3,140 ఓట్లు, మూడో స్థానంలో 2,934 ఓట్లు అధికంగా ఉన్నాయి. నంద్యాల మండలంలోనే అత్యల్ప ఓట్లు 415 ఓట్లు ఉన్నాయి. గోస్పాడు మండలంలో అత్యల్ప ఓట్లు 413 ఉన్నాయి. 646 ఓట్లు ఉన్న గ్రామాలు అభ్యర్థుల విజయంపై ప్రభావం చూపుతాయని పలువురు భావిస్తున్నారు.

ఓటర్లకు గుర్తింపు కార్డు తప్పనిసరి

ఓటు వేయడానికి వెళ్లే ఓటరు తప్పనిసరిగా గుర్తింపు కార్డు తీసికెళ్లాలి. ఓటరు స్లిప్ లేదా సీరియల్ నంబర్ తప్పనిసరిగా తెలుసుకొని ఉండాలి. వీటితో పాటు ఏదైనా గుర్తింపు కార్డు ఉండాలి. ఓటరు కార్డు, రేషన్ కార్డు, ఆధార్‌కార్డు, వాహన లైసెన్స్ కార్డు, పాన్‌కార్డు, పాస్‌పోర్టు కార్డు, ఇన్‌కంట్రసీ కార్డు, బ్యాంకు పుస్తకం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి ఓటరు తప్పనిసరిగా తీసుకొని వెళ్లాలి.



ఏకదంతా.. ఎన్నికలవ్వనీ స్వామీ..!

నంద్యాల ఉప ఎన్నిక వల్ల పట్టణంలో వినాయక చవితి కోలాహలం కనిపించడం లేదు. ఈనెల 21వ తేదీ వరకు పది రోజులపాటు ప్రచార హోరులో ప్రజలు మునిగిపోవడంతో గణేష్ ఉత్సవాలపై దృష్టి సారించలేదు. పట్టణంలో ఎక్కడా వినాయక చవితి ఉత్సవాల సందడి లేదు. గణేష్ విగ్రహాల కొనుగోలు, అమ్మకాలు అంతంత మాత్రమే జరిగాయి. పట్టణంలో ఎన్నికల నిబంధనలు అమలులో ఉండటంతో యువకులలో గణేష్ ఉత్సవ కమిటీలపట్ల పెద్ద ఆసక్తి కనబడటం లేదు. ఈనెల 28 వరకు ఎన్నికల నిబంధనలు అమలులో ఉండటంతో మైకులు బాణాసంచా, సాంస్కృతిక కార్యక్రమాలు జరపడానికి వీలు లేదు. రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన నంద్యాల ఉప ఎన్నిక గణేశుడి ఉత్సవాలకు ఆటంకంగా మారాయి. పట్టణంలో ప్రతి ఏటా 200కుపైగా విగ్రహాలను నెలకొల్పేవారు. ఈ ఏడాది ఎన్నికలతో ఈ సంఖ్య తగ్గే అవకాశం ఉందని ఉత్సవ నిర్వాహకులు పేర్కొన్నారు.

- నంద్యాల (కల్చరల్)



ఉప ఎన్నికల హడావుడి కారణంగా గణపతి విగ్రహాలు ఇలా దుకాణాలకే పరిమితమయ్యాయి. బుధవారం పోలింగ్ ముగిశాకైనా అమ్మకాలు పెరుగుతాయని వ్యాపారులు ఆశిస్తున్నారు.

బలగాల మోహరింపు

● నంద్యాల ఉప ఎన్నిక పోలింగ్ నిర్వహణకు భారీ భద్రత ఏర్పాట్లు

● పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర బలగాలు, ఏపీ ఎస్పీ పోలీసులు విధులు

● రాయలసీమ ఐజీ ఇక్బాల్ అహమ్మద్ నేతృత్వంలో పర్యవేక్షణ

● సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద డ్రోన్ కెమెరాలతో నిఘా

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నిక పోలింగ్‌కు భారీగా పోలీసు బలగాలను మోహరించారు. నంద్యాల ఉప ఎన్నికలో ప్రధాన పార్టీలు టీడీపీ, వైసీపీలు నువ్వా నేనా అంటూ విజయం సాధించేందుకు సర్వశక్తులు ఒడ్డాయి. టీడీపీ తరపున రాష్ట్ర మంత్రులు, ముఖ్య నేతలు స్థానికంగా ఉండి ప్రచారంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండు రోజులు, నందమూరి బాలకృష్ణ ఒక రోజు ప్రచారంలో పాల్గొన్నారు. వైసీపీ అధ్యక్షుడు ప్రచారం ప్రారంభం నుంచి ముగింపు వరకు నంద్యాలలోనే ఉండి ప్రచారం చేశారు. ఇంకా ఆ పార్టీ ముఖ్య నేతలు సైతం ఇక్కడే ఉండి ప్రచారం నిర్వహించారు. ఈ నేపథ్యంలో పోలింగ్ సందర్భంగా ఉద్రిక్తత, ఘర్షణలు జరగకుండా పోలింగ్‌ను ప్రశాంతంగా నిర్వహించేందుకు కనీవినీ ఎరుగుని స్థాయిలో పోలీస్ బలగాలను మోహరించారు.

255 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్‌కు ఏర్పాట్లు

నంద్యాల అర్బన్‌లో వార్డులు 42, పోలింగ్ కేంద్రాలు 159, నంద్యాల రూరల్‌లో 20 గ్రామ పంచాయతీలు, పోలింగ్ కేంద్రాలు 57, గోస్పాడు మండలంలో 17 గ్రామ పంచాయతీలు, పోలింగ్ కేంద్రాలు 39, మొత్తం 255 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఒక్కో పోలింగ్ కేంద్రానికి 9 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తారు. ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్, ఒక అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్, ముగ్గురు అదర్ ప్రిసైడింగ్ అధికారులు(వోపీవోలు) విధులు నిర్వహిస్తారు. వీరు కాక ఒక మైక్రో అబ్జర్వర్, ఇద్దరు వెబ్ క్యాస్టర్లు, ఒక వీడియో గ్రాఫర్ విధుల్లో ఉంటారు. నియోజకవర్గంలోని పోలింగ్ బూత్‌ల వారీగా 20 సెక్టార్లుగా విభజించారు.

సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా

నంద్యాల నియోజకవర్గంలో ఉప ఎన్నికల సందర్భంగా అత్యంత సమస్యాత్మక, సమస్యాత్మక గ్రామాలతో పాటు పట్టణంలోని అత్యంత సమస్యాత్మక వార్డులు, సమస్యాత్మక వార్డుల పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాల వద్ద కట్టు దిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర బలగాలు, ఏపీఎస్‌పీ పోలీస్ బలగాలు మాత్రమే విధులు నిర్వహిస్తారు. స్థానిక పోలీసులతో పాటు జిల్లాలోని ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన పోలీసులు ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద బారికేడ్లు, 144 సెక్షన్ అమలులో విధులు నిర్వహిస్తారని పోలీస్ అధికారిక వర్గాలు వెల్లడించాయి.

రాయలసీమ ఐజీ నేతృత్వంలో..

నంద్యాల ఉప ఎన్నికల పోలింగ్ పర్యవేక్షణకు మొత్తం రాయలసీమ ఐజీ ఇక్బాల్ అహమ్మద్ నేతృత్వం వహిస్తున్నారు. రాయలసీమ డీఐజీ ఘట్టమనేని శ్రీనివాస్, జిల్లా ఎస్పీ గోపినాథ్‌జెట్టీ ఆధ్వర్యంలో నంద్యాల అర్బన్, నంద్యాల రూరల్, గోస్పాడు మండలాలకు ముగ్గురు ఐపీఎస్ అధికారులు భద్రతా చర్యలను పర్యవేక్షిస్తున్నారు. నంద్యాల అర్బన్‌కు చిత్తూరు జిల్లా ఎస్పీ రాజశేఖర్‌బాబు, నంద్యాల రూరల్‌కు ప్రకాశం జిల్లా ఎస్పీ సత్య యేసుబాబు, గోస్పాడు మండలానికి విశాఖ ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ పర్యవేక్షిస్తున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లా నుంచి ఏఎస్‌పీలు, డీఎస్‌పీలు, సీఐలు, ఎస్‌ఐలను భారీ ఎత్తున బందోబస్తు నిమిత్తం నియమించారు. 8 బెటాలియన్‌ల కేంద్ర బలగాలు, 20 బెటాలియన్‌ల ఏపీఎస్‌పీ బలగాలు తరలి వచ్చాయి. మరో పక్క ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరుగనున్న ఓటింగ్‌ను ప్రత్యేక నిఘా వ్యవస్థ ద్వారా పర్యవేక్షించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం బూత్‌ల వారీగా వీడియో చిత్రీకరణ, ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పోలీసులు బాడీఓన్ కెమెరాలు, సీసీ కెమెరాలతోపాటు సమస్యాత్మక కేంద్రాల వద్ద డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా చర్యలు ఏర్పాటు చేశారు.

సమస్యాత్మక గ్రామాలు, అర్బన్‌లో పోలింగ్ కేంద్రాలు ఇవే..

నంద్యాల నియోజకవర్గంలో పోలింగ్ సందర్భంగా సమస్యాత్మక గ్రామాలు, పోలింగ్ కేంద్రాలను అధికారులు ఇప్పటికే గుర్తించి అందుకు తగ్గట్టుగా పోలీస్ బలగాలతో భద్రతా చర్యలకు ఏర్పాట్లు చేశారు. అత్యంత సమస్యాత్మక గ్రామాలుగా పోలూరు, పులిమద్ది, భీమవరం, కొత్తపల్లె, పెద్దకొట్టాల, పాండురంగాపురం, చాపిరేవులు, మిట్నాల, కానాల, హెచ్ఎస్ కొట్టాల, రైతునగర్, అయ్యలూరు, పొన్నాపురం, చాబోలు, పార్వతీపురం, దీబగుంట్ల, కానాలపల్లె, పసురుపాడు, గోస్పాడు, జిల్లెల్ల, యాళ్ళూరు, బీవీ నగర్ ఉన్నాయి. సమస్యాత్మక గ్రామాలుగా పుసులూరు, జూలేపల్లె, ఎం.కృష్ణాపురంలలో భద్రత పటిష్టంగా చేశారు. నంద్యాల పట్టణంలోని 42 వార్డుల్లో సైతం అత్యంత సమస్యాత్మక, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. ఈ కేంద్రాల పరిధిలో ఉన్న ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఏర్పాటు చేసిన కేంద్రాల వద్ద సైతం భారీ భద్రత ఏర్పాటు చేశారు. పట్టణంలోని పోలింగ్ కేంద్రాలు 18, 19, 20, 21, 22, 23, 24, 25, 26, 27, 28, 29, 30, 31, 34, 35, 36, 40, 41, 42, 43, 44, 45, 67, 68, 69, 70, 84, 85, 86, 87, 88, 109, 110, 111, 112, 113, 114, 115, 116, 117, 118, 121, 122, 123, 124, 128, 129, 130, 131, 136, 137, 140 నుంచి 149లు అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా 37, 38, 39, 46 నుంచి 50, 53 నుంచి 61, 63, 64, 74, 75, 76, 77, 89 నుంచి 108, 119, 120, 125, 126, 127, 132, 133, 134, 135, 138, 139, 154 నుంచి 160, 163, 164, 165, 166 ఉన్నాయి.

మొదటి సారిగా వాటర్ గన్స్ వినియోగం

నంద్యాల ఎన్నికల ప్రస్థానంలో మొట్టమొదటిసారిగా భద్రతా ఏర్పాట్లల్లో వాటర్ గన్స్‌ను ఉపయోగిస్తున్నారు. టెక్కె మార్కెట్ యార్డు ఆవరణలో ప్రత్యేక వాహనంతో కూడిన వాటర్ గన్స్ వ్యవస్థను ప్రయోగాత్మకంగా కూడా పోలీసులు పరిశీలించారు.

పోలింగ్‌కు సిద్ధం..

- వికలాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు
- 255 కేంద్రాలు



నంద్యాల బాలికల స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన బారికేడ్లు

నంద్యాల టౌన్: నంద్యాల ఉప ఎన్నికల నిర్వహణకు ఎన్నికల అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు ఎదురు కాకుండా వసతులు ఏర్పాట్లు చేశారు. వికలాంగులు వీల్ చైర్‌లలో వెళ్లడానికి ర్యాంపులు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు వివిధ శాఖల సహకారంతో అన్ని ఏర్పాట్లు చేశారు. పోలింగ్ సిబ్బంది, ఓటర్లకు మంచినీటి సౌకర్యం కల్పించడానికి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఏర్పాట్లు చేశారు. వికలాంగులు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్న వారు వీల్‌ఛైర్‌లో వెళ్లడానికి ఆర్‌అండ్‌బీ అధికారులు ర్యాంపులు ఏర్పాటు చేశారు. పారిశుధ్యంలో భాగంగా మరుగుదొడ్డు, బాత్ రూంల ఏర్పాట్లు పంచాయతీరాజ్ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఓటర్లకు ఇబ్బంది కలగకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు. నంద్యాల నియోజక వర్గంలో నంద్యాల మున్సిపాలిటీ, నంద్యాల మండలం, గోస్పాడు మండలాల్లో ఓటింగ్ కోసం 255 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. నంద్యాల మున్సిపాలిటీలో 159 పోలింగ్‌కేంద్రాలు, నంద్యాల మండలంలో 57, గోస్పాడులో 39 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. నంద్యాల మండలంలో 20 గ్రామాలు, గోస్పాడు మండలంలో 15 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. పోలింగ్ సిబ్బందికి కూడా తగిన ఏర్పాట్లు చేశారు.

పోలింగ్ కేంద్రం వైపు పయనం

- ఎన్నికల సామగ్రితో వెళ్లిన సిబ్బంది
- వాహనాలలో తరలిన సిబ్బంది
- సాయంత్రం 6 గంటలకు పోలింగ్ కేంద్రాలకు..

నంద్యాల టౌన్: నంద్యాల నియోజకవర్గం ఉప ఎన్నిక కోసం ఎన్నికల అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఎన్నికల సిబ్బంది గ్రామాలకు పయనమయ్యారు. సిబ్బంది వెళ్లడానికి వాహన సౌకర్యం కల్పించారు. వారితో పోలీస్ సిబ్బంది కలిసి వెళ్లారు. మంగళవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఎన్నికల సిబ్బందికి సామగ్రి అధికారులు అందజేశారు. నంద్యాల నియోజకవర్గం పరిధిలో మొత్తం 255 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఒక్కో కేంద్రానికి 9 మంది సిబ్బంది ప్రకారం వాహనాల్లో వెళ్లారు. మండలాల వారిగా గ్రామాల రూట్ మ్యాప్ ప్రకారం బస్సుల్లో అధికారులు తరలి వెళ్ళారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన పోలింగ్ సామగ్రితో సిబ్బందికి అవగాహన కల్పించారు. నియోజకవర్గంలోని 255 కేంద్రాలకు 2,295 మంది సిబ్బందిని తరలించారు. ఇందులో నంద్యాల మండల పరిధిలోని 20 గ్రామ పంచాయతీ పరిధిలోని 57 పోలింగ్ కేంద్రాలకు 513 మంది సిబ్బంది, గోస్పాడు మండలంలోని 15 గ్రామ పంచాయతీలో 39 పోలింగ్ కేంద్రాలకు 351 మంది సిబ్బందిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల్లో తరలించారు. ఎన్నికలలో పాల్గొనే సిబ్బందికి కలెక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈవీఎంల పనితీరు ఓటు వేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమస్యలు వచ్చినప్పుడు స్పందించాల్సిన విషయాలపై అవగాహన కల్పించారు. ఎన్నికల సిబ్బందికి తగిన ఏర్పాట్లు, భోజనం, రాత్రి బస ఏర్పాట్లపై వివరించారు. ఓటరు ఓటు వేయడానికి వచ్చిన సమయంలో ఓటరును గుర్తించే కార్డులపై వివరించారు.

సమస్యాత్మక కేంద్రాలపై డ్రోన్ కెమెరాల నిఘా

కెమెరాల పనితీరు పరిశీలించిన ఎస్పీ గోపినాథ్‌జెట్టీ



డ్రోన్ కెమెరా వ్యవస్థను పరిశీలిస్తున్న ఎస్పీ గోపినాథ్‌జెట్టీ

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా పోలింగ్‌ను నిర్వహించేందుకు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు ఎస్పీ గోపినాథ్‌జెట్టీ తెలిపారు. నియోజకవర్గంలో గుర్తించబడిన సమస్యాత్మక గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలపై డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచినట్లు తెలిపారు. డ్రోన్ కెమెరాల పనితీరును ట్రయల్ రన్ చేసి ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలింగ్‌ను ప్రశాంతంగా నిర్వహించేందుకు డ్రోన్ కెమెరాలతో పాటు 259 బాడీ ఓన్ కెమెరాలు, 60 సీసీ కెమెరాలతో అత్యంత సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన నిఘా వ్యవస్థను అమలు చేస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో వెబ్ కాస్టింగ్ కెమెరాలు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎటువంటి ఉద్రిక్తత, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు పకడ్బందీగా తీసుకున్నామన్నారు. జన సమూహాలు ఎక్కువగా ఉన్న చోట, రద్దీ ప్రదేశాలలో ఎత్తు ప్రదేశాల నుంచే ఫొటోల రూపంలో చిత్రీకరిస్తూ ఎప్పటికప్పుడు డ్రోన్ కెమెరాల సహాయంతో పోలింగ్‌ను పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు. డ్రోన్ కెమెరాల పరిశీలనలో విశాఖ ఎస్పీ రాహుల్‌దేవశర్మ, ఈ-కాప్స్ ఇన్‌చార్జి రామవరెడ్డి, పలువురు డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

గుండెపోటుతో కానిస్టేబుల్ మృతి

ఎన్నికల విధులకు వచ్చి..



మృతి చెందిన ఉమామహేశ్వరరావు

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికల విధుల బందోబస్తుకు వచ్చిన కానిస్టేబుల్ మంగళవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. గుంటూరు జిల్లా వినుకొండ పీఎస్ ఏఆర్ కానిస్టేబుల్ ఉమామహేశ్వరరావు(38) మంగళవారం ఉదయం ఛాతిలో నొప్పిగా ఉందని సహచరులతో చెప్పారు. ఆయన్ను వెంటనే పట్టణంలోని సురక్ష నర్సింగ్ హోమ్‌కు తరలించారు. గుండె నొప్పి తీవ్రంగా రావడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. వైద్యులు పరిశీలించి ఉమామహేశ్వరరావు మృతి చెందినట్లు ధ్రువీకరించారు. మృతుడికి భార్య, కొడుకు, కుమార్తె ఉన్నారు. ప్రస్తుతం భార్య నిండు గర్భిణి అని సహచరులు తెలిపారు. ఉమామహేశ్వరరావు మృతదేహాన్ని చూసేందుకు పోలీస్ అధికారులు వచ్చి సంతాపం వ్యక్తం చేశారు. ప్రత్యేక అంబులెన్స్‌లో మృతదేహాన్ని వినుకొండకు తరలించారు.

క్రైస్తవులు, దళితులకు జగన్ వెన్నుపోటు

ఆల్ ఇండియా దళిత క్రైస్తవ సంఘాల సమాఖ్య

నంద్యాల(ఎడ్యుకేషన్): క్రైస్తవులు, దళితులను వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి వెన్నుపోటు పొడుస్తున్నాడని ఆల్ ఇండియా దళిత క్రైస్తవ సంఘాల సమాఖ్య అధ్యక్షుడు జెరుసలేమ్ మత్తయ్య ఆరోపించారు. జగన్ మెడలో శిలువ ధరించి హిందూ ధర్మాన్ని అవమానపరుస్తూ పుష్కర స్నానాలు, పీఠాధిపతుల కాళ్లకు మొక్కుతూ, లోటస్ పాండ్‌లో యజ్ఞాలు, యాగాలు చేయడం క్రైస్తవ మత వ్యతిరేక చర్యలకు పాల్పడటం క్రైస్తవులను అవమానించడమేనని ఆయన ఆరోపించారు. హిందూ, క్రైస్తవ ఓట్ల కోసం మత రాజకీయాలు చేయడం సరికాదన్నారు.

మత పరంగా ఓటర్లను ఆకర్షించడం, ఓట్లు అడగటం నేరమని సుప్రీం కోర్టు తీర్పును కూడా లెక్కచేయకుండా జగన్ మత ప్రచారాలు చేయడం నేరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా దళిత క్రైస్తవ సంఘాల సమాఖ్య ఏపీ అధ్యక్షుడు జోసెఫ్, ప్రభాత్‌కుమార్, మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

శిల్పా సేవా సంస్థలపై ఫిర్యాదు



కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న టీడీపీ న్యాయవాది మనోహర్‌రెడ్డి

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్న సేవా సంస్థల్లో ఓటర్లను ప్రభావితం చేస్తున్నారని టీడీపీ న్యాయవాది మనోహర్‌రెడ్డి జిల్లా ఎన్నికల అధికారి ఎస్.సత్యనారాయణకు ఫిర్యాదు చేశారు. శిల్పా సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యావసర వస్తువుల అమ్మకం (శిల్పా సహకార్) కేంద్రంలో ఉచితంగా సరుకులు అందిస్తున్నారని, అలాగే శిల్పా మహిళా సహకార్‌లో సైతం ఓటర్లను ప్రభావితం చేస్తున్నారని, వెంటనే చర్యలు తీసుకోవాలని ఎన్నికల అధికారికి రాతపూర్వక ఫిర్యాదులు అందజేశారు. ఈ ఫిర్యాదులను పరిశీలిస్తామని ఎన్నికల నిర్వహణ అధికారి తెలిపినట్లు మనోహర్ రెడ్డి తెలిపారు.

స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోండి

రాయలసీమ ఐజీ ఇక్బాల్

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికలో ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని రాయలసీమ ఐజీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ అన్నారు. నంద్యాల టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎన్నికల ఈవీఎం మిషన్‌లను రాయలసీమ ఐజీ ఇక్బాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలిసారిగా ఓటరు తన ఓటును ఎవరికి వేసుకున్నాడనేది చూసుకోవటానికి, అనుమానాన్ని నివృత్తి చేసుకునేందుకు వీవీపాట్ ద్వారా చూసుకోవచ్చన్నారు. ఇది ఎవరికీ కనపడకుండా ఓటరు మాత్రమే చూసుకునే వెసులుబాటు ఉంటుందని అన్నారు.

వీడియో, వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ చిత్రీకరణ ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పారామిలటరీ, రాష్ట్ర పోలీస్ బలగాలతో గట్టి భద్రతను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఓటరు నిర్భయంగా, స్వేచ్ఛగా ఓటు వేసుకోవచ్చని సూచించారు.

కలెక్టరేట్‌లో వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్



కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్

కర్నూలు(కలెక్టరేట్): వెబ్ కాస్టింగ్ ద్వారా నంద్యాల ఉప ఎన్నికల పోలింగ్ ప్రక్రియను కవర్ చేస్తున్నారు. ఈ కవరేజీని కర్నూలు కలెక్టరేట్ నుంచి కూడా పరిశీలించేందుకు కాన్ఫరెన్సు హాలులో వెబ్‌కాస్టింగ్ మానిటరింగ్ సెల్‌ను ఏర్పాటు చేశారు. ఈ సెల్‌లో 10 కంప్యూటర్‌ల నంద్యాల నియోజకవర్గంలోని 255 పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తుంటారు. పోలింగ్ ప్రక్రియ ఎలా జరుగుతోంది.. పోలింగ్ సిబ్బంది విధులను ఎలా నిర్వహిస్తున్నారన్న అంశాలను పరిశీలిస్తుంటారు.

మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?

మెంటల్ ఎబిలిటీ

1. ఒక కోడ్ భాషలో PEACEను FEDIUగా రాశారు. అదే కోడ్‌లో FAITH ను ఎలా రాస్తారు?
ఎ) IVLEK బి) KLEVI
సి) EIKLK డి) ఏదీకాదు

2. ఒక కోడ్‌లో GENIUSను TVJOFHగా రాశారు. అదే కోడ్‌లో NATUREను ఎలా రాస్తారు?
ఎ) OBUSVF బి) FSVUBO
సి) UBOVFS డి) ఏదీకాదు

3. ఒక కోడ్‌లో GOODను 76గా రాశారు. అదే కోడ్‌లో HEARను ఎలా రాస్తారు?
ఎ) 67 బి) 58 సి) 49 డి) ఏదీకాదు

4. ఒక కోడ్‌లో STUDENTను FPWDRRRగా రాశారు. అదే కోడ్‌లో TEACHERను ఎలా రాస్తారు?
ఎ) XCUGISC బి) SCXCUGI
సి) IGUCSCX డి) ఏదీకాదు

(5 - 7) ఒక కోడ్ భాషలో
nic sac tic అంటే all are good
sac mic mec అంటే good luck people
tic mec rac అంటే all people nice
పై కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.

5. sac నకు సరైన కోడ్?
ఎ) good బి) luck సి) are డి) ఏదీకాదు

6. rac నకు సరైన కోడ్?
ఎ) luck బి) nice సి) all డి) people

7. mec నకు సరైన కోడ్?
ఎ) all బి)good సి)people డి) luck

8. 10, 5.5, 6.5, 15, 64, ------
ఎ) 520 బి) 256 సి) 128 డి) 156

9. 600, 120, 30, 10, 5, ------
ఎ) 6 బి) 8 సి) 4 డి) 5

10. 68, 14, 85, 13, 93, 12, 89, ----
ఎ) 15 బి) 16 సి) 17 డి) 18

11. 5, 6, 11, 17, 28, 45, ------
ఎ) 73 బి) 75 సి) 78 డి) 81

(12 - 14) భిన్నమైన దానిని తెలపండి?

12. ఎ) LOP బి) KPO సి) TGW డి) IRM

13. ఎ) 347 బి) 819 సి) 628 డి) 529


14. ఎ) రాగి బి) తగరం సి) తుత్తినాగం డి) జింక్

15. FAME : GOCH :: KING : --------
ఎ) IPKM బి) IKMP సి) PMKI డి) ఏదీకాదు

16. గడియారంలో సమయం గం7.30నిలు అయింది. నిమిషాల ముల్లు ఈశాన్యాన్ని చూపిస్తోంది అనుకొంటే గంటల ముల్లు ఏ దిక్కును సూచిస్తుంది?
ఎ) పడమర బి) దక్షిణం సి) ఉత్తరం డి) తూర్పు


17. విజయ్ కాలేజీకి వెళ్లాలనుకొన్నాడు. అతను తన ఇంటి నుంచి బయలుదేరాడు. అతని ఇల్లు తూర్పున ఉంది. ఆ రోడ్డు కూడలికి వచ్చిన తరవాత ఎడమవైపున ఆడిటోరియం ఉంది. అతని ఇంటికి ఎదురు రోడ్డులో బ్యాంక్ ఉంది. అయితే కాలేజ్ ఏ దిశలో ఉంది?
ఎ) దక్షిణం బి) ఉత్తరం సి) పడమర డి) తూర్పు

18. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?



ఎ) 260 బి) 220 సి) 280 డి) 240

19. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?




ఎ) L_{100} బి) N_{80} సి) M_{60} డి) L_{120}



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

20. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్య?



ఎ) 172 బి) 186 సి) 144 డి) 196

21. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా చెబుతున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్తకు కుమార్తె కొడుకు'. అయితే ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు ఏమవుతాడు?
ఎ) మేనమామ బి) మేల్లుడు
సి) అల్లుడు డి) సోదరుడు

22. ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అవినాష్ ఇలా చెబుతున్నారు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కుమారుడి సోదరి భర్త భార్యకు ఏకైక సోదరుడు.' అయితే ఫొటో లోని వ్యక్తికి అవినాష్ ఏమవుతాడు?
ఎ) అల్లుడు బి) సోదరుడు సి) తండ్రి డి) కుమారుడు

23. AA, BE, FI, OO, -------------
ఎ) EU బి) EV సి)FU డి) FV

24. AZ, CX, FT, JN, --------------
ఎ) DE బి) OF సి) FO డి)EP

25. TE, SF, QI, NN, ----------
ఎ) JU బి) KU సి) IV డి) TV

26. a - c - cbc - b - ca - cbab - a -
ఎ) babacac బి) baaabcc
సి) ababacc డి) ఏదీకాదు

27. aab - dab - cdabc - d - bc - d
ఎ) abcdc బి) bcdcd సి) cbcad డి) ఏదీకాదు

28. వికాస్ దక్షిణానికి 7మీ. నడిచిన తరవాత ఎడమవైపునకు తిరిగి 9 మీటర్లు నడిచాడు. చివరకు మరల కుడివైపునకు తిరిగి 5మీ. నడిచాడు. అయితే ఇప్పుడు వికాస్ బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ నైరుతి బి) 15 మీ వాయవ్యం
సి) 15 మీ ఆగ్నేయం డి) 15 మీ ఈశాన్యం

29. ఒక వరసలో అనిల్ కుడివైపునుంచి 24వ స్థానంలోను, ఎడమవైపునుంచి 17వ స్థానంలోను ఉన్నాడు. అదే వరసలో సునీల్ ఎడమవైపు నుంచి 26వ స్థానంలో ఉంటే కుడి వైపు నుంచి సునీల్ స్థానమెంత?
ఎ) 15 బి) 18 సి) 16 డి) 19

30. ఒక వరసలో నిశాంత్ కుడివైపునుంచి 18వ స్థానంలోను, ఎడమవైపు నుంచి 13వ స్థానంలోను ఉన్నాడు. అదే వరసలో నిరంజన్ తన కుడివైపునకు 5 స్థానాలు జరిగాడు ప్రస్తుతం అతను ఎడమవైపు నుంచి 22వ స్థానంలో ఉన్నట్లయితే కుడివైపు నుంచి నిరంజన్ మొదటి స్థానం ఎంత?
ఎ) 16 బి) 14 సి) 18 డి) ఏదీకాదు

31. ఇంటర్వ్యూని నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 10 కంటే 15 నిలు ముందుగా వచ్చారు. ఈ మేనేజింగ్ డైరెక్టర్, ఛైర్మన్ కంటే 30 నిలు ముందుగా వచ్చారు. ఛైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 45నిలు ముందు వచ్చారు. అయితే ఆయన ఏ సమయంలో ఇంటర్వ్యూ నిర్వహించవలసారు?
ఎ) గం. 11.00ని. బి) గం. 11.02ని.
సి) గం. 11.15 ని. డి) గం. 11.30ని.

32. అజయ్‌కు అతని తల్లిదండుల పెళ్లి రోజు నవంబరు 11, 15ల మధ్య అని గుర్తు. అతని సోదరి ఆర్తికి నవంబరు 13, 17ల మధ్య అని గుర్తు. అయితే వారి తల్లి దండ్రుల పెళ్లి రోజు ఎప్పుడు?
ఎ) నవంబరు 15 బి) నవంబరు 13
సి) నవంబరు 14 డి) ఏదీకాదు

33. (36 X 1/4) of 4 ÷ 6 x 2 - 8+6ను సూక్ష్మీకరించండి?
ఎ) 36 బి) 10 సి) 42 డి) ఏదీకాదు

34. P అంటే ÷, Q అంటే x, R అంటే -, S అంటే + అయితే 36P4Q5R8S4 విలువ ఎంత?
ఎ) 41 బి) 39 సి) 45 డి) ఏదీకాదు

35. కింది వానిలో సరైన దానిని తెలపండి
ఎ) 18 ÷ 3 X 4 - 5 + 3 = 20
బి) 25 ÷ 5X 3 - 6 + 4 = 15
సి) 35 ÷ 7X 6 - 4 + 7 = 33 డి) ఏదీకాదు

36. SHIPCYS పదంలోని అక్షరాల స్థానాలను మార్చగా ఒక పాత్యాంశం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి అక్షరం ఏమిటి?
ఎ) H బి) P సి) I డి) ఏదీకాదు


37. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్య ఏర్పడే పదాన్ని తెలపండి?
1. Mango 2. Music 3. Margin
4. Marble 5. Medium
ఎ) Music బి) Mango సి) Medium డి) Margin

38. ఈ రోజు నవంబరు 29 ఆదివారం. ఇది లీపు సంవత్సరమైతే మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?
ఎ) బుధవారం బి) గురువారం
సి) మంగళవారం డి) ఏదీకాదు

39. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల ఏది?
ఎ) నవంబరు బి) డిసెంబరు
సి) జనవరి డి) ఏదీకాదు

40. గడియారంలో సమయం గం.2.30 నిలు అయితే గంటల ముల్లు, నిముషాల ముల్లు మధ్య కోణమెంత?
ఎ) 100^0 బి) 90^0 సి) 105^0 డి) ఏదీకాదు

(41-46)



పై రేఖాచిత్రంలో దీర్ఘచతురస్రం భారతీయులను, వృత్తం సైనికులను, త్రిభుజం పురుషులను సూచిస్తుంది. పై రేఖాచిత్రం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

41. భారతీయులైన పురుషులను సూచించే అక్షరం?
ఎ) C బి) G సి) F డి) ఏదీకాదు

42. భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) G బి) D సి) E డి) ఏదీకాదు

43. పురుషులైన భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) C బి) F సి) D డి) ఏదీకాదు

44. భారతీయులను సూచించే అక్షరం?
ఎ) F బి) B సి) A డి) ఏదీకాదు

45. కేవలం సైనికులను సూచించే అక్షరం?
ఎ) B బి) D సి) E డి) ఏదీకాదు

46. అద్దంలో చూసినపుడు సమయం గం.4.20 నిలు. అయితే అసలు సమయం?
ఎ) గం.7.30ని బి) గం7.40ని
సి) గం.8.40ని డి) ఏదీకాదు

సమాధానాలు

1) ఎ	8) ఎ	15) ఎ	23) ఎ	31) ఎ	39) బి	
2) బి	9) డి	16) డి	24) బి	32) సి	40) సి	
3) ఎ	10) సి	17) బి	25) ఎ	33) బి	41) సి	
4) సి	11) ఎ	18) బి	26) బి	34) ఎ	42) బి	
5) ఎ	12) సి	19) ఎ	27) సి	35) సి	43) ఎ	
6) బి	13) డి	20) సి	28) సి	36) బి	44) బి	
7) సి	14) సి	21) బి	29) ఎ	37) డి	45) సి	
		22) డి	30) బి	38) ఎ	46) బి	

JOBS ఉద్యోగాలు

బిహెచ్ఇఎల్

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్(బిహెచ్ఇఎల్)- టెక్నీషియన్ అప్రెంటిస్‌ల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 310
అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
క్యాంపస్: బిహెచ్ఇఎల్, ఇడిఎన్, బెంగళూరు
విభాగాలు: ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ మెకానికల్/ కంప్యూటర్ సైన్స్/ సివిల్/ మెకట్రానిక్ ఇంజనీరింగ్
అర్హత: 2015 జనవరి 1 నాటికి సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: ఆగస్టు 1 నాటికి 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఇంటర్వ్యూలు ప్రారంభమయ్యాయి.
ఇంటర్వ్యూలు పూర్తయ్యే తేదీ: ఆగస్టు 31
వేదిక: Bharath Heavy Electricals Limited, Electronics Division, Mysuru Road, Bengaluru - 560026
వెబ్‌సైట్: www. bheledn.com
www.bheldn.com

ఐఐటి మద్రాస్

మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి)- జూనియర్ టెక్నీషియన్ కేడర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 32
పోస్టులు - ఖాళీలు: రిజిస్ట్రార్ 1, సిస్టమ్స్ ఇంజనీర్ 1, సెక్యూరిటీ ఆఫీసర్ 1, జూనియర్ ఇంజనీర్ 3, స్టాఫ్ నర్స్ 4, జూనియర్ టెక్నీషియన్ 12, జూనియర్ అసిస్టెంట్ 10
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో ఎంఇ/ ఎంటెక్(కంప్యూటర్ సైన్స్) + ఎనిమిదేళ్ల అనుభవం ఉండాలి లేదా 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ(కంప్యూటర్ సైన్స్) + పదేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 27 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
చిరునామా: The Assistant Registrar, Recruitment Section, Admin. Building(First Floor), IIT Madras, Chennai - 600036
వెబ్‌సైట్: www.recruit.iitm.ac.in

డిఆర్‌డిఒ

డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఒ)- జూనియర్ రీసెర్చ్ ఫెలోల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 11
అర్హత: ఫస్ట్ క్లాస్ మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీ ఇన్ సైకాలజీ ఉత్తీర్ణత + నెట్ అర్హత పొంది ఉండాలి.
వయసు: 28 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: మొదటి రెండేళ్లు నెలకు రూ.25,000 మూడో ఏడాది నెలకు రూ.28,000 ఇస్తారు. హెచ్ఆర్ఏ + మెడికల్ ఫెసిలిటీస్ తోపాటు కంటింజెన్సీ గ్రాంట్ కింద ఏడాదికి రూ.15000 ఇస్తారు.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తుతోపాటు రూ.10ల ఇండియన్ పోస్టల్ ఆర్డర్‌ను జతచేసి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
చిరునామా: Director DIPR, Lucknow Road, Timarpur, Delhi - 110054

గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?

ఆదేశిక సూత్రాలు

1. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశం నుంచి స్వీకరించారు?
ఎ) ఐర్లాండ్ బి) అమెరికా సి) బ్రిటన్ డి) రష్యా
2. ఆదేశిక సూత్రాల ముఖ్య లక్ష్యం?
ఎ) సామ్యవాద వ్యవస్థను ఏర్పాటు చేయడం
బి) సంక్షేమ రాజ్యస్థాపన(లేదా) శ్రేయోరాజ్య స్థాపన
సి) పెట్టుబడిదారి వ్యవస్థను రూపొందించడం
డి) కమ్యూనిస్ట్ వ్యవస్థను రూపొందించడం
3. ఆదేశిక సూత్రాలను ఐర్లాండ్ ఏ దేశం నుంచి స్వీకరించింది?
ఎ) రోమ్ బి) అమెరికా సి) స్పెయిన్ డి) రష్యా
4. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) రెండో భాగం 5 నుంచి 11 ఆర్టికల్ వరకు
బి) మూడో భాగం 12 నుంచి 35 ఆర్టికల్ వరకు
సి) నాలుగో భాగం 36 నుంచి 51 ఆర్టికల్ వరకు
డి) 4(ఎ) భాగం, 51(ఎ) ఆర్టికల్
5. ప్రభుత్వ విధానాలను రూపొందించడం, వాటిని అమలులో వేటిని ప్రాథమికాలుగా భావిస్తారు?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు
6. ఆదేశిక సూత్రాలకు చట్ట సంరక్షణ లేదు, వీటిని కోర్టుల ద్వారా అమలు పరచడానికి వీలు లేదు అని తెలిపే అధికరణం?
ఎ) 36వ బి) 37వ సి) 38వ డి) 39వ
7. మన రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు వేటి ప్రభావ ఫలితం?
ఎ) సామ్యవాద భావాలు బి) ప్రాథమిక హక్కులు
సి) ప్రాథమిక విధులు డి) పైవన్నీ
8. మన రాజ్యాంగ పీఠికలో 'సామ్యవాద' అనే పదాన్ని ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు?
ఎ) 1956, 7వ రాజ్యాంగ సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
9. సామ్యవాదాన్ని అమలుచేయడానికి రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలు?
ఎ) విధివిధానాలు బి) ప్రాథమిక విధులు
సి) ప్రాథమిక హక్కులు డి) ఆదేశిక సూత్రాలు
10. ఆదేశిక సూత్రాలను ఏ ప్రభుత్వమైనా విస్మరిస్తే వారు ఎన్నికల కాలంలో ప్రజల ముందు జవాబుదారిగా నిలవాల్సి ఉంటుందని వ్యాఖ్యానించింది?
ఎ) గాంధీ బి) నెహ్రూ సి) పటేల్
డి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
11. ఆదేశిక సూత్రాలు రాజ్యాంగ ప్రవేశికలో ఉదహరించిన ఆశయాలను పోలి ఉంటాయని అన్నది?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) బి.ఎన్.రావు
సి) ఎన్.గోపాలస్వామి డి) గాంధీజీ
12. ఆదేశిక సూత్రాలు శాసన వ్యవస్థకు కరదీపం వంటిదని పేర్కొనది?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) ఎన్.గోపాలస్వామి
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు
13. ఆదేశిక సూత్రాలను వాస్తవమైన మానసిక ప్రవృత్తుల చెత్తకుండీ అని ఎవరు అన్నారు?
ఎ) ఎం.సి.సెతల్వాడ్ బి) కె.ఎం.మున్షీ
సి) ఎం.సి.చాగ్లా
డి) ఎన్.గోపాలస్వామి అయ్యంగార్
14. భారత ప్రభుత్వం నిర్దేశిక నియమాలను నిజాయతీగా అమలుచేస్తే భారతదేశం ఒక భూతల స్వర్గం అవుతుందని పేర్కొనది?
ఎ) గాంధీ బి) ఎం.సి.చాగ్లా
సి) అంబేద్కర్ డి) ఎం.సి.సెతల్వాడ్
15. బలహీనవర్గాల విద్య, ఆర్థిక స్థితిగతులు మెరుగుదల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపే నిబంధన?
ఎ) 44వ బి) 45వ సి) 46వ డి) 47వ
16. ఆదేశిక సూత్రాల్లో ఏ అధికరణం గ్రామపంచా యతీల ఏర్పాటును సూచిస్తుంది?
ఎ) 40 బి) 41 సి) 42 డి) 43
17. స్త్రీ, పురుషులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలి అని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 38 బి) 39 సి) 39(డి) డి) 39(ఇ)
18. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు ఏ రాష్ట్రానికి వర్తించవు?
ఎ)జమ్మూకశ్మీర్ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) సిక్కిం డి) అస్సాం
19. గోవధను నిషేధించిన రాష్ట్రాలు?
ఎ) ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, కర్ణాటక
సి) తమిళనాడు, జమ్మూకశ్మీర్
డి) మహారాష్ట్ర, తెలంగాణ
20. గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ



కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ

21. మత్తుమందులు, మత్తు పానీయాలను నిషేధించి ప్రజారోగ్యాన్ని సంరక్షించాలి అని తెలిపే అధికరణం?
ఎ) 39వ బి) 47వ సి) 48వ డి) 50వ
22. సంపూర్ణ మద్యపాన నిషేధం అమల్లో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తెలంగాణ డి) గుజరాత్
23. ఒకే శిక్షాస్మృతి అమల్లో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కేరళ సి) గోవా డి) తెలంగాణ
24. కార్మికులకు కనీస వేతనం, కనీస పనిగంటలు కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ
25. మహిళలకు ప్రసూతి సౌకర్యం కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 42వ బి) 43వ సి) 44వ డి) 45వ
26. దేశంలోని పౌరులందరికీ ఒకే శిక్షాస్మృతిని అమలు చేయాలని తెలిపే అధికరణం?
ఎ) 40వ బి) 44వ సి) 50వ డి) ఏదీకాదు
27. ఆరేళ్లలోపు బాలబాలికలకు అందించే బాలబడి విద్యను ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 45వ అధికరణంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
28. చారిత్రక కట్టడాలను, ప్రదేశాలను సంరక్షించాలని, జాతీయ వస్తువులను పరిరక్షించాలని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 48వ బి) 49వ సి) 50వ డి) 51వ
29. ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఆదేశిక సూత్రాల్లో అదనపు సూత్రాలను చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
30. యువతీయువకులు, బాలబాలికలు దురల వాట్లకు లోనుకాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని తెలిపే నిబంధన?
ఎ) 39(ఎ) బి) 39(ఇ) సి) 39(ఎఫ్) డి) 39వ
31. రాజ్యాంగంలో ఏ అధికరణం నిరుద్యోగ భృతిని కల్పించాలని తెలుపుతుంది?
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ
32. వృద్ధాప్య పెన్షన్ ఏ అధికరణం ప్రకారం కల్పించాలి?
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ
33. ఆంధ్రప్రదేశ్‌లో వృద్ధాప్య పెన్షన్‌ను కల్పించిన మొదటి ముఖ్యమంత్రి?
ఎ) కోట్ల విజయభాస్కరరెడ్డి బి) నీలం సంజీవరెడ్డి
సి) వై.ఎస్.రాజశేఖరరెడ్డి డి) ఎన్.టి.రామారావు
34. ఆదేశిక సూత్రాలకు సంబంధించి ఆర్టికల్ 41లో లేనిది?
ఎ) ఆశ్రయ హక్కు బి) పని హక్కు
సి) విద్య హక్కు
డి) ప్రభుత్వ సహాయ హక్కు
35. ప్రపంచ శాంతికి కృషి చేయడం, అంతర్జాతీయ శాంతిభద్రతలను పెంపొందించుకోవాలని తెలిపే అధికరణం?
ఎ) 50వ బి) 51వ సి) 51(ఎ) డి) ఏదీకాదు
36. పేదలకు ఉచిత న్యాయసహాయం గురించి తెలిపే అధికరణం?
ఎ) 38వ బి) 39వ సి) 39(ఎ) డి) 43(ఎ)
37. యుపిఎ ప్రభుత్వం ఏ అధికరణం ప్రకారం 100 రోజుల ఉపాధి హామీ పథకాన్ని కల్పించింది?
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ
38. వెట్టిచాకిరి నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1973 బి) 1974 సి) 1975 డి) 1976
39. నిరుద్యోగ భృతిని అందిస్తున్న రాష్ట్రాలు?
ఎ) పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ
సి) కర్ణాటక, తమిళనాడు డి) మహారాష్ట్ర, బీహార్
40. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వికలాంగులకు ఎంత పెన్షన్ ఇస్తున్నారు?
ఎ) రూ.500 బి) రూ.1000
సి) రూ.1200 డి) రూ.1500
41. వికలాంగులకు భృతిని కల్పిస్తున్న రాష్ట్రాలు?
ఎ) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, సిక్కిం
బి) మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యాన
సి) గోవా, కేరళ, నాగాలాండ్ డి) పైవన్నీ
42. నిర్దేశిక నియమాలు రాజ్యాంగానికి ప్రాణవాయువు వంటివి అని అన్న దౌత్యవేత్త, న్యాయకోవిదుడు ఎవరు?
ఎ) ఎల్.ఎం.సింఘ్వీ బి) కె.టి.షా
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు
43. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఆదేశిక సూత్రాలకు ప్రాథమిక హక్కుల కంటే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు?
ఎ) 1956, 7వ రాజ్యాంగ సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
44. యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 39వ బి) 39(ఎ) సి) 43(ఎ) డి) 48(ఎ)
45. ఆదేశిక సూత్రాలను మూడు రకాలుగా వర్గీకరించిన పరిపాలన శాస్త్రవేత్త?
ఎ) ఎం.పి.శర్మ బి) జి.ఎన్.జోషి
సి) ఎ, బి డి) ఎవరూ కాదు
46. అడవులు, అటవీ జంతువుల సంరక్షణకు ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని తెలిపే అధికరణం?
ఎ) 39(ఎ) బి) 43(ఎ) సి) 48(ఎ) డి) 50
47. వ్యవసాయం, పశుగణాభివృద్ధిని శాస్త్రీయ పద్ధతుల్లో అభివృద్ధి చేయాలని తెలిపే అధికరణం?
ఎ) 48వ బి) 48(ఎ)వ సి) 49వ డి) 50వ
48. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పౌరులకు పౌష్టికాహారం అందించాలని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ

సమాధానాలు

1) ఎ	8) బి	15) సి	22) డి	31) బి	40) డి
2) బి	9) డి	16) ఎ	23) సి	32) బి	41) ఎ
3) సి	10) డి	17) సి	24) సి	33) డి	42) ఎ
4) సి	11) ఎ	18) ఎ	25) ఎ	34) ఎ	43) బి
5) సి	12) సి	19) ఎ	26) బి	35) బి	44) సి
6) బి	13) డి	20) సి	27) డి	36) సి	45) సి
7) ఎ	14) బి	21) బి	28) బి	37) ఎ	46) సి
			29) ఎ	38) సి	47) ఎ
			30) సి	39) ఎ	48) బి

అడ్మిషన్స్

బిఐఆర్ఈడి

హైదరాబాద్ రాజేంద్ర నగర్‌లోని బ్యాంకర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ అండ్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ (బిఐఆర్ఈడి)- గ్రామీణ యువకుల కోసం ఉచిత స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.
శిక్షణాంశాలు: మొబైల్ సర్వీసింగ్/ యంయస్ ఆఫీస్/ అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ నెట్‌వర్కింగ్ / ఎలక్ట్రీషియన్ & వ్యవసాయ పంపుసెట్ రిపెయిర్
అర్హత: శిక్షణాంశాన్ని అనుసరించి పదోతరగతి/ ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 19 నుంచి 30ఏళ్ల మధ్య ఉండాలి. ఎంపికైన అభ్యర్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలను కల్పిస్తారు.
శిక్షణ కార్యక్రమాల తేదీలు: సెప్టెంబరు 13 నుంచి నవంబరు 7 వరకు
ప్రస్తుతం చదువు కొనసాగిస్తున్నవారు, బిఇడి/ ఇంజనీరింగ్/ ఎంబిఎ/ ఎంసిఏ పూర్తిచేసినవారు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దరఖాస్తుకు అనర్హులు.
వెబ్‌సైట్: www.bired.org

JOBS ఉద్యోగాలు

ఐటిబిపిఎఫ్

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపిఎఫ్)- సబ్ ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21(పురుషులకు 18, మహిళలకు 3 పోస్టులు కేటాయించారు)
వయసు: సెప్టెంబరు 22 నాటికి 20 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: మెట్రిక్యులేషన్ + డిప్లొమా(సివిల్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: రిక్రూట్‌మెంట్ టెస్ట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.itbpolice.nic.in

పారదీప్ పోర్ట్ ట్రస్ట్

పారదీప్ పోర్ట్ ట్రస్ట్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఖాళీలు: 8
పోస్టులు: చీఫ్ మేనేజర్ 4, సీనియర్ మేనేజర్ 2, మేనేజర్ 2
విభాగాలు: ఇన్వర్నేషన్/ కమ్యూనికేషన్ & ట్రేడ్ ఫెసిలిటేట్/ఎన్విరాన్‌మెంట్ & సేఫ్టీ/ బిజినెస్ డెవలప్‌మెంట్ & ట్రేడ్ ప్రమోషన్/ కార్పొరేట్ రిలేషన్ & కమ్యూనికేషన్స్
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
చిరునామా: Secretary, Paradip port Trust, Administrative Building, Paradip - 754142, Jagatsinghpur Dt, Odisha
వెబ్‌సైట్: www.paradipport.gov.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

అహోబిలంలో ప్రముఖుల పూజలు

ఆళ్లగడ్డ: అహోబిల లక్ష్మీనరసింహస్వామిని ప్రముఖులు మంగళవారం దర్శించుకొని విశేష పూజలు చేశారు. వీరిని వేద పండితులు సాదరంగా ఆహ్వానించారు. మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బరాయుడు, టీడీపీ నాయకుడు గంగుల ప్రతాపరెడ్డి, విశాఖ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఎగువ, దిగువ లక్ష్మీనరసింహ స్వాములను దర్శించుకొని వేదపండితులతో ప్రత్యేక పూజలు చేయించారు.

బ్యాంకు ఉద్యోగుల సమ్మె విజయవంతం

ఆళ్లగడ్డ: నియోజకవర్గంలోని అన్ని శాఖల బ్యాంకుల ఉద్యోగులు మంగళవారం చేపట్టిన సమ్మె విజయవంతమైంది. దీంతో బ్యాంకుల్లో లావాదేవీలు నిలిచిపోయాయి. యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మెలో బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు. బ్యాంకులను విలీనం చేయకూడదని, బ్యాంకు అప్పుల ఎగవేతదారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొత్త బ్యాంకులు పెట్టేందుకు ప్రైవేటు వ్యక్తులకు లైసెన్స్ ఇవ్వకూడదని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగుల సంఘం నాయకులు పాల్గొన్నారు.



ఆళ్లగడ్డలో మూతపడిన ఎస్‌బీఐ



చాగలమర్రిలో..

చాగలమర్రిలో..

కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న విధానాల వల్ల రోజు రోజుకు బ్యాంకింగ్ రంగంపై ప్రజలు విశ్వాసం కోల్పోతున్నారని బ్యాంకు ఉద్యోగులు అన్నారు. మంగళవారం వారు సమ్మె చేపట్టారు. రాష్ట్ర బ్యాంకు ఉద్యోగుల పిలుపు మేరకు బ్యాంకు మూత వేసి సమ్మె చేస్తున్నట్లు మేనేజర్ ఆనంద్‌బాబు తెలిపారు. బ్యాంకు ఉద్యోగులు మాట్లాడుతూ బ్యాంకులను విలీనం చేయటం, బ్యాంకుల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. మొండి బకాయిల కోసం పార్లమెంట్ కమిటీకి ఇచ్చిన రిపోర్ట్‌ను అమలు చేయాలని, అన్ని క్యాడర్లలో ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

'పాత పెన్షన్ విధానం కొనసాగించాలి'

చాగలమర్రి: రాష్ట్రంలో పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ఏపీసీపీఎస్‌ఈఏ సంఘం అధ్యక్షుడు హుసేన్ సాహెబ్, కార్యదర్శి ఆంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఎమ్మార్సీ కార్యాలయంలో మిలియన్‌మార్చ్ కాలెండర్లను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ సీపీఎస్ విధానం రద్దుకుసెప్టెంబర్ 1న ఛలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు అన్ని సంఘాలు ఐకమత్యంతో పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యుడు మల్లికార్జున్‌రెడ్డి, కోశాధికారి వెంకటేశ్వర్లు, సంఘం సభ్యులు రామాంజనేయులు, బెన్ని జాన్సన్, రమణారెడ్డి, దాదాపీర్, సురేష్ బాబు, దస్తగిరి, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.


క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న సీపీఎస్ సంఘం నాయకులు

వంట ఏజెన్సీలకు గ్యాస్ కనెక్షన్లపై సమావేశం

శిరివెళ్ల: మండలంలోని మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు గ్యాస్ కనెక్షన్లు అందించటంపై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఎంఈవో మహబూబ్ బాషా మంగళవారం సమావేశం నిర్వహించారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఎంఈవో మహబూబ్‌బాషా మాట్లాడుతూ పాఠశాలల్లోని నిధులతో అందుబాటులో ఉన్న గ్యాస్ ఏజెన్సీల నుంచి కనెక్షన్ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శిరివెళ్ల హెచ్‌పీ గ్యాస్ నిర్వాహకులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఈవో మహబూబ్‌బాషా

'ఫిజియోథెరపీతో అంగవైకల్యం దూరం'

రుద్రవరం: ఫిజియోథెరపీతో అంగవైకల్యం దూరమవుతుందని ఎంఈవో హుసేన్ సాహెబ్ అన్నారు. మంగళవారం ఎమ్మార్సీ కార్యాలయంలో ఉచిత ఫిజియోథెరపీ శిబిరం నిర్వహించారు. శిబిరంలో అంగవైకల్యం కలిగిన విద్యార్థులకు, చిన్నారులకు వైద్యులు సుబ్బనర్సయ్య, ఫిజియోథెరపీ చేశారు. ఎంఈవో మాట్లాడుతూ గతంలో ప్రతి బుధవారం ఉచిత ఫిజియోథెరపీ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తూ వచ్చామని, అయితే ప్రస్తుతం బుధవారం నుంచి మంగళవారానికి ఉచిత వైద్యశిబిరాన్ని మార్చినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు గమనించి ఉచిత వైద్య శిబిరానికి పంపించాలని ఎంఈవో తెలిపారు.

విరిగిపడ్డ వేప చెట్టు

రుద్రవరం: రుద్రవరం ఎమ్మార్సీ కార్యాలయంలోని వేప చెట్టు మంగళవారం తెల్లవారుజామున విరిగిపడింది. వేప చెట్టు కింద ఉన్న బండలు దెబ్బతిన్నాయి. మెయిన్ పాఠశాల విద్యార్థులు పాఠశాల సమయంలో ఈ చెట్టు కిందే ఆడుకుంటుంటారు. పాఠశాల సమయంలో అయితే ప్రమాదం జరిగి ఉండేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. కార్యాలయానికి వచ్చే విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది, గ్రామస్థులు ఈ చెట్టు కిందే కూర్చుంటుంటారు. ప్రమాదం తప్పడంతో ఊపిరి పీల్చుకున్నారు.

'సమస్య పరిష్కారానికి చర్యలు'

చాగలమర్రి: గ్రామాలలో లోవోల్టేజీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని విద్యుత్ ఏఈ మద్దిలేటి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ విద్యుత్ బకాయిలు సకాలంలో చెల్లిస్తే విద్యుత్ సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. ఐఎస్‌ఐ విద్యుత్ మోటార్లను ఏర్పాటు చేసుకోవటం వల్ల విద్యుత్ ఆదా అవుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా ప్రవేశ పెట్టిన ఈ మోటార్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు పొలాలకు వెళ్లి మోటార్ ఆన్ చేసుకునే అవసరం లేదని, విద్యుత్ సరఫరా ఉన్నది లేనిది ఇంట్లో ఉండి రిమోట్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు. మోటార్లపై రైతులకు అవగాహన కల్పిస్తామని తెలిపారు.

సాగుపై రైతులకు అవగాహన

చాగలమర్రి: ముత్యాలపాడు గ్రామంలో ఏడంచెల పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. 36 అడుగుల వెడల్పు, 36 అడుగుల పొడవు గల స్థలంలో సాగు చేయు అనేక రకాల కూరగాయాలు, పండ్ల మొక్కల పెంపకం చేపట్టే విధానంపై ఏఈవోలు, సీఆర్పీ సిద్ధయ్య, సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ విస్తీర్ణంలో ఏఈవోలు, ఎంపీఈవోలు కూరగాయాల విత్తనాలను నాటి పండించే విధానం గురించి సూచించారు. వారు మాట్లాడుతూ 7 రకాల పంటలను ఏడంచెలలో సాగు చేసి పండించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఏఈవోలు నర్సమ్మ, హసిన, నరసింహ, సీప బాలస్వామి, ఎంపీఈవోలు, రైతులు తితరులపాల్గొన్నారు.

ఎన్నికల విధానంపై అవగాహన

రుద్రవరం: మండలంలోని ఎల్లావత్తుల ఉన్నత పాఠశాలలో మంగళవారం సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు విజయ్ కుమార్, పురుషోత్తంరెడ్డి ఆధ్వర్యంలో ఓటింగ్ విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎన్నికల్లో ఓట్లు ఎలా వేస్తారు? ఏజెంట్లుగా ఎలా వ్యవహరిస్తారు? పోలింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లు, క్లర్క్‌లుగా ఎలా వ్యవహరిస్తారు? అనే అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఓటింగ్ నిర్వహించారు. దీంతో విద్యార్థులు ఓట్లు వేశారు. కొందరు వివిధ పార్టీల ఏజెంట్లుగా వ్యవహరించారు. అలాగే పోలింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లు, క్లర్క్‌లు విధులు ఎలా నిర్వర్తిస్తారో విద్యార్థులు ఆ విధులను నిర్వర్తించారు. విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన, ఓటు హక్కు ఎలా వినియోగించుకోవాలో నేర్పించారు. విద్యార్థులే చీరలు ధరించి ఓటు హక్కును వినియోగించుకునే విధానం ఎంతగానో ఆకర్షించింది.


ఓటు వేస్తున్న విద్యార్థిని


ఓటు వేసేందుకు క్యూలో విద్యార్థులు

సమస్యలు పరిష్కరించాలని బైఠాయింపు

చాగలమర్రి: తమ సమస్యలను కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాలని జీడీఎస్ ఉద్యోగుల మంగళవారం పోస్టాఫీసు వద్ద బైఠాయింపు చేశారు. జీడీఎస్ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు యేసుబు మాట్లాడుతూ గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే వరకు ధర్నాలు, సమ్మెలు కొనసాగిస్తామని హెచ్చరించారు. జీడీఎస్‌లకు 8 గంటలు పని కల్పించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, కార్యదర్శి ఓబన్న, కోశాధికారి చెన్నయ్య, సభ్యులు రఫి, షభానా, రామకృష్ణారెడ్డి, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


పోస్టాఫీసు వద్ద బైఠాయించిన జీడీఎస్ ఉద్యోగులు

'బిందుసేద్యంతో అధిక లాభాలు'

దొర్నిపాడు: బిందుసేద్యంతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని పీడీ కె.రామారావు అన్నారు. రామచంద్రాపురం గ్రామంలోని రైతులకు బిందు సేద్యంపై మంగళవారం అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ రైతులు ఫారం పాండ్స్‌ను ఏర్పాటు చేసుకొని పంటలకు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా నీటిని వినియోగించుకోవాలని సూచించారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా నీటిని ఆదా చేయవచ్చని, పంట దిగుబడి ఆశాజనకంగా ఉంటుందని అన్నారు. శనగ వేసే రైతులు ముందుకు కొర్ర పంటను వేసి తరువాత శనగ పంట వేసుకోవచ్చని తెలిపారు. గురువారం కోవెలకుంట్ల వ్యవసాయ కార్యాలయంలో శాస్త్రవేత్తలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి కల్యాణ్‌కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ సునిత, కోవెలకుంట్ల పీపీఎం ఉమామహేశ్వరమ్మ పాల్గొన్నారు.


డ్రిప్ ఇరిగేషన్‌పై రైతులకు సూచనలు ఇస్తున్న పీడీ రామారావు

'సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడి'

దొర్నిపాడు: సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడులు సాధించవచ్చని ఏఈవో రిజ్వాన అన్నారు. మంగళవారం మండలంలోని గుండుపాపల, ఉమాపతినగర్ గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. రైతులు భూసార పరీక్షలకు అనుగుణంగా ఎరువులను వాడాలని సూచించారు.

'ఉపాధి లక్ష్యాలు అధిగమించకపోతే చర్యలు'

చాగలమర్రి: గ్రామాలలో ఉపాధి పనుల లక్ష్యాలు అధిగమించక పోతే చర్యలు తప్పవని ఎంపీడీవో శ్రీలత హెచ్చరించారు. మంగళవారం ఫీల్డ్ అసిస్టెంట్లతో తన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఫారం పాండ్స్, ప్రకృతి సంపద కేంద్రాల పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఉపాధి కూలీలకు వంద రోజులు పని కల్పించాలని సూచించారు. మరుగుదొడ్ల పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.

నాణ్యమైన భోజనం అందించాలి: డిప్యూటీ డీఈవో

చాగలమర్రి: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డిప్యూటీ డీఈవో అరవిందమ్మ మధ్యాహ్న భోజన నిర్వాహకులను ఆదేశించారు. మండల కేంద్రంలోని బాలికోన్నత పాఠశాలను సందర్శించారు. బాలికల విద్యాభివృద్ధిని, గ్రేడింగ్‌ను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ద్వారా గుడ్లను రంగులలో ముద్రించి పంపిణీ చేస్తోందని తెలిపారు. మెను ప్రకారం భోజనం అందించాలని ఆదేశించారు. ప్రతి పాఠశాలకు గ్యాస్ కనెక్షన్‌లను కూడా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇన్‌స్పైర్ అవార్డు కోసం అన్ని మండలాల్లో విద్యార్థుల జాబితాను సేకరించామని తెలిపారు. ఉన్నత పాఠశాలలో బయోమెట్రిక్ కొనసాగిస్తున్నామని తెలిపారు. పెద్దబోదనం ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో క్రీడా కోర్టులు, మంచి నీటి సౌకర్యం కల్పించాలని హెచ్ఎం నాగలక్ష్మి డిప్యూటీ డీఈవోను కోరారు. కార్యక్రమంలో ఎంఈవో అనూరాధ, ఇన్‌చార్జి హెచ్ఎం సంధ్యారాణి, సీఆర్పీలు అమీర్‌ఖాన్, వెంకటనారాయణ పాల్గొన్నారు.



వంటలను పరిశీలిస్తున్న డిప్యూటీ డీఈవో

విద్యార్థులకు రక్త గ్రూపుల నిర్ధారణ



విద్యార్థుల నుంచి రక్త నమూనాల స్వీకరణ

రుద్రవరం: మండలంలోని తువ్వపల్లె కొండపై ఉన్న ఆదర్శ పాఠశాలలో మంగళవారం విద్యార్థుల రక్త గ్రూపుల నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. వైద్య సిబ్బంది విద్యార్థుల నుంచి రక్త నమూనాలను సేకరించారు. రక్త గ్రూపులను తెలుసుకోవడం అవసరమని ప్రిన్సిపాల్ మహమ్మద్ ఇస్మాయిల్ అన్నారు. కార్యక్రమంలో ఎంఈవో హుసనేన్ సాహెబ్, పాఠశాల అధ్యాపకులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైద్యశాల ఆకస్మిక తనిఖీ

ఉయ్యాలవాడ: మాయలూరు ప్రాథమిక వైద్యశాలను జిల్లా అడిషనల్ డీఎంహెచ్‌వో దేవసాగర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యశాలలోని రికార్డులను పరిశీలించారు. అనంతరం తుడుమలదిన్నెలో ఎమ్మార్ వ్యాక్సిన్‌లను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో 90 శాతం ఎమ్మార్ వ్యాక్సిన్ వేయటం పూర్తి చేశామని తెలిపారు. ఈ వ్యాక్సిన్ వల్ల తట్టు, రుబెల్లా వ్యాధులు దూరమవుతాయని ఆయన తెలిపారు. మాయలూరు పీహెచ్‌సీ పరిధిలో 9 నెలలు మొదలుకొని 15 ఏళ్ల చిన్నారులు 11,730 మంది ఉన్నారని తెలిపారు. ఇప్పటి వరకు 8 వేల మంది చిన్నారులకు ఎమ్మార్‌వ్యాక్సిన్‌లు వేశామని ఆయన తెలిపారు. ఐదు రోజుల్లో ఎమ్మార్‌వ్యాక్సిన్ వేయటం పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వైద్యుడు బాబు, ఎంపీహెచ్‌ఈవో సలౌమి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



రికార్డుల పరిశీలన

మద్యం సీసాల స్వాధీనం

చాగలమర్రి: చాగలమర్రి, ఆలమూరు గ్రామాల్లో 55 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఆళ్లగడ్డ ఎక్సైజ్ సీఐ చంద్రహాస్ తెలిపారు. మంగళవారం చాగలమర్రి గ్రామంలోని పెట్రోలు బంకు సమీపంలో మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం రావటంతో అక్కడికి వెళ్లగానే నిందితుడు పరారయ్యాడని తెలిపారు. 30 మద్యం బాటిళ్లను పట్టుకున్నామని తెలిపారు. ఆలమూరులో 25 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుల కోసం గాలింపు చేస్తున్నామని సీఐ తెలిపారు.

'అర్ధవేతన సెలవులను నగదుగా మార్చుకునే అవకాశం'

ఆళ్లగడ్డ: రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్, ఎయిడెడ్, మున్సిపల్ ఉపాధ్యాయులకు పదవీ విరమణ సమయంలో అర్ధవేతన సెలవులను నగదుగా మార్చుకునే జీవో 148 విడుదల చేసిందని రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి షరీఫ్ తెలిపారు. ఈ ఉత్తర్వులను ప్రభుత్వం విడుదల చేయటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. 2010 వేతన సంఘం సిఫారసుల ద్వారా ఈ వెసులుబాటు కల్పించగా, 2012 నుంచి కేవలం ప్రభుత్వ ఉపాధ్యాయులకే ఇది వర్తిస్తుందని, పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు ఈ సౌలభ్యం వర్తించదని ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని తెలిపారు. 2010 మే 4 తరువాత పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులందరికీ ఈ ఉత్తర్వులు వర్తిస్తాయని తెలిపారు.

'అనర్హుల పింఛన్ తొలగించండి'

ఉయ్యాలవాడ: మండలంలో అనర్హులైన వారికి పింఛన్‌లు ఇస్తున్నారని, వాటిని తొలగించాలని ఉయ్యాలవాడ గ్రామస్థులు ఎంపీడీవో మహేష్‌కుమార్‌కు మంగళవారం ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన కర్నాటి శ్రీనివాసరెడ్డి ఎంపీడీవోకు వినతి పత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతూ అల్లూరు గ్రామంలో భర్త ఉన్నా వితంతు పింఛన్ ఇస్తున్నారని, పింఛన్‌కు సంబంధించిన డాక్యుమెంట్లను తమకు ఇవ్వాలని సమాచార హక్కు చట్టం ప్రకారం వినతి పత్రం ఇచ్చారు. చాలా గ్రామాల్లో ఇలాగే భర్తలు ఉన్నా మరణించినట్లు ధ్రువీకరణాలు పొంది పింఛన్‌తీసుకుంటున్నారని ఫిర్యాదు చేశారు. ఎంపీడీవో స్పందిస్తూ పింఛన్లకు సంబంధించిన నివేదికలు ఇప్పించుకొని అందజేస్తామని వారికి తెలిపారు.

'గులాబి పురుగును నివారించాలి'

రుద్రవరం: పత్తిలో గులాబి రంగు పురుగు ఇప్పుడిప్పుడే ఆశిస్తుందని, నివారణ చర్యలు చేపట్టాలని వ్యవసాయాధికారి ప్రసాదరావు రైతులకు సూచించారు. పేరూరు, ఎర్రగుడిదిన్నె లో మంగళవారం పత్తి పంటలను ఆయన పరిశీలించారు. లింగాకర్షణ బుట్టలు ఎలా తయారు చేయాలో రైతులకు వివరించారు. ఆయన మాట్లాడుతూ పత్తి సాగులో గులాబిరంగు పురుగుల నివారణకు ఎకరాకు 6 లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేయాలని సూచించారు. బుట్టలతో నివారణ సాధ్యం కాక పోతే ఒక లీటర్ నీటికి క్లోరోఫైరిఫాస్ 2 మిల్లీలీటర్లు కలిపి పిచికారి చేయాలని సూచించారు. వీటితో పాటు ట్రైడేకార్బో 1.5 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. పత్తి సాగులో రసం పీల్చు పురుగులు కూడా తెల్లదోమ, నల్లదోమ అధికంగా ఉందని తెలిపారు. వీటి నివారణకు ఒక లీటర్ నీటికి 5 ఎంఎల్ వేప నూనె, అసిటామిప్రైడ్ 0.2 గ్రాములు పిచికారి చేయాలని వ్యవసాయాధికారి రైతులకు సూచించారు.

'మరుగుదొడ్లు త్వరగా నిర్మించుకోండి'

ఉయ్యాలవాడ: మండలంలోని ఓడీఎఫ్ గ్రామాల్లో లబ్ధిదారులు మరుగుదొడ్లను త్వరగా నిర్మించుకోవాలని ఎంపీడీవో మహేష్‌కుమార్ సూచించారు. మంగళవారం తుడుమలదిన్నె గ్రామాన్ని సందర్శించి మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో మరుగుదొడ్లు లేని 80 గృహాలను పరిశీలించి మరుగుదొడ్ల నిర్మాణాలకు అనుమతులు ఇచ్చామని తెలిపారు. వీటిలో 12 నిర్మాణ దశలో ఉండగా మూడు పూర్తయ్యాయని తెలిపారు. 9 మరుగుదొడ్ల నిర్మాణాలకు బిల్లులు చెల్లించామని తెలిపారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ పాపారాయుడు, ఉపాధి ఏపీవో గణేష్‌బాబు, కార్యదర్శి జయరామిరెడ్డి పాల్గొన్నారు.



నిర్మాణాన్ని పరిశీలిస్తున్న అధికారులు

'సమస్యల పరిష్కారంలో కేంద్రం విఫలం'

శిరివెళ్ల: కళాశాలల్లోని అధ్యాపకుల సమస్యల పరిష్కారంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని యర్రగుంట్ల గంగుల తిమ్మారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపరు. ఆరోపించారు. యూజీసీ 7వ వేతన సవరణ సంఘం సిఫారసులను కేంద్ర ప్రభుత్వం బయటకు ప్రకటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ఇందుకు నిరసనగా కళాశాలలో నల్లబ్యాడ్జీలను ధరించి మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. 7వ వేతన సవరణ సంఘం నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించి 6 నెలలు గడుస్తున్నా నివేదికలను సిఫారసులను ప్రకటించక పోవటం, వాటిని అమలు చేయక పోవటం బాధాకరమన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు నాగేశ్వరరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న అధ్యాపకులు

'ఎమ్మార్ వ్యాక్సిన్‌తో వ్యాధులు దూరం'

దొర్నిపాడు: తొమ్మిది నెలల నుంచి పదిహేనేళ్లలోపు పిల్లలకు ఎమ్మార్ వ్యాక్సిన్ తప్పకనిసరి వైద్యాధికారి రాజ్యలక్ష్మి అన్నారు. మంగళవారం దొర్నిపాడు గ్రామంలోని వివేకానంద, ధరణి ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు ఎమ్మార్ వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమంలో సీహెచ్‌వో లతీఫ్‌ఖాన్, సూపర్‌వైజర్లు లక్ష్మీదేవి, ఓబులేసు, వైద్య సిబ్బంది స్వప్న, అరుణ, నారాయణమ్మ, రామారావు, ఆదిలక్ష్మీ, లక్ష్మీదేవి, ప్రధానోపాధ్యాయులు వీరమనోహర్‌రెడ్డి, రాధాకృష్ణ, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

'టీవీఆర్‌కే ప్రసాద్ మృతి తీరని లోటు'

శిరివెళ్ల: టీటీడీ మాజీ చైర్మన్ టీవీఆర్‌కే ప్రసాద్ మృతి తీరని లోటని సమరసత సేవా ఫౌండేషన్ శిరివెళ్ల మండల ధర్మప్రచారక్ నాగమల్లేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆయన మృతి పట్ల సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నివాళి అర్పించారు. టీటీడీ కార్యనిర్వాహణాధికారిగా, దేవాదాయ ధర్మదాయ శాఖలో అంర్గతంగా ఉన్న హిందూధర్మ పరిరక్షణ ట్రస్టు చైర్మన్‌గా, సమరసత సేవా ఫౌండేషన్‌కు మార్గదర్శిగా ప్రసాద్ ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ కన్వీనర్ మహేష్, సభ్యులు పార్థుడు, పార్వతీశం, సుబ్బరాయుడు, ఎర్రన్న, తిరుపతయ్య, మద్దిలేటి, శివ కేశవులు పాల్గొన్నారు.

దాతల సాయంతో ట్రీగార్డ్స్ ఏర్పాటు

ఉయ్యాలవాడ: మండలంలోని హరివరం గ్రామంలో గుల్లదుర్తి రహదారి పక్కన ఏర్పాటు చేసిన మొక్కలకు దాతల సాయంతో ట్రీగార్డ్ ఏర్పాటు చేశామని వెలుగు ఏపీఎం గురుస్వామి మంగళవారం తెలిపారు. గ్రామానికి చెందిన వై.బాలాంజనేయరెడ్డి, అన్వర్‌బాషా 135 ట్రీగార్డులకు ప్రభుత్వం నుంచి రూ.79 వస్తే అదనంగా రూ.41లు వెచ్చించి ట్రీగార్డ్ అందించారని ఆయన తెలిపారు. మొక్కల సంరక్షణకు ట్రీగార్డ్‌లు ఎంతో ఉపయోగకరమని ఏపీవో అన్నారు. దాతలను అభినందించారు.



చెట్లకు ఏర్పాటు చేసిన గార్డులు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విందు వినోదాలు, వేడుకలకు ఖర్చులు అంచనాలు మించుతాయి. ఆరోగ్యం, ఆహార విషయాలపై శ్రద్ధ చూపించాలి. రిటైల్, హోటల్, వైద్య రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతములతో ఉల్లాసంగా వేడుకల్లో పాల్గొంటారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. పెట్టుబడుల్లో నిదానం అవసరం. లాభిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. రియల్ ఎస్టేట్, రిటైల్, గృహనిర్మాణ రంగాలు పట్టుదలతో లక్ష్యాలు సాధిస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీ సోదరులు, బంధుమిత్రులను కలుసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాల్లో కొంత అసౌకర్యానికి గురవుతారు. ఒక సమాచారం కలవరపెడుతుంది. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పెట్టుబడుకు సంబంధించిన నిర్ణయాలు వాయిదా వేయండి. షాపింగ్‌లో వస్తువుల నాణ్యత గమనించండి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. వ్యక్తిగత అవసరాల కోసం ఖర్చు చేస్తారు. కీలక నిర్ణయాలు వాయిదా వేయండి. మీ నిర్ణయాలను సమీక్షించుకుంటారు. మనశ్శాంతి లోపిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పూజలు, వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. పెట్టుబడుల్లో నిదానం అవసరం. ప్రయాణాల్లో చికాకులు తప్పకపోవచ్చు. సినీ రాజకీయ రంగాలవారికి ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. బృంద కార్యక్రమాల్లో అసౌకర్యానికి గురవుతారు. స్నేహితులు, ప్రియతముల కోసం ఖర్చులు అధికం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ మర్యాదలకు భంగం కలిగే అవకాశంఉంది. కుటుంబ పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సమావేశాలు, బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. ప్రయాణాలు,చర్చలు సత్ఫలితాలను ఇవ్వకపోవచ్చు. ఒక సమాచారం ఆందోళన కలిగిస్తుంది. న్యాయ,బోధన, కన్సల్టెన్సీ రంగాల వారికి శుభప్రదం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మనసును ఏదో వెలితి వెంటాడుతుంది. పూజలు, వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు. క్రయవిక్రయాలలో నాణ్యత గమనించండి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బంధుమిత్రులతో వేడుకలు, విందుల్లో పాల్గొంటారు. కొత్త పరిచయాలు లాభిస్తాయి. సాహస ప్రయత్నాలకు, పందాలకు అనుకూల సమయం కాదు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

పొదుపు ఉద్యమాన్ని తెలుసుకున్న
త్రిపుర రాష్ట్ర బ్యాంకర్ల బృందం

ఓర్వకల్లు: ఓర్వకల్లులోని పొదుపులక్ష్మి మండల ఐక్యసంఘం పనితీరును తెలుసుకునేందుకు త్రిపుర రాష్ట్ర బ్యాంకర్ల బృందం మంగళవారం ఓర్వకల్లుకు వచ్చింది. వారికి సలాం, నాగేశ్వరరావు పొదుపు ఉద్యమం గురించి పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. 1995లో పొదుపు ఉద్యమం ప్రారంభమై మండలంలో 9 వేల సంఘాలతో 10,005 మంది సభ్యులతో రూ.65 కోట్ల టర్నోవర్‌లో నడుస్తోందని చెప్పారు. పొదుపు మహిళల బ్యాంకు లావాదేవీలు, చెల్లింపులు, కమిటీ సమావేశాలపై బ్యాంకర్లకు అవగాహన కల్పించారు.

'మీ సేవా కేంద్రాల నుంచి
పట్టాదారు పాసుపుస్తకాలు'

కర్నూలు(కలెక్టరేట్): ఇక నుంచి పట్టాదారు పాసుపుస్తకాలను మీ సేవా కేంద్రాల నుంచి పొందవచ్చని భూపరిపాలనశాఖ కమిషనర్ అనీల్‌చంద్రపునీఠ తెలిపారు. మంగళవారం విజయవాడ నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టాదారు పాసుపుస్తకం కోసం దరఖాస్తు చేసుకున్న రైతు అధికారుల విచారణ అనంతరం మీ సేవలో వేలిముద్ర వేసి పుస్తకం తీసుకోవాలన్నారు. ప్రజాసాధికారసర్వేను వందశాతం పూర్తి చేసేందుకు 28వ తేదీ నుంచి మండల, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. కాన్ఫరెన్సులో డీఆర్వో గంగాధరగౌడ్, సర్వే, భూమి రికార్డులశాఖ ఏడీ కె.చిన్నయ్య పాల్గొన్నారు.

స్టేట్ క్యాన్సర్ సెంటర్‌కు శంకుస్థాపన

కర్నూలు(హాస్పిటల్): కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో స్టేట్ క్యాన్సర్ సెంటర్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు అక్టోబరులో శంకుస్థాపన చేస్తారని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.చంద్రశేఖర్ తెలిపారు. క్యాన్సర్ సెంటర్, మెటర్నిటీ బ్లాక్ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రితో పాటు వైద్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ వస్తారని చెప్పారు. కొత్త గైనిక్ బ్లాక్‌కు అవసరమయిన పరికరాలకు డైరెక్టర్ ఆఫ్ హెల్త్ ఎడ్యుకేషన్‌కు ప్రతిపాదనలు పంపామని పేర్కొన్నారు. ఆసుపత్రిలో కొత్తగా వేసే రోడ్లకు త్వరలో టెండర్లు వేస్తామన్నారు.

జిల్లాకు రానున్న ప్రిన్సిపల్ సెక్రటరీ

కర్నూలు(అగ్రికల్చర్): ప్రకృతి వ్యవసాయం రాష్ట్ర అధికారి, రిటైర్డ్ ప్రిన్సిపల్ సెక్రటరీ విజయకుమార్ 23, 24వ తేదీల్లో కర్నూలుకు రానున్నారు. జిల్లాలో ఆయన ప్రకృతి వ్యవసాయం అమలును పరిశీలించేందుకు వస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా జేడీ ఉమామహేశ్వరమ్మ డోన్ ప్రాంతాల్లో ప్రకృతి వ్యవసాయం అమలు తీరును మంగళవారం పరిశీలించారు. సీఆర్‌పీలు, రైతులను విచారించి వారి ఇబ్బందులు తెలుసుకున్నారు. ప్రకృతి వ్యవసాయం విధానంలో సాగు చేసిన పంటలను పరిశీలించారు. జేడీ వెంట ప్రకృతి వ్యవసాయం జిల్లా అధికారి నాగరాజు, ఏవో శేషాద్రి ఉన్నారు.

'24న న్యాయవాదుల విధుల బహిష్కరణ'

కర్నూలు(లీగల్): సుప్రీంకోర్టు ఆదేశాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా న్యాయవాదులు చేపట్టిన ఆందోళనలో భాగంగా కర్నూలు న్యాయవాదులు 24వ తేదీ విధులను బహిష్కరించాలని నిర్ణయించామని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.చాంద్‌బాషా ప్రధాన కార్యదర్శి సీవీ శ్రీనివాసులు తెలిపారు. 2012కి ముందటి పాత కేసులను త్వరగా పరిష్కరించాలని సుప్రీం కోర్టు గతంలో ఆదేశించింది. అలా చేయడం వల్ల కక్షిదారులకు అన్యాయం జరుగుతుందని, పాత కేసులను ఆయా కోర్టుల నిర్ణయం మేరకే విచారించాలని న్యాయవాదులు డిమాండ్ చేస్తున్నారు.

'ప్రత్యేక కేంద్రాల ద్వారా ఎంఆర్ వ్యాక్సిన్ '

కర్నూలు(హాస్పిటల్): ప్రత్యేక కేంద్రాల ద్వారా ఎంఆర్ వ్యాక్సిన్ వేయనున్నట్లు డీఐఓ డాక్టర్ వెంకటరమణ తెలిపారు. చాణిక్యపురి కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఎంఆర్ టీకా కార్యక్రమంపై ఏర్పాటుచేసిన శిక్షణ శిబిరంలో ఆయన మాట్లాడారు.

కర్నూలువ్యవసాయ మార్కెట్ ధరలు

పంట	వచ్చింది	కనిష్టం	గరిష్టం
వేరుశనగ	130	3199	4537
పొద్దుతిరుగుడు	9	2088	2088
ఉల్లి	3845	1200	2300
శెనగ	5	4330	4330
కందులు	12	3677	4070
ఆముదం	35	4168	4188

జాతీయ వ్యవసాయ మార్కెటింగ్‌లో
ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్‌కు చోటు

● డీడీఎం లావణ్య


విలేఖరులతో మాట్లాడుతున్న డీడీఎం

ఎమ్మిగనూరు: జాతీయ స్థాయిలో పంట ఉత్పత్తుల క్రయ విక్రయాల కోసం కేంద్రం ప్రవేశపెట్టిన జాతీయ వ్యవసాయ మార్కెటింగ్‌లో ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ ఎంపికైందని రాయలసీమ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్, స్థానిక మార్కెట్ పర్సన్ ఇన్‌చార్జి లావణ్య తెలిపారు. మంగళవారం ఆమె ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా విలేఖరులతో మాట్లాడుతూ జాతీయ వ్యవసాయ మార్కెటింగ్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 22 మార్కెట్లను, రాయలసీమలో 11 మార్కెట్లు, కర్నూలు జిల్లాలో కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు మార్కెట్లను మొదటి దశలో ఎంపిక చేశారని చెప్పారు. ముం దు గా మార్కెట్లను కంప్యూటరీకరించి లావాదేవీలు ఆన్‌లైన్‌లో జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విధానం వల్ల స్థానికం గా రైతుల ఉత్పత్తులను వ్యాపారులు దేశం లో ఎక్కడి నుంచైనా కొనే అవకాశం ఉండ డం వల్ల రైతులు లాభపడతారని చెప్పారు. రాయలసీమ జిల్లాలోని మార్కెట్ల సెస్సు వసూలు లక్ష్యం 2017-18కి రూ.105 కోట్లు కాగా, ఈ ఏడాది జూలై మాసాంతానికి రూ. 26 కోట్లు వసూలు చేశామన్నారు. అనంతపురం జిల్లాలో వర్షాభావ పరిస్థితులున్నా లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు కృషి చేస్తామని, ప్రధానంగా పాత బకాయిలపై దృష్టి సారిస్తామన్నారు.సమావేశంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి జయలక్ష్మి ఉన్నారు.

అన్న క్యాంటీన్లకు స్థల పరిశీలన


అన్న క్యాంటీన్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ హరినాథ్‌రెడ్డి, తదితరులు

కర్నూలు(కార్పొరేషన్): మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కర్నూలు నగరంలో 'అన్న క్యాంటీన్' ఏర్పాటు చేస్తున్నట్లు కమిషనర్ హరినాథ్‌రెడ్డి తెలిపారు. వీకర్ సెక్షన్ కాలనీ, ఉల్చాల రోడ్, వాణిజ్య నగర్, ఎగ్జిబిషన్ గ్రౌండ్ ప్రాంతాల్లో క్యాంటీన్ల ఏర్పాటుకు అవసరమైన స్థలాలను మంగళవారం ఆయన పరిశీలించారు. నగరానికి వచ్చే రోజు వారి కూలీలను దృష్టిలో ఉంచుకొని వారికి తక్కువ ధరకు భోజనం వడ్డించాలని ఈ క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు.

ఓట్లు .. పాట్లు


బురదగా తయారైన పోలింగ్ కేంద్రానికి వెళ్ళే దారి

నంద్యాల రూరల్: నంద్యాల ఉప ఎన్నికకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు పదే పదే ప్రకటించారు. ఏమేం చేస్తున్నదీ చెప్పారు. కానీ ఈ ఫొటో చూడండి.

ఇది మండలంలోని పొన్నాపురం ప్రాథమిక పాఠశాలలోని 194 / 139 ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం దారి ఇలా ఉంది. రోడ్డు మీద ఉన్న మురికి గుంటలను దాటుకుంటూ ఎలా వెళ్లాలి? ఎంఆర్‌సీ భవనంలోని 134, 139 కేంద్రాలకు ఈ దారి మీదే వెళ్లక తప్పదు. రాయమాల్పురం, మునగాల గ్రామాలలోని కేంద్రాలకు ఒకే ద్వారం ఉన్నది. ఇలా ఉంది మన అధికారుల నిర్వాకం.

కర్నూలు సినిమాగైడ్

ఆనంద్ సినీ కాంప్లెక్స్: అనబెల్, ఫిదా, ఆనందో బ్రహ్మ, జయ జానకి నాయక, లై **శ్రీరామ:** జయ జానకి నాయక, **రాజ్:** నేనే రాజు నేనే మంత్రి, **వెంకటేష్ కాంప్లెక్స్:** నేనే రాజు నేనే మంత్రి, లై, ఆనందో బ్రహ్మ, **భరత్ కాంప్లెక్స్:** లై, నక్షత్రం, ప్రతీకారం **విక్టరీ:** డీజే

పిల్లల టైమ్స్

హైదరాబాద్ • బుధవారం, 23 ఆగస్టు 2017

సూక్తి

మనకోసం చేసే పని
మనతోనే
అంతరించిపోతుంది.
పరుల కోసం చేసేది
శాశ్వతంగా నిలుస్తుంది.


జంబ్లింగ్ వర్డ్స్

1. LMIK ▸ ....
2. DYUT ▸ ....
3. ALTS ▸ ....
4 RCKO ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

ఔనా!

2007లో ఓ గూఢచర్యం కేసులో 14 ఉడతలను ఇరాన్ పోలీసులు అరెస్టు చేశారు.



పాండాలకు ఓ ఆసుపత్రి



నలుపు, తెలుపు రంగుల్లో ముద్దుగా కనిపించే పాండాలంటే.. చాలామందికి ఇష్టం. పాండాలను అంతరించిపోతున్న జాతులలో ఒకటిగా గుర్తించారు. వీటిని పరిరక్షించడానికి పర్యావరణవేత్తలతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు ఎన్నో చర్యలు తీసుకుంటున్నాయి. అందులో భాగంగానే 'చైనా కన్జర్వేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఫర్ ది గెయింట్ పాండా (సీసీఆర్‌సీజీపీ) పనిచేస్తుంది. రోజు రోజుకీ తగ్గిపోతున్న పాండాల సంఖ్యను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో చైనా ప్రభుత్వం 'దుజియాంగ్యాన్' నగరంలో పాండాల కోసమే ప్రత్యేకంగా ఓ ఆసుపత్రిని 2012లో ప్రారంభించింది. ఇది ప్రపంచంలోనే తొలి పాండా ఆసుపత్రి.

జలుబు చేసినా.. జ్వరం వచ్చినా.. డాక్టరు దగ్గరకు వెళుతుంటాం. మరి పాండాలకు జబ్బు చేస్తే? అనారోగ్యంతో అవి బాధపడుతుంటే? అందుకే వాటికోసం ప్రత్యేకంగా ఓ ఆసుపత్రి ఉంది. అందులో పాండాలను ఎంతో బాధ్యతగా చూసుకుంటారు. ప్రతి రోజూ హెల్త్ చెకప్‌లు చేస్తారు.. మంచి భోజనాన్ని అందిస్తారు. ఇది పాండాల పునరావాస కేంద్రం కూడా. అంతేకాదు ఇక్కడ పాండాలపై పరిశోధనలు చేస్తారు.

పాండాలపై పరిశోధన చేసిన తొమ్మిదిమంది వైద్యులు ఈ హాస్పిటల్‌లో పని చేస్తున్నారు. ఈ వైద్య బృందం పాండాలకి ఎలాంటి వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటుంది. పాండాలు వ్యాధుల బారిన పడితే తక్షణమే వాటికి వైద్యం చేస్తారు. పాండాల సంతతిని అభివృద్ధి చెందేలా ఆసుపత్రి వైద్యులు కృషి చేస్తారు. అత్యున్నత సాంకేతిక వ్యవస్థ ఈ ఆసుపత్రిలో ఉంది. ఇది కేవలం పాండాల ఆరోగ్యాన్ని పరిరక్షించే ఆసుపత్రి మాత్రమే కాదు ఇది పాండాల ఉనికిని కాపాడే సంస్థగా కూడా పనిచేస్తుంది. ఈ ఆసుపత్రిలో మొత్తం 33 పాండాలు ఉన్నాయి. 'పాన్ పాన్' అనే పాండా అన్నింటికన్నా వయసులో పెద్దది. దాని వయసు 33 సంవత్సరాలు. పాండాల కోసం ఈ ఆసుపత్రి చేసిన కృషి వల్లే పాండాల సంఖ్య 17 శాతానికి పెరిగింది.

- పాండాల కోసం క్యారెట్లు, పాలు, కార్న్ బ్రెడ్ వంటి ఆహారపదార్థాల్ని అందిస్తారు.
- మనుషులతో ఎలా ప్రవర్తించాలో పాండాలకు చక్కగా నేర్పుతారు.
- అడవుల్లో ఒంటరిగా సంచరించే పాండాలను, ప్రకృతి వైపరీత్యాల వల్ల కష్టాల్లో పడిన పాండాలను ఆసుపత్రికి తీసుకువచ్చి వాటిని సంరక్షిస్తారు.
- పాండాలకి ఇష్టమైన ఆహారం వెదురు చెట్లని తెలుసు కదా. పాండాల ఆహారం కోసమే ఆసుపత్రి యజమాన్యం వేల వెదురు చెట్లను పెంచుతుంది. పాండాలు హాయిగా అందులో విహరిస్తాయి. చక్కగా ఆడుకుంటాయి.



మీకు తెలుసా

- పాండా బరువు 100 నుంచి 120 కేజీల మధ్యలో ఉంటుంది.
- వీటి సగటు వయస్సు 20 సంవత్సరాలు.
- ఇప్పటి వరకూ 'బసి' అనే పాండా గరిష్ఠంగా 37 సంవత్సరాలు జీవించింది.
- పాండాలు తమ పిల్లలకి పాలిచ్చి పెంచుతాయి.
- ప్రపంచ వ్యాప్తంగా 1,864 పాండాలు మాత్రమే ఉన్నాయి.

పదాలు కనుక్కోండి



ASTER, CROCUS, DAFFODIL, DAISY, GERANIUM
HONEYSUCKLE, LAVENDER, LILAC, LILY, MARIGOLD
ORCHID, PANSY, SUNFLOWER, TULIP, VIOLET

దారి కనుక్కోండి



మీకు తెలుసా?



మీరు చంద్రుడిపైకి వెళితే.. మీరు మీ బరువులో 16.5 శాతమే ఉంటారు.

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

చెప్పగలరా?

మందులో ఉన్నా
కానీ ముందులో లేను
దాతలో ఉన్నా
కానీ పీతలో లేను
రంగులో ఉన్నా
కానీ చెంగులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జంతర్‌మంతర్

1. ష్యభవిత్తు ▸ ....
2. మాణంరాయ ▸ ....
3. వృఅభిద్ధి ▸ ....
4. సంవరంత్స ▸ ....


నవ్వుల్ నవ్వుల్

టీచర్ : కోడి మాంసాహరా? శాకాహరా?
బిట్టు : మాంసాహారికి ఆహారం టీచర్!
టీచర్ : !!!!!!!!

జవాబులు

చెప్పగలరా? : మందారం
జంతర్‌మంతర్ :
1. భవిష్యత్తు
2. రామాయణం
3. అభివృద్ధి
4. సంవత్సరం
జంబ్లింగ్ వర్డ్స్ :
1. MILK
2. DUTY
3. SALT
4 ROCK

బొమ్మ గీయండి



రంగులు నింపండి



మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?

మెంటల్ ఎబిలిటీ

1. ఒక కోడ్ భాషలో PEACEను FEDIUగా రాశారు. అదే కోడ్‌లో FAITH ను ఎలా రాస్తారు?
ఎ) IVLEK బి) KLEVI
సి) EIKLK డి) ఏదీకాదు

2. ఒక కోడ్‌లో GENIUSను TVJOFHగా రాశారు. అదే కోడ్‌లో NATUREను ఎలా రాస్తారు?
ఎ) OBUSVF బి) FSVUBO
సి) UBOVFS డి) ఏదీకాదు

3. ఒక కోడ్‌లో GOODను 76గా రాశారు. అదే కోడ్‌లో HEARను ఎలా రాస్తారు?
ఎ) 67 బి) 58 సి) 49 డి) ఏదీకాదు

4. ఒక కోడ్‌లో STUDENTను FPWDRRRగా రాశారు. అదే కోడ్‌లో TEACHERను ఎలా రాస్తారు?
ఎ) XCUGISC బి) SCXCUGI
సి) IGUCSCX డి) ఏదీకాదు

(5 - 7) ఒక కోడ్ భాషలో
nic sac tic అంటే all are good
sac mic mec అంటే good luck people
tic mec rac అంటే all people nice
పై కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.

5. sac నకు సరైన కోడ్?
ఎ) good బి) luck సి) are డి) ఏదీకాదు

6. rac నకు సరైన కోడ్?
ఎ) luck బి) nice సి) all డి) people

7. mec నకు సరైన కోడ్?
ఎ) all బి)good సి)people డి) luck

8. 10, 5.5, 6.5, 15, 64, ------
ఎ) 520 బి) 256 సి) 128 డి) 156

9. 600, 120, 30, 10, 5, ------
ఎ) 6 బి) 8 సి) 4 డి) 5

10. 68, 14, 85, 13, 93, 12, 89, ----
ఎ) 15 బి) 16 సి) 17 డి) 18

11. 5, 6, 11, 17, 28, 45, ------
ఎ) 73 బి) 75 సి) 78 డి) 81

(12 - 14) భిన్నమైన దానిని తెలపండి?

12. ఎ) LOP బి) KPO సి) TGW డి) IRM

13. ఎ) 347 బి) 819 సి) 628 డి) 529


14. ఎ) రాగి బి) తగరం సి) తుత్తినాగం డి) జింక్

15. FAME : GOCH :: KING : --------
ఎ) IPKM బి) IKMP సి) PMKI డి) ఏదీకాదు

16. గడియారంలో సమయం గం7.30నిలు అయింది. నిమిషాల ముల్లు ఈశాన్యాన్ని చూపిస్తోంది అనుకొంటే గంటల ముల్లు ఏ దిక్కును సూచిస్తుంది?
ఎ) పడమర బి) దక్షిణం సి) ఉత్తరం డి) తూర్పు


17. విజయ్ కాలేజీకి వెళ్లాలనుకొన్నాడు. అతను తన ఇంటి నుంచి బయలుదేరాడు. అతని ఇల్లు తూర్పున ఉంది. ఆ రోడ్డు కూడలికి వచ్చిన తరవాత ఎడమవైపున ఆడిటోరియం ఉంది. అతని ఇంటికి ఎదురు రోడ్డులో బ్యాంక్ ఉంది. అయితే కాలేజ్ ఏ దిశలో ఉంది?
ఎ) దక్షిణం బి) ఉత్తరం సి) పడమర డి) తూర్పు

18. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?



ఎ) 260 బి) 220 సి) 280 డి) 240

19. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?




ఎ) L_{100} బి) N_{80} సి) M_{60} డి) L_{120}



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

20. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్య?



ఎ) 172 బి) 186 సి) 144 డి) 196

21. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా చెబుతున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్తకు కుమార్తె కొడుకు'. అయితే ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు ఏమవుతాడు?
ఎ) మేనమామ బి) మేల్లుడు
సి) అల్లుడు డి) సోదరుడు

22. ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అవినాష్ ఇలా చెబుతున్నారు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కుమారుడి సోదరి భర్త భార్యకు ఏకైక సోదరుడు.' అయితే ఫొటో లోని వ్యక్తికి అవినాష్ ఏమవుతాడు?
ఎ) అల్లుడు బి) సోదరుడు సి) తండ్రి డి) కుమారుడు

23. AA, BE, FI, OO, -------------
ఎ) EU బి) EV సి)FU డి) FV

24. AZ, CX, FT, JN, --------------
ఎ) DE బి) OF సి) FO డి)EP

25. TE, SF, QI, NN, ----------
ఎ) JU బి) KU సి) IV డి) TV

26. a - c - cbc - b - ca - cbab - a -
ఎ) babacac బి) baaabcc
సి) ababacc డి) ఏదీకాదు

27. aab - dab - cdabc - d - bc - d
ఎ) abcdc బి) bcdcd సి) cbcad డి) ఏదీకాదు

28. వికాస్ దక్షిణానికి 7మీ. నడిచిన తరవాత ఎడమ వైపునకు తిరిగి 9 మీటర్లు నడిచాడు. చివరకు మరల కుడివైపునకు తిరిగి 5మీ. నడిచాడు. అయితే ఇప్పుడు వికాస్ బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ నైరుతి బి) 15 మీ వాయవ్యం
సి) 15 మీ ఆగ్నేయం డి) 15 మీ ఈశాన్యం

29. ఒక వరసలో అనిల్ కుడివైపునుంచి 24వ స్థానంలోను, ఎడమవైపునుంచి 17వ స్థానంలోను ఉన్నాడు. అదే వరసలో సునీల్ ఎడమవైపు నుంచి 26వ స్థానంలో ఉంటే కుడి వైపు నుంచి సునీల్ స్థానమెంత?
ఎ) 15 బి) 18 సి) 16 డి) 19

30. ఒక వరసలో నిశాంత్ కుడివైపునుంచి 18వ స్థానంలోను, ఎడమవైపు నుంచి 13వ స్థానం లోను ఉన్నాడు. అదే వరసలో నిరంజన్ తన కుడివైపునకు 5 స్థానాలు జరిగాడు ప్రస్తుతం అతను ఎడమవైపు నుంచి 22వ స్థానంలో ఉన్నట్లయితే కుడివైపు నుంచి నిరంజన్ మొదటి స్థానం ఎంత?
ఎ) 16 బి) 14 సి) 18 డి) ఏదీకాదు

31. ఇంటర్వ్యూని నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 10 కంటే 15 నిలు ముందుగా వచ్చారు. ఈ మేనేజింగ్ డైరెక్టర్, ఛైర్మన్ కంటే 30 నిలు ముందుగా వచ్చారు. ఛైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 45నిలు ముందు వచ్చారు. అయితే ఆయన ఏ సమయంలో ఇంటర్వ్యూ నిర్వహించదలచారు?
ఎ) గం. 11.00ని. బి) గం. 11.02ని.
సి) గం. 11.15 ని. డి) గం. 11.30ని.

32. అజయ్‌కు అతని తల్లిదండ్రుల పెళ్లి రోజు నవంబరు 11, 15ల మధ్య అని గుర్తు. అతని సోదరి ఆర్తికి నవంబరు 13, 17ల మధ్య అని గుర్తు. అయితే వారి తల్లి దండ్రుల పెళ్లి రోజు ఎప్పుడు?
ఎ) నవంబరు 15 బి) నవంబరు 13
సి) నవంబరు 14 డి) ఏదీకాదు

33. (36 X 1/4) of 4 ÷ 6 x 2 - 8+6ను సూక్ష్మీకరించండి?
ఎ) 36 బి) 10 సి) 42 డి) ఏదీకాదు

34. P అంటే ÷, Q అంటే x, R అంటే -, S అంటే + అయితే 36P4Q5R8S4 విలువ ఎంత?
ఎ) 41 బి) 39 సి) 45 డి) ఏదీకాదు

35. కింది వానిలో సరైన దానిని తెలపండి
ఎ) 18 ÷ 3 X 4 - 5 + 3 = 20
బి) 25 ÷ 5X 3 - 6 + 4 = 15
సి) 35 ÷ 7X 6 - 4 + 7 = 33 డి) ఏదీకాదు

36. SHIPCYS పదంలోని అక్షరాల స్థానాలను మార్చగా ఒక పార్యాంశం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి అక్షరం ఏమిటి?
ఎ) H బి) P సి) I డి) ఏదీకాదు


37. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్య ఏర్పడే పదాన్ని తెలపండి?
1. Mango 2. Music 3. Margin
4. Marble 5. Medium
ఎ) Music బి) Mango సి) Medium డి) Margin

38. ఈ రోజు నవంబరు 29 ఆదివారం. ఇది లీపు సంవత్సరమైతే మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?
ఎ) బుధవారం బి) గురువారం
సి) మంగళవారం డి) ఏదీకాదు

39. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల ఏది?
ఎ) నవంబరు బి) డిసెంబరు
సి) జనవరి డి) ఏదీకాదు

40. గడియారంలో సమయం గం.2.30 నిలు అయితే గంటల ముల్లు, నిముషాల ముల్లు మధ్య కోణమెంత?
ఎ) 100^0 బి) 90^0 సి) 105^0 డి) ఏదీకాదు

(41-45)



పై రేఖాచిత్రంలో దీర్ఘచతురస్రం భారతీయులను, వృత్తం సైనికులను, త్రిభుజం పురుషులను సూచిస్తుంది. పై రేఖాచిత్రం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

41. భారతీయులైన పురుషులను సూచించే అక్షరం?
ఎ) C బి) G సి) F డి) ఏదీకాదు

42. భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) G బి) D సి) E డి) ఏదీకాదు

43. పురుషులైన భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) C బి) F సి) D డి) ఏదీకాదు

44. భారతీయులను సూచించే అక్షరం?
ఎ) F బి) B సి) A డి) ఏదీకాదు

45. కేవలం సైనికులను సూచించే అక్షరం?
ఎ) B బి) D సి) E డి) ఏదీకాదు

46. అద్దంలో చూసినపుడు సమయం గం.4.20 నిలు. అయితే అసలు సమయం?
ఎ) గం.7.30ని బి) గం7.40ని
సి) గం.8.40ని డి) ఏదీకాదు

సమాధానాలు

1) ఎ	8) ఎ	15) ఎ	23) ఎ	31) ఎ	39) బి
2) బి	9) డి	16) డి	24) బి	32) సి	40) సి
3) ఎ	10) సి	17) బి	25) ఎ	33) బి	41) సి
4) సి	11) ఎ	18) బి	26) బి	34) ఎ	42) బి
5) ఎ	12) సి	19) ఎ	27) సి	35) సి	43) ఎ
6) బి	13) డి	20) సి	28) సి	36) బి	44) బి
7) సి	14) సి	21) బి	29) ఎ	37) డి	45) సి
		22) డి	30) బి	38) ఎ	46) బి

JOBS ఉద్యోగాలు

బిహెచ్ఇఎల్

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్(బిహెచ్ఇఎల్)- టెక్నీషియన్ అప్రెంటిస్‌ల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 310
అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
క్యాంపస్: బిహెచ్ఇఎల్, ఇడిఎన్, బెంగళూరు
విభాగాలు: ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ మెకానికల్/ కంప్యూటర్ సైన్స్/ సివిల్/ మెకట్రానిక్ ఇంజనీరింగ్
అర్హత: 2015 జనవరి 1 నాటికి సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: ఆగస్టు 1 నాటికి 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఇంటర్వ్యూలు ప్రారంభమయ్యాయి.
ఇంటర్వ్యూలు పూర్తయ్యే తేదీ: ఆగస్టు 31
వేదిక: Bharath Heavy Electricals Limited, Electronics Division, Mysuru Road, Bengaluru - 560026
వెబ్‌సైట్: www. bheledn.com
www.bheldn.com

ఐఐటి మద్రాస్

మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి)- జూనియర్ టెక్నీషియన్ కేడర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 32
పోస్టులు - ఖాళీలు: రిజిస్ట్రార్ 1, సిస్టమ్స్ ఇంజనీర్ 1, సెక్యూరిటీ ఆఫీసర్ 1, జూనియర్ ఇంజనీర్ 3, స్టాఫ్ నర్స్ 4, జూనియర్ టెక్నీషియన్ 12, జూనియర్ అసిస్టెంట్ 10
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో ఎంఇ/ ఎంటెక్(కంప్యూటర్ సైన్స్) + ఎనిమిదేళ్ల అనుభవం ఉండాలి లేదా 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ(కంప్యూటర్ సైన్స్) + పదేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 27 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
చిరునామా: The Assistant Registrar, Recruitment Section, Admin. Building(First Floor), IIT Madras, Chennai - 600036
వెబ్‌సైట్: www.recruit.iitm.ac.in

డిఆర్‌డిఒ

డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఒ)- జూనియర్ రీసెర్చ్ ఫెలోల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 11
అర్హత: ఫస్ట్ క్లాస్ మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీ ఇన్ సైకాలజీ ఉత్తీర్ణత + నెట్ అర్హత పొంది ఉండాలి.
వయసు: 28 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: మొదటి రెండేళ్లు నెలకు రూ.25,000 మూడో ఏడాది నెలకు రూ.28,000 ఇస్తారు. హెచ్ఆర్ఏ + మెడికల్ ఫెసిలిటీస్ తోపాటు కంటింజెన్సీ గ్రాంట్ కింద ఏడాదికి రూ.15000 ఇస్తారు.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తుతోపాటు రూ.10ల ఇండియన్ పోస్టల్ ఆర్డర్‌ను జతచేసి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
చిరునామా: Director DIPR, Lucknow Road, Timarpur, Delhi - 110054





ఓటర్ లిస్ట్‌లను పరిశీలిస్తున్న జేసీ



ఓటర్ లిస్టులను సరిచూసుకుంటున్న అధికారులు



ఎవరికి ఎక్కడో లిస్టు చూసుకుంటున్న అధికారులు



బందోబస్తులో సాయుధ బలగాలు



విధులకు వచ్చిన పోలీసులు



తీర్పు ఎటు?

- ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నా..
- అభ్యర్థుల మదిలో టెన్షన్.. టెన్షన్..

కర్నూలు - ఆంధ్రజ్యోతి: నంద్యాల ఓటరు తీర్పు ఎవరికి అనుకూలం... ఎవరికి ప్రతికూలం? గెలిచేదెవరు..? ఓడేదెవరు? రాష్ట్ర వ్యాప్తంగా సాగుతున్న చర్చ ఇది. ఈ ఉప ఎన్నికల్లో ఓటరు తీర్పు వెలువరించేది నేడే. నోటిఫికేషన్‌కు ముందు నుంచే ప్రధాన పార్టీలు ప్రచారం ముమ్మరం చేశాయి. నోటిఫికేషన్ తర్వాత అస్త్రశస్త్రాలకు మరింత పదును పెట్టాయి. ప్రచార పర్వం ముగిసి.. చివరి రెండు రోజులు ఓటర్లను ప్రలోభాలు పెట్టి, నోట్ల పంచి గాలం వేశాయి. అయినా.. ఓటు మనకే వేస్తారా..? అనే భయం ప్రధాన అభ్యర్థులకు ఉన్నది. ఆ పార్టీల నాయకుల్లోనూ ఉన్నది. పట్టణంలో రూ.2135 కోట్లకుపైగా వివిధ అభివృద్ధి పనులు చేపట్టాం... కాబట్టి మనకే ఓటు వేస్తారని టీడీపీ శ్రేణులు ధైర్యంగా ఉన్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు, బాలయ్యల ప్రచారం కలిసి వస్తుందనే ధీమా కూడా వాళ్లకు ఉంది. జగన్ సుదీర్ఘ ప్రచారం కలిసి వస్తుందని వైసీపీ ఆశాభావంతో ఉంది. కానీ జగన్, రోజా చేసిన తీవ్ర వ్యాఖ్యలు ఎక్కడ కొంప ముంచుతాయోనని కొందరి మదిలో ఉంది. ఇంతకూ తీర్పు ఎలా ఉంటుందో..? ఫలితం కోసం ఈ నెల 28వ తేదీ దాకా నిరీక్షించాల్సిందే.

నంద్యాలలో 2,18,858 మంది ఓటర్లు ఉన్నారు. వీరి కోసం 255 పోలింగ్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 21వ తేదీ సాయంత్రం వరకు ప్రచారం జరిగింది. ఆఖరి 48 గంటల్లో ఎక్కువ మంది ఓటర్లను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు ప్రలోభాలకు గురి చేశారు. ఓటుకు రూ.1000 నుంచి రూ.2,000 వరకు పోటాపోటీగా పంపిణీ చేశారు. పట్టణంలో ఎన్నికల నోటిఫికేషన్ ముందే దాదాపుగా రూ.2135 కోట్లతో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు గెలుపు వైపు నడిపిస్తాయని టీడీపీ ధీమాగా ఉంది. ఆ పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి, నాయకులు అభివృద్ధే అజెండాగా విస్తృత ప్రచారం సాగించారు. చంద్రబాబు, బాలయ్యల ప్రచారం ఓట్లు రాల్చుతుందని విశ్వాసం.

చంద్రబాబు, బాలయ్యల ప్రచారం ఓట్లు రాల్చుతుందని విశ్వాసం:

టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 21, 22 తేదీల్లో ప్రచారం చేశారు. రోడ్డు షోలకు జ నం నుంచి అనూహ్య స్పందన లభించింది. జనాన్ని చూసిన సీఎం చంద్రబాబు ఉత్సాహంతో నంద్యాలను సుందర నంద్యాల చేస్తానని ఓటర్లను ఆకర్షించారు. ప్రతిపక్షాన్ని తీవ్రంగా విమర్శించారు. 22వ తేదీ ఆయా సామాజిక వర్గాల ఆత్మీయ సమావేశాలలో నంద్యాలలో ప్రత్యర్థి పార్టీ అభ్యర్థి సాగిస్తున్న అక్రమాలు, సేవ ముసుగులో చేస్తున్న వ్యాపారాలను ఎండగట్టారు.

జగన్ ప్రచారంపైనే వైసీపీ ఆశలు:

వైసీపీ అధినేత జగన్ ఈనెల 9వ తేదీ నుంచి నంద్యాలలోనే ఉండి 21వ తేదీ వరకు ప్రచారం చేశారు. వీలైనంత ఎక్కువ మందిని జగన్ రోడ్డు షోల ద్వారా కలిశారు. వృద్ధులు, యువత విశేషంగా స్పందించింది. మీ ఓటు ఎమ్మెల్యేను ఎన్నుకోవడానికే కాదు.. జగన్‌కు ఓటు వేస్తున్నామనుకోవాలి... అని ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నం చేశారు. జగన్ సుదీర్ఘ ప్రచారం తమకు కలిసి వస్తోందని ఆ పార్టీ ధీమా వ్యక్తం చేస్తోంది. అదే క్రమంలో జగన్, రోజా చేసిన తీవ్ర వ్యాఖ్యలు తమకు నష్టం చేస్తాయేమో అనే ఆందోళన కూడా శ్రేణుల్లో ఉంది. అయినా జగన్ ప్రచారమే తమ అభ్యర్థిని గెలిపిస్తుందనే నమ్మకంతో ఉన్నారు.







సీసీకెమెరాల ద్వారా నంద్యాలను పరిశీలిస్తున్న పోలీసు అధికారులు



ఓటు వేసేందుకు సిద్ధం చేసిన అధికారులు



భోజనం కోసం క్యూ కట్టిన పోలీసులు



సోమవారం సందడిగా హోటల్



మంగళవారం రాత్రి ఇలా..

నేడే పోలింగ్

- ఉదయం 7 గంటల నుంచి నంద్యాల ఉప ఎన్నిక పోలింగ్
- కేంద్రాలకు చేరిన సామగ్రి
- పకడ్బందీ ఏర్పాట్లు చేసిన అధికారులు
- పర్యవేక్షించిన జిల్లా ఎన్నికల అధికారి సత్యనారాయణ

ఆంధ్రజ్యోతి-కర్నూలు: నంద్యాల ఉప ఎన్నికలో ఓటరు తీర్పు ఎలా ఉంటుందోనని రాష్ట్ర వ్యాప్తంగా చర్చ. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి, వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం అబ్దుల్ ఖాదర్ సహా 15 మంది బరిలో ఉన్నారు. ఎవరు గెలిచినా పదవిలో ఉండేది ఏడాదిన్నరే. ముఖ్యమంత్రి చంద్రబాబు నోటి వెంట 'డిసెంబరు ఎన్నికలు వస్తే' ముందస్తుమాట వచ్చింది. అదే జరిగితే ఏడాది నాలుగు నెలల ప్రతినిధిని ఎన్నుకోవడానికి 2,18,858 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

పోలింగ్ కేంద్రాలకు చేరిన సామగ్రి

నియోజకవర్గంలో 255 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతి కేంద్రంలో కనిష్ఠంగా నలుగురు, గరిష్ఠంగా ఐదుగురు సిబ్బంది విధుల్లో పాల్గొననున్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో పోలింగ్ సిబ్బందికి ఈవీఎంలు, ఇతర సామగ్రి అప్పగించి ప్రత్యేక బస్సుల్లో ఆయా కేంద్రాలకు తరలించారు. 1630 మందికిపైగా సిబ్బంది విధుల్లో పాల్గొననున్నారు. ప్రతి రూట్‌లో రెండు ఈవీఎంలు అదనంగా ఉంచుతున్నారు. ఈవీఎంలు మొరాయిస్తే ఐదు నిమిషాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు సన్నాహాలు చేశారు. దేశంలోనే తొలిసారిగా ఓటరు తన ఓటు తాను చూసుకోవడానికి వీలుగా ఓటర్ వెరిఫైడ్ పేపర్ ఆడిట్ ట్రైల్ (వీవీపీఏటీ) యంత్రాలను వినియోగిస్తున్నారు.

భారీ భద్రత

ఉప ఎన్నికలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. 255 పోలింగ్ కేంద్రాల్లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 70, అత్యంత సమస్యాత్మక కేంద్రాలు 141 ఉన్నట్లు గుర్తించారు. కేంద్ర పారామిలటరీ బలగాలతో పాటు రాష్ట్ర పోలీసులు దాదాపుగా 6 వేల మందికిపైగా విధుల్లో ఉన్నారు. ఎస్పీ గోపినాథ్‌జెట్టీతో పాటు చిత్తూరు, విశాఖ రూరల్ ఎస్పీలు భద్రత ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. పోలింగ్ కేంద్రాలు కేంద్ర పారామిలటరీ బలగాల పర్యవేక్షణలో ఉంటాయి. గోస్పాడు మండలంలో యాళ్లూరు, దీబగుంట్ల, జిల్లెల్ల, సాంబవరం, గోస్పాడు, నంద్యాల మండలం కొత్తపల్లెతో పాటు పట్టణంలోని ఆయా సమస్యాత్మక వార్డుల్లో నిఘాతో పాటు డ్రోన్ కెమెరాలతో సాంకేతిక నిఘా ఉంచారు. ప్రతి కేంద్రంలో వెబ్ కెమెరాలతో పాటు మెన్‌విజివల్ రికార్డు కెమెరాలను వినియోగిస్తున్నారు.



స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

- సత్యనారాయణ, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్

నంద్యాల ఉప ఎన్నికలో 2,18,858 మంది ఓటు హక్కును వినియోగించుకునేందుకు 255 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశాం. గ్రామాల్లో 1200, పట్టణాల్లో 1400 లోపు ఓట్లు ఉన్న పోలింగ్ కేంద్రాలల్లో ఐదుగురు, ఆ పైన ఓటర్లు ఉన్న కేంద్రాలకు ఆరుగురు సిబ్బంది విధుల్లో ఉంటారు. ఎక్కడైనా ఈవీఎంలు మొరాయిస్తే ఐదు నిమిషాల్లో అక్కడికి మరో యంత్రం చేరుస్తాం. వెబ్ కెమెరాలు పర్యవేక్షిస్తున్నాయి. ఓటరు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఓటును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి. ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే మా దృష్టికి తెస్తే తక్షణమే స్పందిస్తాం. నియోజకవర్గంలో ఓటర్లు మినహా ఇతరులు ఎవరూ ఉండరాదు. వాహనాల్లో ఓటర్లను తరలించకూడదు.

కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు: గోపినాథ్‌జెట్టి, ఎస్పీ కర్నూలు



ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవడానికి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశాం. కేంద్ర పారామిలటరీ బలగాలతో పాటు జిల్లా పోలీసులు భద్రత కల్పిస్తున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న 1971 మందిని ఇప్పటికే బైండోవర్ చేశాం. ఓటర్లకు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉంచిన రూ.1.16 కోట్ల నగదు సీజ్ చేశాం. డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచుతున్నాం. ప్రతి కేంద్రం వద్ద ఎన్నికల కమిషన్ వెబ్ కెమెరా ఏర్పాటు చేస్తే.. పోలీస్ శాఖ మెన్‌విజువల్ రికార్డు కెమెరాలను ఏర్పాటు చేసింది. స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో భద్రతను మరింత పెంచాం. ఘర్షణలకు ఆస్కారం ఉండే గ్రామాల్లో డీఎస్పీ స్థాయి అధికారి పర్యవేక్షణలో భద్రత ఉంటుంది.








పోలింగ్ కేంద్రానికి వెళ్తున్న అధికారులు



పోలింగ్ కేంద్రానికి తరలిస్తున్న బాక్సులు



తొందరగా తినుబిడ్డా..టైం అయింది..



భోజనం చేస్తున్న అధికారులు

సీపీఎస్ రద్దు కోసం దీక్షలు: ఎస్టీయూ

ఆదోని(అగ్రికల్చర్): ఉద్యోగ, ఉపాధ్యాయులకు అమలు చేస్తున్న కాంట్రిబ్యూటరీ పింఛన్ విధానాన్ని రద్దు చేయాలని ఎస్టీయూ ఆధ్వర్యంలో ఈ నెల 28న కలెక్టరేట్ ఎదుట దీక్షలు చేపడుతున్నట్లు ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ నాగరాజు, లోక్యనాయక్ అన్నారు. మంగళవారం ఎస్టీయూ ప్రాంతీయ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ సీపీఎస్ రద్దు చేసి పాత పింఛన్ విధానాన్నే పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో ఉరుకుందప్ప, శ్రీనివాసులు, భీమరాజు, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

శిథిలావస్థలో ప్రభుత్వ భవనాలు



పెచ్చులూడిపోయిన చిన్నహోతూరు హాస్టల్ గది



పీహెచ్‌సీలో పెచ్చులూడి కడ్డీలు తేలిన పైకప్పు

ఆస్పరి: ప్రజా సేవల్లో భాగంగా ప్రభుత్వం నిర్మించిన భవనాలు శిథిలావస్థకు చేరాయి. పైకప్పు పెచ్చులూడి మీద పడుతు న్నా కనీస మరమ్మతు కూడా చేపట్టక పోవడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండల కేంద్రమైన ఆస్పరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పైకప్పు పెచ్చులూడి పోయి కడ్డీలు తేలాయి. సుమారు 12 గదులలో నిర్మించిన ఆరోగ్య కేంద్రం 15ఏళ్లకే పైకప్పు పెచ్చులూడి పోతుండడంతో రోగులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే మండలంలోని చిన్నహోతూరులో పశువైద్యశాల, బీసీ హాస్టల్ భవనాలు పూర్తిగా శిథిలావస్థకు చేరాయి. పశువులు ఎక్కువగా ఉన్న చిన్నహోతూరు పశువైద్యశాలలో గత రెండేళ్లుగా శిథిలావస్థ కు చేరిన గదులలోనే సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు. అలాగే బీసీ హాస్టల్‌లోని 8 గదులు శిథిలమయ్యాయి. సుమారు వంద మంది విద్యార్థులు హాస్టల్‌లో చదువుకుంటున్నారు. ఇప్పటికైనా శిథిలావస్థకు చేరిన భవ నాలను మరమ్మతు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

పీహెచ్‌సీలో మరమ్మతు చేపట్టాలని కోరాం



ఆస్పరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పైకప్పు పెచ్చులూడి కడ్డీలు తేలుతున్నాయి. ఎప్పుడు మీద పడుతుందోనని రోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరమ్మతు చేపట్టాలని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

- రఘురామిరెడ్డి, ప్రభుత్వ వైద్యాధికారి

ఘనంగా రఘుప్రేమతీర్థ మధ్యారాధన

ఆదోని టౌన్: స్థానిక విక్టోరియా పేటలోని శ్రీరామ మందిరంలో మంగళవారం 74వ రఘుప్రేమతీర్థ మధ్యారాధన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం రాఘవేంద్ర అష్టోత్తర మండలి వారిచే వేదపారాయణం కార్యక్రమం నిర్వహించారు. రఘుప్రేమతీర్థ బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథోత్సవం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమాలలో రఘుప్రేమ్, సి.గిరి, ఎస్‌డీ గిరి, దేశాయి చక్రవర్తి పాల్గొన్నారు.



రథోత్సవం నిర్వహిస్తున్న బ్రాహ్మణ సంఘం సభ్యులు

పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి: కమిషనర్

ఆదోని టౌన్: పట్టణంలో పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర్ తెలిపారు. మంగళవారం ఆయన తన సిబ్బందితో కలిసి చౌదరిబావి, బొబ్బులమ్మగుడి, ఖాజీపుర, శంకర్‌నగర్ ప్రాంతాల్లో పర్యటించారు. శంకర్‌నగర్‌లోని మీసేవా కార్యాలయం చుట్టూ ఉన్న ముళ్లచెట్లను ఎక్స్‌కవేటర్‌తో తొలగించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ పట్టణంలోని పందులను ఊరి బయటకు తరలించడానికి గణేకల్లు గ్రామంలో 5.40 ఎకరాల స్థలాన్ని ఎంపిక చేశామని, ఇక నుంచి తాము సూచించిన స్థలంలోనే పందులను ఉంచాలని పెంపకందార్లకు సూచించామన్నారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ సంజీవరాయుడు, పాల్గొన్నారు.

'మార్కెట్ యార్డు వ్యాపారవేత్తను కోల్పోయింది'

ఆదోని(అగ్రికల్చర్): మార్కెట్ యార్డు మంచి వ్యాపారవేత్త అయిన కుమార్‌గౌడ్‌ను కోల్పోయిందని యార్డు కార్యదర్శి రామారావు, కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె శ్రీరాములు, మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ కొలిమి రామన్న అన్నారు. మంగళవారం మార్కెట్ యార్డులో కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో కుమార్‌గౌడ్‌కు సంతాప సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 ఏళ్లుగా పత్తి వ్యాపారం చేస్తూ, రైతులకు సరైన ధర వ్యాపారవేత్త కుమార్ గౌడ్ అందిస్తూ వచ్చార ని అన్నారు. కాటన్ మర్చెంట్ అసోసియేషన్‌లో తనకంటూ ఓ ప్రత్యేకతను చాటుకున్నారన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో కమీషన్ ఏజెంట్లు, పత్తి, వేరుశనగ వ్యాపారులు బత్తిన బ్రహ్మయ్య, ఆలూరు ఎన్ శివప్రకాష్, వీరభద్రగౌడ్, మస్తాన్‌వలి, రంగస్వామి, శరణప్ప, పత్తి వ్యాపారి నాగరాజు, గుమాస్తా అసోసియేషన్ అధ్యక్షుడు గట్టు హనుమంతు, మార్కెట్ యార్డు సూపర్‌వైజర్లు రాము, రవిశంకర్, శాంతదేవి, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.



కుమార్‌గౌడ్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న మార్కెట్ యార్డు అధికారులు, కమీషన్ ఏజెంట్లు

'ఆడపిల్లలకు చదువు ఎంతో అవసరం'

హొళగుంద (ఆలూరు రూరల్): గ్రామాల్లో ఆడపిల్లలకు చదువు ఎంతో అవసరమని ఎంవీఎఫ్ జిల్లా కో ఆర్డినేటర్ హరిహరరెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి అన్నారు. మంగళవారం హొళగుందలో అంగన్‌వాడీ కార్యకర్తలకు ఆడపిల్లలకు చదువుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్లలను చిన్నచూపు చూస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆడపిల్లలు చదువుకు దూరమవుతున్నారని అన్నారు. ఆడపిల్లల చదువుకు ప్రభుత్వం మరింత చేయూత అందించాలన్నారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. సమావేశంలో ఎంవీఎఫ్ మండల కో ఆర్డినేటర్ సుంకన్న, ఆర్గనైజర్ సేవానాయక్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఆర్‌ఎంపీ, పీఎంపీలకు గుర్తింపు ఇవ్వడం హర్షణీయం'



మాట్లాడుతున్న ఆర్‌ఎంపీ సంఘం అధ్యక్షుడు నెట్టెప్ప

ఆలూరు: గ్రామాల్లో సేవలు అందిస్తున్న ఆర్‌ఎంపీలు, పీఎంపీల సేవలను గుర్తిస్తూ చట్టబద్ధమైన హక్కులను కల్పించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమని ఆర్‌ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ నాయకులు నెట్టెప్ప, వెంకన్న అన్నారు. మంగళవారం ఆలూరులో ఆర్‌ఎంపీ, పీఎంపీల సమావేశం నిర్వహించారు. ముందుగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రాష్ట్ర అపెక్స్ కమిటీ సభ్యుడు కుమార్‌గౌడ్ ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించి సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 40 ఏళ్లుగా చేస్తున్న పోరాటానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పందించారని అన్నారు. అలాగే శిక్షణ ఇచ్చి 104 చంద్రన్న సంచార వాహనాల ద్వారా గ్రామాల్లో వైద్య సేవలు అందించాలని నిర్ణయించడం అభినందనీయమన్నారు. సమావేశంలో నాయకులు ఆంజనేయులు, విశ్వేశ్వరయ్య, గాదిలింగ, ఎంఎస్ రెడ్డి, వెంకటేష్, బాషా పాల్గొన్నారు.

'ఎల్లెల్సీ నీటిని జలచౌర్యం చేస్తే చర్యలు'

హొళగుంద (ఆలూరు రూరల్): తాగునీటి అవసరాల కోసం కర్నూలుకు విడుదల చేసిన ఎల్లెల్సీ నీటిని జలచౌర్యం చేసే వారిపై చర్యలు తీసుకుంటామని హొళగుంద తహసీల్దార్ సతీష్, ఎస్‌ఐ మారుతి, ఎల్లెల్సీ ఏఈ హుసేన్ అన్నారు. మంగళవారం వారు విలేఖరులతో మాట్లాడుతూ నీటిని పంట పొలాలకు మళ్లిస్తే అలాంటి వారిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. కలెక్టర్ సత్యనారాయణ ఆదేశాల మేరకు ఎల్లెల్సీ కాల్వపై గస్తీని ఏర్పాటు చేశామన్నారు.

'ప్రభుత్వ నిధులపై ఆడిట్'

ఆస్పరి: మండలంలోని గ్రామ పంచాయతీ పరిధిలో వెచ్చించిన ప్రభుత్వ నిధులపై మంగళవారం సీనియర్ ఆడిటర్ సుజాత ఆడిట్ చేశారు. చిన్నహోతూరు, కైరుప్పల, కారుమంచి గ్రామ పంచాయతీల్లో వెచ్చించిన సాధారణ, 14వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించిన రికార్డులను ఆమె పరిశీలించి ఆడిట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పనికి రికార్డులు తప్పనిసరిగా ఉండాలన్నారు. రికార్డులు లేని పంచాయతీలపై చర్యలు తప్పవన్నారు. 2016-17వ సంవత్సరానికి సంబంధించి ఆడిట్ చేస్తున్నామన్నారు.

'25 నుంచి రిలే నిరాహార దీక్షలు'

ఆలూరు: గ్రామ సేవకుల సమస్యల పరిష్కారం కోసం 25వ తేదీ నుంచి జిల్లా కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు సీఐటీయూ తాలుకా నాయకుడు నారాయణస్వామి తెలిపారు. మంగళవారం జ్యోతిబసు కార్యాలయంలో వీఆర్‌ఏల సమావేశం నిర్వహించారు. విద్యార్హత కలిగిన వీఆర్‌ఏలకు వీఆర్‌వోలుగా పదోన్నతులు కల్పించాలని, డిమాండ్ చేశారు. రిలే దీక్షలకు అన్ని మండలాల నుంచి తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

సారా కేసులో వ్యక్తి అరెస్టు

ఆలూరు: హాలహర్వి మండలం విరుపాపురంలో నాటుసారా విక్రయిస్తున్న బోయ పెద్ద ఈరప్పను అరెస్టు చేసి ఆయన నుంచి 10 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ మాధవస్వామి మంగళవారం తెలిపారు. సారా, బెల్టుషాపుల విక్రయాలపై నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎవరైనా రహస్యంగా కొనసాగిస్తే తమకు సమాచారం అందించాలన్నారు. నాటుసారా తయారీ, విక్రయాలపై సెల్ నెంబర్ 9440902577కు సమాచారం అందించాలని ఆయన కోరారు.

మట్టి గణపయ్యనే పూజిద్దాం: ఏబీవీపీ



భీమాస్ కూడలిలో మట్టి గణపతిని పూజిద్దామని నినాదాలు చేస్తున్న ఏబీవీపీ కార్యకర్తలు

ఆదోని(అగ్రికల్చర్): మట్టి గణపయ్యను పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ శ్రీనివాసాచారి అన్నారు. మంగళవారం భీమాస్ కూడలిలో మట్టి గణపతిపై అవగాహన కల్పిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. 25వ తేదీన చవితిని పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ మట్టితో తయారు చేసిన గణపతులను ప్రతిష్టిద్దామని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ వల్ల అనర్థాలపై ప్రజల్లో చైతన్యం తెస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు మోహన్, చిరంజీవి, జాఫర్, సమీర్, వీరేష్, కాశిం పాల్గొన్నారు.

'పేద బ్రాహ్మణులకు పట్టాలు'

ఆదోని టౌన్: పట్టణంలో ఇంటి స్థలాలు లేని పేద బ్రాహ్మణులకు పట్టాలు పంపిణీ చేయడానికి రెవెన్యూ అధికారులు అంగీకరించారని బ్రాహ్మణ సంఘం కార్యదర్శి ఎస్‌డీ గిరి అన్నారు. మంగళవారం రామమందిరంలో బ్రాహ్మణ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ సొంత స్థలాలు లేని పేద బ్రాహ్మణులు 23వ తేదీలోగా తమకు దరఖాస్తులు అందజేయాలని, వివరాలకు 94402196952 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు. సమావేశంలో సంఘం సభ్యులు చొక్కానహళ్లి గిరి, కామవరం ఆనందరావు, వసంతచార్, గోపాలరావు పాల్గొన్నారు.

పేదలకు ఐఐటీ విద్య: కమిషనర్



ఐఐటీ ఫౌండేషన్ కోర్సు పుస్తకాలను అందిస్తున్న మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర్

ఆదోని(అగ్రికల్చర్): ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు ఐఐటీ విద్యను అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర్ అన్నారు. మంగళవారం ఆర్‌ఆర్ లేబర్ కాలనీలోని పురపాలక ఉన్నత పాఠశాలలో నూతనంగా ఐఐటీ ఫౌండేషన్ కోర్సును ప్రారంభించి పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఉన్నత వర్గాలకు చెందిన విద్యార్థులకే కార్పొరేట్ విద్య కాకుండా పురపాలక పాఠశాలల్లో చదువుతున్న వారికి సైతం అందిస్తున్నామని అన్నారు. గతంలో ఇంగ్లీష్ మీడియం చదువుకోవాలంటేనే ఆందోళన చెందేవారని, నేడు పోటీ ప్రపంచంలో ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించాలనే లక్ష్యాన్ని ఎంచుకున్నారని అన్నారు. గత ఏడాది ఈ పాఠశాలలో పదో తరగతి ఫలితాలు 92 శాతం రావడం అభినందనీయమని, ఈ ఏడాది 100శాతం రావాలన్నారు. కార్యక్రమంలో అర్చక పురోహిత సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెల్లాల మధుసూదనశర్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున, ఉపాధ్యాయులు రమేష్‌నాయుడు, రంగన్న, రమేష్‌రావు, బాలాజీనాయక్, విద్యా కమిటీ చైర్మన్ నకులరాజు పాల్గొన్నారు.

ఘనంగా చిరంజీవి జన్మదినం



కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుంటున్న చిరంజీవి అభిమాన సంఘం నాయకులు

ఆదోని(అగ్రికల్చర్): సినీ హీరో మెగ స్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను మంగళవారం పట్టణ చిరంజీవి అభిమాన సంఘం నాయకులు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక మంగళ ఆంజనేయస్వామి దేవాలయంలో అభిమానులు ప్రత్యేక పూజలు చేసి కేక్‌ను కట్ చేసి అభిమానులకు ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా అభిమాన సంఘం సీనియర్ నాయకులు రాజశేఖర్, రమణ, తాజ్, రైల్వే ఈరన్న, వెంకటేష్ మాట్లాడుతూ చిరంజీవి మళ్లీ సినిమాల్లోకి రావడం చాలా సంతోషిస్తున్నామన్నారు. ఆయన చూపిన సేవా మార్గంలోనే తాము నడుస్తామన్నారు. కార్యక్రమంలో వెంకటరాముడు, మంజు, బసవ, వినయ్, ఎల్లప్ప, అనంత్, గడ్డం ఈరన్న పాల్గొన్నారు.

స్టేట్ బ్యాంక్ ఉద్యోగుల సమ్మె



ఆలూరులో సమ్మె చేస్తున్న ఎస్‌బీఐ ఉద్యోగులు

ఆలూరు: దేశ వ్యాప్తంగా బ్యాంకుల్లో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం బ్యాంక్ ఉద్యోగులు సమ్మె చేపట్టారు. విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. బ్యాంక్ అప్పుల ఎత్తివేతదార్లపై చర్యలు తీసుకోవాలని, బ్యాంకులను ప్రైవేటీకరణ చేయకూడదని, దేశ వ్యాప్తం రూ.8లక్షల కోట్లు తిరగరాని అప్పులు ఉన్నాయని, వెంటనే వాటిని రికవరీ చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు వ్యక్తులకు బ్యాంకులు ఏర్పాటు చేసేందుకు లైసెన్స్ ఇవ్వరాదని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బ్యాంక్ అసోసియేషన్ నాయకులు రామచంద్రనాయక్, గోవిందు, మల్లికార్జున, బాలానాయక్, రాజశేఖర్, వెంకటేశ్వర్లు, రంగస్వామి, హనుమంతు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ గృహాల పరిశీలన



గృహాలను పరిశీలిస్తున్న ఎంపీడీవో విజయభాస్కర్

ఆలూరు రూరల్: మండల పరిధిలోని ముద్దనగేరి, కరడిగుడ్డెం గ్రామాల్లో ఎన్టీఆర్ గృహ నిర్మాణాలను ఎంపీడీవో విజయభాస్కర్, హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్ధిదారులు గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. అక్టోబర్ 2వ తేదీ నాటికి ముద్దనగేరి, మరకట్టు, అరికెరను ఓడీఎఫ్ గ్రామాలుగా తీర్చిదిద్దేదుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'విద్యా సంస్థల అధినేతపై దాడి అమానుషం'

ఆదోని టౌన్: కర్నూలులోని కేవీఆర్ విద్యా సంస్థల అధినేత శ్రీనివాసరెడ్డిపై ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు దాడి చేసి గాయపరచడం అమానుషమని భజరంగ్‌దళ్ నగర అధ్యక్షుడు సాయిప్రసాద్ అన్నారు. మంగళవారం విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో జరిగిన భజరంగ్‌దళ్ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్నూలులో ఓ ప్రైవేటు విద్యా సంస్థలో చదువుతున్న విద్యార్థిని మృతి చెందడంతో ఆ విషయంపై వివరాలను తెలుసుకోవడానికి శ్రీనివాసరెడ్డి వెళ్తుండగా ఆయనపై ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు దాడి చేసి గాయపరిచారని అన్నారు. దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ దాడికి కారకులైన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు సుధాకర్, నరేంద్ర, నరేష్, మురళీ, విజయ్, పవన్ పాల్గొన్నారు.

'వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోండి'

ఆలూరు: వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించి పోలీసు శాఖకు సహకరించాలని ఎస్ఐ ధనుంజయ్ సూచించారు. మంగళవారం వినాయక విగ్రహ కమిటీ నాయకులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా విగ్రహాలను ఏర్పాటు చేయాలని, రాత్రి 10 గంటల తర్వాత స్పీకర్లు, మైకులు నిలిపివేయాలని, రికార్డింగ్ డ్యాన్సులు పెట్టకూడదని, పాఠశాలలు, ప్రార్థన మందిరాలు ఆసుపత్రుల వద్ద ఇబ్బందికలిగించే విధంగా స్పీకర్లు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. విగ్రహాల ఏర్పాటుకు తప్పకుండా పోలీసు అనుమతి తీసుకోవాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు, అల్లర్లకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

హామీలను నెరవేర్చాలి: సీపీఎం



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా నాయకుడు ఈరన్న

ఆదోని(అగ్రికల్చర్): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి రాకముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని సీపీఎం జిల్లా నాయకుడు పీ ఈరన్న, పట్టణ కార్యదర్శి లక్ష్మన్న అన్నారు. మంగళవారం సుందరయ్య భవనంలో పట్టణ కమిటీ సమావేశం పీఎస్ గోపాల్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడిచినా అభివృద్ధికి మాత్రం నోచుకోలేదన్నారు. కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తున్నామని చెబుతున్నా గ్రామాల్లో ఏ ఒక్క పని కూడా చేయలేదని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న తీరును నిరసిస్తూ బుధవారం నుంచి ప్రచారజాతను చేపట్టి ప్రజలను చైతన్యం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు అజీంఖాన్, భీమన్న, వెంకటేష్, రవి పాల్గొన్నారు.

'ప్రధానోపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి'



కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న యూటీఎఫ్ నాయకులు

ఆదోని(అగ్రికల్చర్): పట్టణంలోని పురపాలక ఉన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలని యూటీఎఫ్ పట్టణ అధ్యక్షుడు సునీల్‌రాజ్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంతు అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట యూటీఎఫ్ నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెహ్రూ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడి పోస్టును సీనియర్ జాబితా ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. జీవో 210 ప్రకారం కో ఆర్డినేటర్ పదవులకు సర్ప్లస్ టీచర్లను మాత్రమే వినియోగించుకోవాలన్నారు. అదేవిధంగా తెలుగుమీడియం పుస్తకాలను కూడా ఇవ్వాలని కోరారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు మల్లికార్జున, మోహన్‌రావు, ఫయాజుద్దీన్, కృష్ణమూర్తి, భాస్కర్, అమానుల్లా, శంకరయ్య, మహేందర్, రామకృష్ణుడు, నాగేష్, గాదిలింగప్ప, రెహమాన్, నాగరాజు, నాగేంద్ర పాల్గొన్నారు.

'సాగునీరు అందించేందుకు అధికారులతో చర్చించాం'



మాట్లాడుతున్న మాజీ టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం మల్లికార్జునచౌదరి

ఆలూరు: ఆలూరు ప్రాంతంలో ఎల్లెల్సీ కింద రైతులు నష్టపోకుండా సాగునీటిని అందించేదుకు సహకరించాలని ఎల్లెల్సీ బోర్డు అధికారులను కోరామని ఆలూరు మాజీ టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం మల్లికార్జునచౌదరి, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకుడు మసాలగోపి తెలిపారు. మంగళవారం స్థానిక స్వగృహంలో వారు విలేఖరులతో మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులకు సాగునీరు విడుదల చేస్తే లాభదాయకంగా ఉంటుందని, లేదంటే నష్టపోతారన్నారు. అలాగే తాగునీటి అవసరాలకు కూడా నీటిని సరఫరా చేయాలని కోరామన్నారు. బుధవారం నంద్యాలలో జరిగే ఉప ఎన్నికల్లో ప్రజల తీర్పు టీడీపీవైపే ఉంటుందన్నారు. సమావేశంలో మాజీ ఎంపీపీ భీమలింగప్పచౌదరి, సొసైటీ డైరెక్టర్ అనిల్‌కుమార్, టీడీపీ నాయకులు గడ్డం నాగరాజు, నేమకల్లు ప్రకాష్ పాల్గొన్నారు.

'కుమార్ గౌడ్ మృతి తీరని లోటు'

ఆలూరు రూరల్: రాష్ట్ర అపెక్స్ కమిటీ సభ్యుడు కుమార్‌గౌడ్ మృతి ఆలూరు ప్రాంత టీడీపీకి తీరనిలోటని బీజేపీ ఆలూరు ఇన్‌చార్జి అరకట్ల నవీన్‌కిశోర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రవీంద్రరావు, నాయకులు రాముగౌడ్, భాస్కర్‌రెడ్డి అన్నారు. మంగళవారం వారు విలేఖరులతో మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కుమార్‌గౌడ్ కృషి చేశారని కొనియాడారు. కుమార్‌గౌడ్ మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

సీపీఎస్ రద్దు కోసం దీక్షలు: ఎస్టీయూ

ఆదోని(అగ్రికల్చర్): ఉద్యోగ, ఉపాధ్యాయులకు అమలు చేస్తున్న కాంట్రిబ్యూటరీ పింఛన్ విధానాన్ని రద్దు చేయాలని ఎస్టీయూ ఆధ్వర్యంలో ఈ నెల 28న కలెక్టరేట్ ఎదుట దీక్షలు చేపడుతున్నట్లు ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ నాగరాజు, లోక్యనాయక్ అన్నారు. మంగళవారం ఎస్టీయూ ప్రాంతీయ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ సీపీఎస్ రద్దు చేసి పాత పింఛన్ విధానాన్నే పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో ఉరుకుందప్ప, శ్రీనివాసులు, భీమరాజు, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

శిథిలావస్థలో ప్రభుత్వ భవనాలు



పెచ్చులూడిపోయిన చిన్నహోతూరు హాస్టల్ గది



పీహెచ్‌సీలో పెచ్చులూడి కడ్డీలు తేలిన పైకప్పు

ఆస్పరి: ప్రజా సేవల్లో భాగంగా ప్రభుత్వం నిర్మించిన భవనాలు శిథిలావస్థకు చేరాయి. పైకప్పు పెచ్చులూడి మీద పడుతు న్నా కనీస మరమ్మతు కూడా చేపట్టక పోవడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండల కేంద్రమైన ఆస్పరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పైకప్పు పెచ్చులూడి పోయి కడ్డీలు తేలాయి. సుమారు 12 గదులలో నిర్మించిన ఆరోగ్య కేంద్రం 15ఏళ్లకే పైకప్పు పెచ్చులూడి పోతుండడంతో రోగులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే మండలంలోని చిన్నహోతూరులో పశువైద్యశాల, బీసీ హాస్టల్ భవనాలు పూర్తిగా శిథిలావస్థకు చేరాయి. పశువులు ఎక్కువగా ఉన్న చిన్నహోతూరు పశువైద్యశాలలో గత రెండేళ్లుగా శిథిలావస్థ కు చేరిన గదులలోనే సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు. అలాగే బీసీ హాస్టల్‌లోని 8 గదులు శిథిలమయ్యాయి. సుమారు వంద మంది విద్యార్థులు హాస్టల్‌లో చదువుకుంటున్నారు. ఇప్పటికైనా శిథిలావస్థకు చేరిన భవ నాలను మరమ్మతు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

పీహెచ్‌సీలో మరమ్మతు చేపట్టాలని కోరాం



ఆస్పరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పైకప్పు పెచ్చులూడి కడ్డీలు తేలుతున్నాయి. ఎప్పుడు మీద పడుతుందోనని రోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరమ్మతు చేపట్టాలని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

- రఘురామిరెడ్డి, ప్రభుత్వ వైద్యాధికారి

ఘనంగా రఘుప్రేమతీర్థ మధ్యారాధన

ఆదోని టౌన్: స్థానిక విక్టోరియా పేటలోని శ్రీరామ మందిరంలో మంగళవారం 74వ రఘుప్రేమతీర్థ మధ్యారాధన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం రాఘవేంద్ర అష్టోత్తర మండలి వారిచే వేదపారాయణం కార్యక్రమం నిర్వహించారు. రఘుప్రేమతీర్థ బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథోత్సవం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమాలలో రఘుప్రేమ్, సి.గిరి, ఎస్‌డీ గిరి, దేశాయి చక్రవర్తి పాల్గొన్నారు.



రథోత్సవం నిర్వహిస్తున్న బ్రాహ్మణ సంఘం సభ్యులు

పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి: కమిషనర్

ఆదోని టౌన్: పట్టణంలో పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర్ తెలిపారు. మంగళవారం ఆయన తన సిబ్బందితో కలిసి చౌదరిబావి, బొబ్బులమ్మగుడి, ఖాజీపుర, శంకర్‌నగర్ ప్రాంతాల్లో పర్యటించారు. శంకర్‌నగర్‌లోని మీసేవా కార్యాలయం చుట్టూ ఉన్న ముళ్లచెట్లను ఎక్స్‌కవేటర్‌తో తొలగించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ పట్టణంలోని పందులను ఊరి బయటకు తరలించడానికి గణేకల్లు గ్రామంలో 5.40 ఎకరాల స్థలాన్ని ఎంపిక చేశామని, ఇక నుంచి తాము సూచించిన స్థలంలోనే పందులను ఉంచాలని పెంపకందార్లకు సూచించామన్నారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ సంజీవరాయుడు, పాల్గొన్నారు.

'మార్కెట్ యార్డు వ్యాపారవేత్తను కోల్పోయింది'

ఆదోని(అగ్రికల్చర్): మార్కెట్ యార్డు మంచి వ్యాపారవేత్త అయిన కుమార్‌గౌడ్‌ను కోల్పోయిందని యార్డు కార్యదర్శి రామారావు, కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె శ్రీరాములు, మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ కొలిమి రామన్న అన్నారు. మంగళవారం మార్కెట్ యార్డులో కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో కుమార్‌గౌడ్‌కు సంతాప సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 ఏళ్లుగా పత్తి వ్యాపారం చేస్తూ, రైతులకు సరైన ధర వ్యాపారవేత్త కుమార్ గౌడ్ అందిస్తూ వచ్చార ని అన్నారు. కాటన్ మర్చెంట్ అసోసియేషన్‌లో తనకంటూ ఓ ప్రత్యేకతను చాటుకున్నారన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో కమీషన్ ఏజెంట్లు, పత్తి, వేరుశనగ వ్యాపారులు బత్తిన బ్రహ్మయ్య, ఆలూరు ఎన్ శివప్రకాష్, వీరభద్రగౌడ్, మస్తాన్‌వలి, రంగస్వామి, శరణప్ప, పత్తి వ్యాపారి నాగరాజు, గుమాస్తా అసోసియేషన్ అధ్యక్షుడు గట్టు హనుమంతు, మార్కెట్ యార్డు సూపర్‌వైజర్లు రాము, రవిశంకర్, శాంతదేవి, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.



కుమార్‌గౌడ్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న మార్కెట్ యార్డు అధికారులు, కమీషన్ ఏజెంట్లు

'ఆడపిల్లలకు చదువు ఎంతో అవసరం'

హొళగుంద (ఆలూరు రూరల్): గ్రామాల్లో ఆడపిల్లలకు చదువు ఎంతో అవసరమని ఎంవీఎఫ్ జిల్లా కో ఆర్డినేటర్ హరిహరరెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి అన్నారు. మంగళవారం హొళగుందలో అంగన్‌వాడీ కార్యకర్తలకు ఆడపిల్లలకు చదువుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్లలను చిన్నచూపు చూస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆడపిల్లలు చదువుకు దూరమవుతున్నారని అన్నారు. ఆడపిల్లల చదువుకు ప్రభుత్వం మరింత చేయూత అందించాలన్నారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. సమావేశంలో ఎంవీఎఫ్ మండల కో ఆర్డినేటర్ సుంకన్న, ఆర్గనైజర్ సేవానాయక్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఆర్ఎంపీ, పీఎంపీలకు గుర్తింపు ఇవ్వడం హర్షణీయం'



మాట్లాడుతున్న ఆర్ఎంపీ సంఘం అధ్యక్షుడు నెట్టెప్ప

ఆలూరు: గ్రామాల్లో సేవలు అందిస్తున్న ఆర్ఎంపీలు, పీఎంపీల సేవలను గుర్తిస్తూ చట్టబద్ధమైన హక్కులను కల్పించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమని ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ నాయకులు నెట్టెప్ప, వెంకన్న అన్నారు. మంగళవారం ఆలూరులో ఆర్ఎంపీ, పీఎంపీల సమావేశం నిర్వహించారు. ముందుగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రాష్ట్ర అపెక్స్ కమిటీ సభ్యుడు కుమార్‌గౌడ్ ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించి సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 40 ఏళ్లుగా చేస్తున్న పోరాటానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పందించారని అన్నారు. అలాగే శిక్షణ ఇచ్చి 104 చంద్రన్న సంచార వాహనాల ద్వారా గ్రామాల్లో వైద్య సేవలు అందించాలని నిర్ణయించడం అభినందనీయమన్నారు. సమావేశంలో నాయకులు ఆంజనేయులు, విశ్వేశ్వరయ్య, గాదిలింగ, ఎంఎస్ రెడ్డి, వెంకటేష్, బాషా పాల్గొన్నారు.

'ఎల్లెల్సీ నీటిని జలచౌర్యం చేస్తే చర్యలు'

హొళగుంద (ఆలూరు రూరల్): తాగునీటి అవసరాల కోసం కర్నూలుకు విడుదల చేసిన ఎల్లెల్సీ నీటిని జలచౌర్యం చేసే వారిపై చర్యలు తీసుకుంటామని హొళగుంద తహసీల్దార్ సతీష్, ఎస్ఐ మారుతి, ఎల్లెల్సీ ఏఈ హుసేన్ అన్నారు. మంగళవారం వారు విలేఖరులతో మాట్లాడుతూ నీటిని పంట పొలాలకు మళ్లిస్తే అలాంటి వారిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. కలెక్టర్ సత్యనారాయణ ఆదేశాల మేరకు ఎల్లెల్సీ కాల్వపై గస్తీని ఏర్పాటు చేశామన్నారు.

'ప్రభుత్వ నిధులపై ఆడిట్'

ఆస్పరి: మండలంలోని గ్రామ పంచాయతీ పరిధిలో వెచ్చించిన ప్రభుత్వ నిధులపై మంగళవారం సీనియర్ ఆడిటర్ సుజాత ఆడిట్ చేశారు. చిన్నహోతూరు, కైరుప్పల, కారుమంచి గ్రామ పంచాయతీల్లో వెచ్చించిన సాధారణ, 14వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించిన రికార్డులను ఆమె పరిశీలించి ఆడిట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పనికి రికార్డులు తప్పనిసరిగా ఉండాలన్నారు. రికార్డులు లేని పంచాయతీలపై చర్యలు తప్పవన్నారు. 2016-17వ సంవత్సరానికి సంబంధించి ఆడిట్ చేస్తున్నామన్నారు.

'25 నుంచి రిలే నిరాహార దీక్షలు'

ఆలూరు: గ్రామ సేవకుల సమస్యల పరిష్కారం కోసం 25వ తేదీ నుంచి జిల్లా కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు సీఐటీయూ తాలుకా నాయకుడు నారాయణస్వామి తెలిపారు. మంగళవారం జ్యోతిబసు కార్యాలయంలో వీఆర్ఏల సమావేశం నిర్వహించారు. విద్యార్హత కలిగిన వీఆర్ఏలకు వీఆర్వోలుగా పదోన్నతులు కల్పించాలని, డిమాండ్ చేశారు. రిలే దీక్షలకు అన్ని మండలాల నుంచి తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

సారా కేసులో వ్యక్తి అరెస్టు

ఆలూరు: హాలహర్వి మండలం విరుపాపురంలో నాటుసారా విక్రయిస్తున్న బోయ పెద్ద ఈరప్పను అరెస్టు చేసి ఆయన నుంచి 10 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ మాధవస్వామి మంగళవారం తెలిపారు. సారా, బెల్టుషాపుల విక్రయాలపై నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎవరైనా రహస్యంగా కొనసాగిస్తే తమకు సమాచారం అందించాలన్నారు. నాటుసారా తయారీ, విక్రయాలపై సెల్ నెంబర్ 9440902577కు సమాచారం అందించాలని ఆయన కోరారు.

మట్టి గణపయ్యనే పూజిద్దాం: ఏబీవీపీ



భీమాస్ కూడలిలో మట్టి గణపతిని పూజిద్దామని నినాదాలు చేస్తున్న ఏబీవీపీ కార్యకర్తలు

ఆదోని(అగ్రికల్చర్): మట్టి గణపయ్యను పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ శ్రీనివాసాచారి అన్నారు. మంగళవారం భీమాస్ కూడలిలో మట్టి గణపతిపై అవగాహన కల్పిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. 25వ తేదీన చవితిని పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ మట్టితో తయారు చేసిన గణపతులను ప్రతిష్టిద్దామని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ వల్ల అనర్థాలపై ప్రజల్లో చైతన్యం తెస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు మోహన్, చిరంజీవి, జాఫర్, సమీర్, వీరేష్, కాశిం పాల్గొన్నారు.

'ఎంఆర్ వ్యాక్సిన్లతో పిల్లల ఆరోగ్యం'

ఆత్మకూరురూరల్: పిల్లల్లో మీజిల్స్ రుబెల్లా వ్యాధులు దరిచేరకుండా 9నెలల నుంచి 15ఏళ్లలోపు చిన్నారులందరికీ ఎంఆర్ వ్యాక్సిన్లు వేయిస్తే ఆరోగ్యంగా ఉంటారని కొట్టాలచెరువు వైద్యాధికారి మోతీలాల్‌నాయక్ పేర్కొన్నారు. మంగళవారం కొట్టాలచెరువు పీహెచ్‌సీ పరిధిలోని 7 ఆరోగ్య ఉప కేంద్రాల్లో 10200 మంది చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్లు వేయాల్సి వుండగా 9856 మందికి పంపిణీ చేశామని అన్నారు. ఎంఆర్ వ్యాక్సిన్ల వల్ల పిల్లల్లో తట్టు, రుబెల్లా వ్యాధులు రాకుండా నిర్మూలించవచ్చునని పేర్కొన్నారు.

శ్రీశైలం । శ్రీశైలంప్రాజెక్టు

వంటింటికి ధరాఘాతం

- అకాశాన్నంటుతున్న నిత్యావసర సరుకుల ధరలు
- సామాన్య, మధ్య తరగతి ప్రజల అవస్థలు
- ధరల నియంత్రణపై ప్రభుత్వం మీనమేషాలు



నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటాయి. దీంతో మధ్య, పేద తరగతి ప్రజలపై భారంపడింది. శ్రీశైల మండలం జిల్లాకు మూలన ఉండడంతో వ్యాపారులు రవాణా చార్జీల పేరుతో కూడా ధరలు మరింత పెంచుతున్నారు. అలాగే కొత్తగా ప్రవేశపెట్టిన జీఎస్టీ పేరుతో మరింత దోపిడీకి గురి చేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధరలను నియంత్రించాల్సిన అధికారులు అడ్రస్సు లేకుండాపోయారు. సున్నిపెంటలో రోజువారీ కూలీలే అధికంగా ఉంటున్నారు. వ్యాపారులు ప్రతి వస్తువుపై అధికంగా వసూలు చేస్తుండడంతో తీవ్రంగా నష్టపోతున్నారు. అధికారులకు ఫిర్యాదులు చేసినప్పుడు మాత్రమే దుకాణాలను తనిఖీ చేసి చేతులు దులుపేసుకుంటున్నారు తప్ప చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. శ్రీశైలం(ప్రాజెక్టు



నిత్యావసర సరుకులు	ధర
కందిపప్పు	రూ.70
మంచినూనె	రూ.90
కొబ్బెర	రూ.140
చింతపండు	రూ.100
చక్కెర	రూ.40
కారం	రూ.100
పప్పులు	రూ.100
పెసలు	రూ.100
ధనియాలు	రూ.120
వేరుశనగపప్పు	రూ.90

జిల్లాకు మారుమూల ప్రాంతమైన శ్రీశైలం మండలంలో సుమారు 32వేల మంది ప్రజలు నివసిస్తున్నారు. వీరిలో కొంత మంది ప్రభుత్వ ఉద్యోగులు, మరికొంత మంది ప్రైవేట్ ఉద్యోగులు ఉండగా చాలా మంది రోజువారీ కూలీలే. వీ రందరికీ రోజువారీ పనులు చేసుకుంటేనే కానీ పూట గడవదు. ఎవరైనా నిత్యావసర సరుకులు కొనాల్సిందే. సామాన్యులు, దినసరి కూలీలు, చిరుద్యోగులు నిత్యావసర సరుకులు కొనలేకపోతున్నారు. గతంలో సామాన్యుల సరుకుల పట్టి నెలకు సుమారుగా రూ.2 వేలు అవుతుండగా ప్రస్తుతం రూ.4వేల పైమాటే. రోజువారీ కూలీలు తమకు వచ్చినడబ్బులు నిత్యావసర సరుకులకు కూడా చాలటంలేదని ఆవేదన చెందుతున్నారు. ధరలు ఇలాగే కొనసాగితే సామాన్యులు, మధ్య తరగతి కుటుంబాలు కడుపునిండా కూడా అన్నం తినలేని పరిస్థితి. మండలం జిల్లాకు మారుమూల ప్రాంతం కావడంతో ఇక్కడకు ప్రభుత్వం ఏర్పాటుచేసే సబ్సిడీ కౌంటర్లు ఏర్పాటు కావు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిత్యావసర ధరలు నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

పూట గడవడం కష్టమైంది



నెల నెలకు నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్నాయి. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలతో రోజువారీ పనులు చేసుకునే వారు అవస్థలు పడుతున్నారు. ధరలు తగ్గించి సామాన్యులకు అందుబాటులోకి తీసుకురావాలి.

- జడ్డా పాపయ్య, స్థానికుడు

ప్రభుత్వం ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయాలి



పెరిగిన నిత్యావసర సరుకుల భారం సామాన్య ప్రజలపై పడకుండా ప్రభుత్వం అన్ని నిత్యావసర సరుకులతో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి తక్కువ ధరకు సరుకులను విక్రయించాలి. రేషన్ దుకాణాల ద్వారా గతంలో పంపిణీ అవుతున్న నిత్యావసర సరుకులను తిరిగి పునరుద్ధరించాలి.

- దర్శనం నాగరాజు, సీఐటీయూ అధ్యక్షుడు



గేయాలాపన చేస్తున్న దృశ్యం

'పేద విద్యార్థులను ఆదుకుంటాం'

వెలుగోడు: పేద విద్యార్థులను ఆదుకుంటామని జ్ఞాననేత్ర అంధుల స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పట్టణంలోని లిటిల్ ఏంజెల్స్ పాఠశాలలో విద్యార్థులను గేయాలాపన చేసి అలరించారు. తమ సంస్థ ద్వారా 60 మంది విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఓ పేద విద్యార్థికి రూ.2.90లక్షలతో వైద్యం చేయించామన్నారు. సంగీతం, చాక్‌పీస్, ఫినాయిల్, కొవ్వొత్తుల తదితర వాటిలోవృత్తి విద్య శిక్షణతో పాటు నాటకాలు, ఆటలు, పాటలు, ఫిజికల్ ఎడ్యుకేషన్ కార్యక్రమాలను కూడా త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఇమ్మాన్యుయేల్ పాల్గొన్నారు.

శ్రీశైలంలో మట్టి గణపతి విగ్రహాలకే అనుమతి



శ్రీశైలం: శ్రీశైలక్షేత్రం పరిధిలో గణపతి నవరాత్రుల సందర్భంగా ఆయా వీధుల్లో మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలకే అనుమతి ఉంటుందని మంగళవారం దేవస్థానం ప్రకటించింది. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్(పీవోపీ)తో తయారు చేసిన విగ్రహాలను నిషేధిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. పీవోపీ విగ్రహాలను నదుల్లో నిమజ్జనం చేయడం వల్ల నీరు కలుషితం కావడంతోపాటు జలచరాల మనుగడకు హాని కలిగించినట్లవుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో క్షేత్రంలో ఎక్కడా పీవోపీ విగ్రహాలను కాకుండా మట్టి వినాయకుడి విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే ఒక్కో విగ్రహం ఎత్తు 6 అడుగులకు మించకుండా ఉండాలని తెలిపారు. ఆయా వీధుల్లోని ఉత్సవ కమిటీలు విగ్రహాల ఏర్పాటు విషయంలో దేవస్థాన సూచనలు పాటించాలని కోరారు.

దేవస్థానం వ్యాపారులపై జీఎస్టీ బాదుడు

- ఆగస్టు నుంచి చెల్లించాలంటూ నోటీసులు



శ్రీశైలం: కేంద్రం ప్రవేశపెట్టిన జీఎస్టీ ప్రభావం దేవస్థానం వ్యాపారులపై పడింది. ఈమేరకు మార్కెట్ వ్యాపారులకు దుకాణాల నెలసరి అద్దెలపై 18శాతం జీఎస్టీ చెల్లించాలంటూ దేవస్థానం నోటీసులు జారీ చేసింది. జీఎస్టీ విధానం అమలు చేసే క్రమంలో నిర్దేశిత వస్తు, సేవల పన్ను ను ఆగస్టు నెల నుంచి చెల్లించాలని నోటీసుల్లో పేర్కొంది.

ఫలితంగా దేవస్థాన పరిధిలో లీజు ప్రాతిపదికన దుకాణాలు నిర్వహించే వ్యాపారులపై జీఎస్టీ బాదుడు పడుతుంది. క్షేత్రపరిధిలో సుమారు 250దాకా లీజు దుకాణాలు ఉన్నాయి. దేవస్థానానికి వీటి నెలసరి అద్దెల ద్వారా నెలకు సరాసరి రూ.25లక్షలు ఆదాయం ఉంటుంది. ఈక్రమంలో ఏడాదికి సుమారు రూ.3కోట్లకు 18శాతం ప్రకారం జీఎస్టీ కింద దుకాణాల ద్వారా సరాసరి రూ.50లక్షలు అదనపు ఆదాయం పెరిగేందుకు అవకాశం ఏర్పడింది.

'అగ్ని ప్రమాదాలపై జాగ్రత్తగా ఉండాలి'



గ్యాస్ గోడౌన్‌లో సూచనలు చేస్తున్న ఫైర్ ఆఫీసర్

శ్రీశైలంప్రాజెక్టు: అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకుంటే ప్రాణ నష్టం జరగకుండా కాపాడుకోవచ్చునని శ్రీశైలం అగ్నిమాపకశాఖ అధికారి ఎం.రంగస్వామిగౌడ్ తెలిపారు. మంగళవారం సున్నిపెంటలోని గౌరీశంకర్ గ్యాస్ ఏజన్సీ గోడౌను సందర్శించారు. గోడౌన్‌లో ఏదైనా అత్యవసర సమయాల్లో తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. గ్యాస్ ప్రమాదాల నివారణకు తీసుకోవాలన్సిన జాగ్రత్తలపై గోడౌన్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.


'పీవీఆర్‌కే ప్రసాద్ మృతి బాధాకరం'

వెలుగోడు: హిందూధర్మ పరిరక్షణ ట్రస్టు వ్యవస్థాపకుడు పీవీఆర్‌కే ప్రసాద్ మృతి బాధాకరమని సమరసతాసేవా ఫౌండేషన్ మండల కన్వీనర్ బల్లాని సత్యనారాయణ అన్నారు. మంగళవారం పట్టణంలో పీవీఆర్‌కే ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ధర్మ ప్రచారక్ జయచంద్రగౌడ్, జ్యోష్నా, లక్ష్మీదేవి తదితరులు ఉన్నారు.



పీవీఆర్‌కే ప్రసాద్‌కు నివాళి అర్పిస్తున్న దృశ్యం

శ్రీశైలంలో 782 అడుగుల నీటిమట్టం



శ్రీశైలంప్రాజెక్టు: శ్రీశైలం డ్యాం నీటిమట్టం మంగళవారం సాయంత్రం 6గంటల సమయానికి 782.00అడుగులుగా జలాశయ నీటినిల్వలు 21.1290టీఎంసీలుగా నమోదయ్యాయి. పగటి ఉష్ణోగ్రతలు గరిష్ఠంగా 31డిగ్రీలు, కనిష్ఠంగా 22డిగ్రీలుగా నమోదయ్యాయి. పగటి ఉష్ణోగ్రతల ప్రభావంతో జలాశయంలో 46క్యూసెక్కుల నీరు ఆవిరైంది.

వార్డు సభ్యుడి మృతిపట్ల ఎమ్మెల్యే సంతాపం

పాములపాడు: పాములపాడు వార్డు సభ్యులు చిన్న యోహాన్(57) గుండెపోటుతో మంగళవారం తెల్లవారుఝామున మృతిచెందారు. నందికొట్కూరు ఎమ్మెల్యే ఐజయ్య వార్డు సభ్యుడి మృతదేహానికి పూలమాలలు వేసి సంతాపం వెలిబుచ్చారు. మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. సర్పంచ్ కురవ ఎల్లమ్మ, ఎంపీటీసీ చౌడయ్య, టీడీపీ నాయకులు కురవ ఎల్లయ్య వార్డు సభ్యుని మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. వెలుగు ఏపీఎం మధుబాబు, బీమా మిత్ర సునీత కుటుంబానికి తక్షణ సహాయం రూ.5వేలు నగదును మృతుడి భార్యకు అందజేశారు.


ఎస్‌ఆర్‌ఎంసీలో అడుగంటిన జలాలు


సిద్ధాపురం చెరువు దుస్థితి ఇలా


బానకచర్ల క్రాస్‌రెగ్యులేటర్ వద్ద ప్రధాన కాల్వ ఇలా..

గణేశుడికి.. నీటి గండం

నిమజ్జనానికి నీటినిల్వలు కరువు

అల్పపీడన వర్షాలపైనే అందరి ఆశలు

ప్రత్యామ్నాయ చర్యలు కష్టమే!



మరో రెండు రోజుల్లో వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభమవుతాయి. మూడు, ఐదు, ఏడు, తొమ్మిది రోజుల వరకు పూజలు చేస్తారు. అనంతరం చెరువుల్లో, కాలువల్లో నిమజ్జనం చేస్తారు. అయితే ఈ ఏడాది వర్షాలు కురవకపోవడంతో చెరువులు, కుంటలకు చుక్కనీరు చేరలేదు. నిమజ్జనం ఎలా చేయాలంటూ నిర్వాహకులు ఆందోళన చెందుతున్నారు. వానలు కురవాలని ప్రత్యేక పూజలు చేస్తున్నారు. అయినా వరుణుడు కరుణించడం లేదు. - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో సుమారు 30కిపైగా వినాయక విగ్రహాలను నెలకొల్పుతారు. అలాగే ఆత్మకూరు మండల పరిధిలో చుట్టు పక్కల గ్రామాల్లో 20దాకా విగ్రహాలను ఏర్పాటు చేస్తారు. ఆత్మకూరు పట్టణంలోని విగ్రహాలన్నింటిని పాములపాడు మండలం ఎర్రగూడూరు సమీపంలో వున్న శ్రీశైలం కుడి ప్రధాన కాల్వ (ఎస్‌ఆర్‌ఎంసీ) కాల్వలో నిమజ్జనం చేశారు. అదేవిధంగా కృష్ణాపురం, వెంకటాపురం, అమ లాపురం, సిద్ధాపురం తదితర గ్రామాల విగ్రహాలను సిద్ధాపురం చెరువులో నిమజ్జనం చేస్తారు. అయితే ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల కారణంగా ఎస్సాఆ ర్ఎంసీలో నీటి నిల్వాలు తగ్గాయి. అదేవిధంగా సిద్ధాపురం చెరువులో కూడా చుక్క నీరు లేదు. గతంలో ఎస్ఆర్ ఎంసీ కాల్వలో నీటినిల్వాలు లేనప్పుడు భానకచర్ల క్రాస్‌రెగ్యులేటర్ వద్ద నిమజ్జనం చేసేవారు. ప్రస్తుతం అక్కడ కూడా నీటినిల్వాలు లేవు.

●పాములపాడు మండలంలోని కొన్ని విగ్రహాలను ఎస్సాఆర్ఎంసీలో, కర్నూలు-కడప ప్రధాన కాల్వలో, బానకచర్ల క్రాస్ రెగ్యులేటర్ నుంచి వెళ్లే ప్రధాన కాల్వ, నిప్పుల వాగులో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేస్తారు.

● వెలుగోడు మండలంలో పట్టణంలో సుమారు 22 విగ్రహాలను, చుట్టూ పక్కల గ్రామాల్లో 20 విగ్రహాల వరకు నెలకొల్పుతారు. అయితే వెలుగోడు పట్టణానికి సంబంధించి జమ్మినగర్ తండా సమీపంలోని గాలేరు కాల్వలో నిమ్మజనం చేస్తారు. వేల్పనూరు, గుంతకందాల, మాధవరం గ్రామాల వారు నిప్పులవాగు నిమజ్జనం చేస్తారు. రేగడగూడూరు నిర్వాహకులు కేసీ కెనాల్ నిమజ్జనం చేస్తారు.

●కొత్తపల్లి మండలంలో గ్రామ చెరువుల్లో, శ్రీశైలం వెనకతట్టు జలాల్లో నిమజ్జనం చేయడం ఆనవాయితీగా వస్తోంది. అయితే ప్రస్తుతం వాగుల్లో, వంకల్లో, చెరువుల్లో, ప్రధాన కాల్వలో నీటినిల్వాలు పూర్తిగా అడుగంటిపోయాయి. గత ఏడాది కూడా ఇలాంటి వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పటికీ ఎగువ రాష్ట్రాల్లో కురిసిన వర్షాల కారణంగా జలాశయాలు నిండి తద్వారా ఆయా కాల్వలకు, చెరువులకు నీటి విడుదల చేయడం జరిగింది. అయితే ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేకపోవడం గణనాథులకు జలగండం తప్పదా..? అన్న సందేహం తలెత్తుతోంది.

అల్పపీడన వర్షాలపైనే అందరి ఆశలు:

గణనాథులకు జలగండం వీడాలంటే అందరి ఆశలు అల్పపీడన వర్షాలపైనే పెట్టుకున్నారు. వాస్తవానికి వినాయక చవివికి భారీ వర్షాలు కురిసి కాల్వల్లో, చెరువుల్లో, జలాశయాల్లో నీటినిల్వాలు పెరిగేవి. వినాయక నిమజ్జనానికి ఎలాంటి ఢోకా ఉండేది కాదు. అయితే ఈ ఏడాది తీవ్రవర్షాభావంతో వినాయకుడికి నీటి కష్టాలు తప్పడం లేదు. వినాయక చవితిలోగా వరుణుడు కరుణించాలని ప్రజలు ఆశిస్తున్నారు.

'రెండు పంచాయతీల్లో వందశాతం మరుగుదొడ్లు పూర్తి'

కొత్తపల్లి: మండలంలోని 12 గ్రామ పంచాయతీల్లో వీరాపురం, ముసలిమడుగు గ్రామాల్లో వందశాతం వ్యక్తిగత మరుగుదొడ్లను పూర్తి చేశామని ఎంపీడీవో కమలాకర్, ఈవోఆర్డీ విజయభాస్కర్ రావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కార్యాలయం లో మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో గ్రామాల అభివృద్ధిపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో ప్రభుత్వం ఓడీఎఫ్ గ్రామాలుగా గుర్తించామన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే నందికుంట, ఎదురుపాడు, గ్రామాల్లో అక్టోబరు 2లోగా మరుగుదొడ్లు పూర్తి చేయాలని పీఎస్‌లను ఆదేశించామని చెప్పారు.

'కాయతొలుగు పురుగును నివారించవచ్చు'

ఆత్మకూరు: పత్తిపంటలో ఆశించే గులాబి కాయ తొలుచు పురుగును నివారించవచ్చునని మండల వ్యవసాయాధికారి హేమలత అన్నారు. మంగళవారం మండలంలోని కురుకుంద గ్రామంలో పత్తిసాగు చేసిన పంటను ఆమె పరిశీలించారు. అనంతరం పత్తిసాగులో గులాబీ కాయతొలుచు పురుగు నివారణకు రైతులకు అవగాహన కల్పించారు. గులాబీ రంగుకాయ తొలుచు పురుగు బీటీ జన్యువునకు నిరోధక శక్తిని పెంచుకునే తరుణంలో పత్తి పంటలో గత రెండేళ్లుగా కాయతొలుచు పురుగు ఉధృతి అధికమైందని వివరించారు. అయితే రైతులు మెలవకులు పాటిస్తే.. కాయతొలుచు పురుగును నివారించుకోవచ్చునని సూచించారు. ఎకరాకు 4చొప్పున లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసుకుని పురుగు ఉనికిని గమనించాని అన్నారు. గులాబీరంగు కాయతొలుచు పురుగు పెట్టిన గుడ్లను పొదగనీయకుండా ఒక లీటర్ నీటికి 5మిమీల చొప్పున వేప నూనె కలుపుకుని పిచికారి చేయాలని అన్నారు. అలాగే ఒక లీటర్ నీటికి 2.5మీమీ క్లోరిపైపాస్, థయోడికార్బ్, ప్రొపెనోపాస్ మందులను వారంలో రెండు పర్యాయాలు పిచికారి చేసుకుని నివారించవచ్చునని అన్నారు. ఈమె వెంట ఏఈవోలు, ఎంపీఈవోలు ఉన్నారు.

'వినాయక ఉత్సవాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి'


ఉత్సవ అనుమతి కోసం దరఖాస్తు చేసుకుంటున్న దృశ్యం

ఆత్మకూరు: వినాయక ఉత్సవాన్ని ఆత్మకూరులోని ప్రజలందరూ ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్‌ఐ లోకేష్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం చౌడేశ్వరీదేవి కళ్యాణ మంటపంలో పట్టణంలోని అన్ని వినాయక మంటపాల నిర్వాహకులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మూడు రోజుల పాటు సాగే ఉత్సవంలో తొలి రోజు పూజా కార్యక్రమాలు, విద్యుత్‌అలంకరణ తదితర ఏర్పాట్ల లో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. 27న జరిగే నిమజ్జనానికి చిన్నపిల్లల్ని తీసుకురాకుండా, మద్యం సేవించి వాహనాల నడపకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అనంతరం మంటప నిర్వాహకుల నుంచి అనుమతి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో కళ్యాణ మంటపం అధ్యక్షుడు పసుపులేటి వెంకటేశ్వర్లు, ఉత్సవ సమితి గౌరవాధ్యక్షుడు జయ్యకృష్ణ, ధ్యక్షుడు చిట్యాల రమణారెడ్డి, కన్వీన ర్ బలరామ్‌నాయక్, కోశాధికారి వాసుదేవరెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్యం తదితరులు ఉన్నారు.

డంపింగ్ యార్డుల కోసం స్థల సేకరణ

కొత్తపల్లి: మండలంలోని పది గ్రామ పంచాయతీల్లో వ్యర్థ పదార్థాల ఎరువుల తయారీ కేంద్రానికి స్థల సేకరణ చేశామని ఈవోఆర్డీ విజయభాస్కర్‌రావు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పది పంచాయతీల్లో రెవెన్యూ అధికారులు సర్వే చేసి స్థలం గుర్తించినట్లు చెప్పారు. వీరాపురం, గోకవరం గ్రామా ల్లో రెవెన్యూ భూమి లేకపోవడంతో స్థల సేకరణ చేయలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం దుద్యాల, గుమ్మడాపురం, కొత్తపల్లి, నందికుంట గ్రామాల్లో వ్యర్థ పదార్థాల నిల్వ కోసం పనులను కూడా ప్రారంభించినట్లు చెప్పారు. ఈ నెల 27వ తేదిలోగా ఇంటింటి సర్వే చేసి ఇంటి యజమాని వివరాలు సేకరించి ఆన్‌లైన్లో నమో దు చేయాలని అన్నారు.

ఆత్మకూరురూరల్: మండల పరిధిలోని ఏడు గ్రామాల్లో డంప్‌యార్డుల కోసం స్థల సేకరణ చేపట్టినట్లు ఈవోఆర్డీ కవిత పేర్కొన్నారు. మంగళవారం ఆమె మండలంలోని కురుకుంద, కరివేన, కృష్ణాపురం, వడ్లరామాపురం, వెంకటాపురం, ముష్టేపల్లి గ్రామాల్లో ఇప్పటికే డంప్‌యార్డులను ఏర్పాటు చేసి వ్యర్థ పదార్థాలతో సంపద తయారీకి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో 1000 మందికి ఒక చెత్త సేకరణ కోసం ట్రైసైకిళ్లను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈమె ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

'సెప్టెంబరులో మండల మహిళా సమాఖ్య మార్పు'

పాములపాడు: వచ్చే నెలలో మండల మహిళా సమాఖ్య పాలకవర్గాన్ని మార్పు చేయనున్నట్లు వెలుగు ఏపీఎం మధుబాబు తెలిపారు. మంగళవారం వెలుగు కార్యాలయంలో మండల మహిళా సమాఖ్య సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఐదేళ్ల పాటు గ్రామైక్య సంఘాల్లో కొనసాగుతున్న వారిని తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఎన్నికల కోడ్ అనంతరం ఈ ప్రక్రియ ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీసీలు పాల్గొన్నారు.

'కుటుంబ నియంత్రణ లక్ష్యాన్ని పూర్తి చేయాలి'

ఆత్మకూరురూరల్: కుటుంబనియంత్రణ లక్ష్యాన్ని వందశాతం పూర్తి చేయాలని బైర్లూటి పీహెచ్‌సీ వైద్యాధికారి కృష్ణమూర్తి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని బైర్లూటి పీహెచ్‌సీ పరిధిలోని ఆరు అరోగ్య ఉప కేంద్రాల సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుటుంబ నియంత్రణ వైపు ప్రజలు మొగ్గు చూపేలా చర్యలు వహించాలని అన్నారు. గ్రామాల్లో ప్రజలకు కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించి జనాభాను తగ్గించేలా చూడాలని వైద్య సిబ్బంది సూచించారు. సమావేశంలో సీహెచ్‌వో బస్తిపాటి మౌలాలి, హెల్త్ ఎడ్యుకేటర్ ధనలక్ష్మీ, హెల్త్ సూపర్‌వైజర్ సర్వేశ్వరమ్మ తదితరులు ఉన్నారు.

బ్యాంకుల బంద్ విజయవంతం

ఆత్మకూరు: పలు డిమాండ్ల సాధన కోసం ఆంధ్రాబ్యాంక్, స్టేట్ బ్యాంక్‌ఇండియా బ్రాంచ్‌ల అధికారులు, సిబ్బంది మంగళవా రం చేపట్టిన బంద్ ఆత్మకూరు ప్రాంతంలో విజయవంతమైంది. బ్యాంకులను ప్రైవేటీకరణ చేయాలన్న ఆలోచనను విరమించుకోవాలని, బ్యాంకుల విలీనాన్ని రద్దు చేయాలని అన్నారు. మొండిబకాయిల వసూళ్లలో బ్యాంకు అధికారులపై వేధింపులు సరికాదని చెప్పారు. డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించాలని కోరారు.

'29న పెన్షనర్ల వార్షిక సమావేశం'

బనగానపల్లె: బనగానపల్లె యూనిట్ ప్రభుత్వ పెన్షనర్ల సంఘం కార్యాలయ నూతన భవనంలో 29వ తేదీ పెన్షనర్ల వార్షిక సమావేశం నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు సంజీవరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బనగానపల్లె మాజీ సర్పంచు, అరుణభారతి సంస్థ అధ్యక్షుడు బీసీ రాజారెడ్డి హాజరవుతున్నారని చెప్పారు. బనగానపల్లె, అవుకు మండలాల పెన్షనర్లు ఈ వేడుకకు తప్పక హాజరుకావాలని కోరారు. వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, పెన్షనర్ల సంఘం పురోభివృద్ధికి సేవలందిస్తున్న పెన్షనర్లకు బహుమతులు అందజేస్తామన్నారు.

నత్తనడకన పెద్దకొప్పెర్ల ఎత్తిపోతల పథకం


అసంపూర్తిగా ఉన్న జాక్వెల్ పనులు


నిరుపయోగంగా పైపులు

కోవెలకుంట్ల: మండలంలో ఏడేళ్ల క్రితం పెద్దకొప్పెర్ల గ్రామంలో 800 ఎకరాలు సాగులోకి తేవాలని కుందూనది ఒడ్డున ఎత్తిపోతల పథకాన్ని అప్పట్లో చిన్ననీటి పారుదల శాఖామంత్రి టీజీ వెంకటేష్, ఎంపీ ఎస్పీవైరెడ్డి, అప్పటి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రారంభించారు. ఏడాదిలోపే కాంట్రాక్టరు ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు గిట్టుబాటుకావని పనులు ఆపేశారు. జాక్వెల్ నిర్మాణం నత్తనడకన సాగుతోంది. పనులు ఏడేళ్ల నుంచి ఇప్పటికీ కొనసాగుతున్నాయి.

మండలంలోని లింగాలలో 250 ఎకరాలకు సాగునీరందించేందుకు రూ.4లక్షలతో, 290 ఎకరాలకు రూ.4లక్షలతో మరొకటి నిర్మించారు. జోళదరాశి ఫైలెట్ ప్రాజెక్టులో మారుతీనగర్ వద్ద 350 ఎకరాలు సాగుకు రూ.26లక్షలతో ఒకటి, మరో 320 ఎకరాలు సాగుకు రూ.28.45 లక్షలతో మరో పథకాన్ని నిర్మించారు. విద్యుత్‌బిల్లులు, నిర్వహణ లోపం వల్ల నాలుగు పథకాలు ఎత్తిపోయాయి. కనీసం మోటార్లు, పైపులు కూడా లేవు. వల్లంపాడు, కలుగొట్ల, భీమునిపాడు వద్ద నిర్మించిన పథకాలు మాత్రం పనిచేస్తున్నాయి. మూలన పడ్డ పథకాలను పునరుద్ధరించాలని, పెద్దకొప్పెర్ల ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలని రైతులు కోరుతున్నారు.

ఎత్తిపోతల పథకం పూర్తి చేసి సాగు నీరు అందించాలి



పెద్దకొప్పెర్ల ఎత్తిపోతల పథకం పూర్తి చేసి సాగునీరందించాలి. ఏడేళ్లయినా పూర్తి కాకపోవడంతో రైతులు నిరాశతో ఉన్నారు. మూలన పడ్డ పథకాలు పునరుద్ధరించాలి.

- చంద్రారెడ్డి, కలుగొట్ల

7వ రోజుకు చేరిన
గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మె


సమ్మె చేస్తున్న తపాలా ఉద్యోగులు

బేతంచెర్ల: గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మె 7వ రోజుకు చేరుకుంది. తమ డిమాండ్లు అంగీకరించేవరకు సమ్మె కొనసాగిస్తామని తపాలా ఉద్యోగుల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు తెలిపారు.సమ్మెలో సభ్యులు విజయకుమార్, ఖలీల్, రవి, శివరామయ్య, మదన కృష్ణారెడ్డి, లలిత, మల్లేశ్వరి, రంగమ్మ, గోపాల్ పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల మండలంలో..

కొలిమిగుండ్ల: జీడీఎస్ కమిటీ సిఫారుసులను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కొలిమిగుండ్ల పోస్టల్ సిబ్బంది పోస్టాఫీసు వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమను రెగ్యులర్ చేయకుండా ప్రభుత్వం వెట్టిచాకిరి చేయించుకుంటుందని ఆరోపించారు. జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగిస్తామని చెప్పారు.

కార్యక్రమంలో చౌడయ్య, చిదానంద, నారాయణ రెడ్డి, నాగరాజు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.


కొలిమిగుండ్లలో నిరసన వ్యక్తం చేస్తున్న పోస్టల్ సిబ్బంది

'ప్రసాద్ మరణం తీరని లోటు'


సమావేశంలో మాట్లాడుతున్న బాలీశ్వర రెడ్డి

బేతంచెర్ల: రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పీవీఆర్‌కే ప్రసాద్ మరణం తీరని లోటు అని బేతంచెర్ల మండల ధర్మప్రచారక్ బాలీశ్వర రెడ్డి పేర్కొన్నారు. అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు వ్యక్తిగత కార్యదర్శిగా, టీటీడీ ఈవోగా, సమరసత సేవా ఫౌండేషన్ మార్గదర్శకుడిగా ప్రసాద్ పనిచేశారని చెప్పారు. ఆయనకు మంగళవారం సంతాపం తెలిపిన వారిలో ఫౌండేషన్ మండల సలహా కమిటీ సభ్యులు శ్రీనివాసులు, నాగమోహన్, రవిశంకర్ నాయుడు, పుల్లారెడ్డి, గోవింద ఆచారి, నాయుడు, వెంకటరాముడు పాల్గొన్నారు.

'మట్టి విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ'

బనగానపల్లె: మట్టి వినాయకులను ఏర్పాటుచేసి పర్యావరణాన్ని పరిరక్షించాలని బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి కోరారు. మంగళవారం జిల్లా పర్యావరణ సమన్వయకర్త కుమార్‌బాబు ఆధ్వర్యంలో విద్యార్థులు ఉత్సాహంగా మట్టి వినాయక విగ్రహాలను తయారు చేశారు. ఈ సందర్భంగా కుమార్‌బాబు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా మట్టి గణనాథుల వల్ల నీరు కలుషితం కాదని చెప్పారు. జలచరాలు మృతి చెందవన్నారు. విగ్రహాల అలంకరణకు థర్మాకోల్, ప్లాస్టిక్ పువ్వులు, కవర్లు వాడరాదని, సహజసిద్ధ పత్రి, గరికె, పువ్వులు, పండ్లు వాడాలని కోరారు.

మట్టి విగ్రహాల పంపిణీ


విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఎస్ఐ

బేతంచెర్ల: పట్టణంలో మట్టి విగ్రహాలను సోమవారం ఎస్ఐ తిరుపాలు మంగళవారం పంపిణీ చేశారు.లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు బుగ్గన మహేశ్వర రెడ్డి, నరేంద్రనాథ్ రెడ్డి సహకారంతో సుమారు 200 మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఉపేంద్ర, వలిబాషా, మురళీకృష్ణ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మృతి

బేతంచెర్ల: మండల పరిధిలోని హెచ్ కొట్టాల గ్రామానికి చెందిన శ్రీధర్ (35) కర్నూలు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడని హెడ్ కానిస్టేబుల్ విజయభాస్కర్ తెలిపారు. శ్రీధర్ కడుపునొప్పిని భరించలేక మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబసభ్యులు మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వాస్పతికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడని హెడ్‌కానిస్టేబుల్ విజయభాస్కర్ తెలిపారు. కర్నూలు పోలీసుల సమాచారం మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

కోవెలకుంట్ల: పట్టణంలో చిరంజీవి 63వ పుట్టిన రోజు వేడుకలను చిరంజీవి అభిమానులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. కార్యక్రమంలో రఘు, హుస్సేని, యాకోబు, మోహన్‌బాబు, బాషా, వెంకటేష్, దస్తగిరి, షరీఫ్, వరప్రసాద్, రుశికేశవరెడ్డి పాల్గొన్నారు.

హరినాథ్ రెడ్డికి ఉత్తమ సేవా పురస్కారం


ఉత్తమ సేవా పురస్కారం అందుకుంటున్న హరినాథ్ రెడ్డి

బనగానపల్లె: ఆంధ్రప్రదేశ్ రంగస్థల సకల వృత్తి కళాకారుల సంక్షేమ సంఘం ఉత్తమ సేవా పురస్కారాన్ని కోడూరు హరినాథ్ రెడ్డికి మంగళవారం అందుకున్నారు. టీటీడీ, హిందూ ధర్మప్రచార పరిషత్, ఏపీ రాష్ట్ర సృజనాత్మకత, సాంస్కృతిక సమితి సౌజన్యంతో విద్యార్థులను సాంస్కృతిక రంగంలో తీర్చిదిద్దుతూ, ప్రోత్సహిస్తున్న హరినాథ్ రెడ్డికి ఏపీ రంగస్థల సకల వృత్తి కళాకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి మధుసూదన్ తిరుపతిలో ఈ అవార్డు అందించారు. హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ ఈ అవార్డు రావడం తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. ఈ సందర్భంగా హరినాథ్ రెడ్డిని నెహ్రూ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ హెచ్‌ఎం కమల్‌తేజారెడ్డి, డైరెక్టర్ రవితేజారెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

ఎన్‌క్యాష్‌మెంట్‌పై ఏపీటీఎఫ్ హర్షం

సంజామల: ప్రభుత్వం స్థానిక సంస్థల, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు అర్ధజీతపు సెలవులు, ఎన్‌క్యాష్‌మెంట్‌ను అనుమతిస్తూ ఉత్తర్వులను జారీ చేయడం హర్షించదగిన విషయమని ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి కె ఖాజాహుస్సేన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం స్థానిక సంస్థల, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు ప్రభుత్వం నిలుపుదల చేసిన అర్ధజీతపు సెలవు, ఎన్‌క్యాష్‌మెంట్ విధానాన్ని తిరిగి పునరుద్ధరిస్తామన్నారు. ఈ ఉత్తర్వుల ప్రకారం రిటైర్మెంట్ అనంతరం సరండర్ లీవ్, అర్ధజీతపు సెలవులు కలిపి 300 రోజులకు ఎన్‌క్యాష్ చేసుకోవచ్చునన్నారు. డెత్ ఎక్స్‌గ్రేషియాలో మార్పులు చేస్తూ ఉత్తర్వులు వెలువడినట్లు ఆయన తెలిపారు.

ప్రజల వద్దకే ఆర్టీసీ సేవలు



ఇళ్ల వద్దకు వెళ్లి ప్రజలకు వనిత కార్డులను అందచేస్తున్న ఆర్టీసీ సిబ్బంది

అవుకు: ఆర్టీసీ సంస్థను బలోపేతం చేసేందుకు ప్రజల వద్దకే వెళ్లి ఆర్టీసీ సేవలు అందిస్తున్నామని బనగానపల్లె డిపో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటన్న తెలిపారు. మంగళవారం పట్టణంలో ఇంటింటికి వెళ్లి ఆర్టీసీలో కల్పిస్తున్న సేవలపై అవగాహన కల్పిస్తూ ప్రభుత్వం ప్రకటించిన 10శాతం రాయితీపై 150 మందికి క్యాట్, వనిత కార్డులను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సమయాభావ పరిస్థితుల దృష్ట్యా ప్రజలు గతంలో తీసుకున్న కార్డులను రెన్యువల్ చేసుకోవడం, కొత్తగా కార్డులను తీసుకొనే వారి సంఖ్య తగ్గుముఖపట్టడం గుర్తించామన్నారు. దీంతో ప్రయాణికులు ప్రైవేటు వాహనాల వైపు మొగ్గు చూపకుండా ఉండేందుకు ఇంటింటికి వెళ్లి సేవలందిస్తున్నామన్నారు. వనిత కార్డు కుటుంబంలోని 5 మంది సభ్యులకు 10 శాతం రాయితీతో ఏడాది కాలానికి రూ.100కే ఇస్తున్నామన్నారు. క్యాట్‌కార్డు నూతనంగా తీసుకొనే వ్యక్తికి రూ.250, మరుసటి ఏడాది రెన్యూవల్ చేసుకుంటే రూ.150కే అందచేస్తున్నామన్నారు. ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించి సంస్థ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కండక్టర్లు మల్లికార్జున ఆచారి, రాముడు, మాజీ ట్రాఫిక్ గైడ్ ప్రసాద్ పాల్గొన్నారు.

సమయ పాలన పాటించాలి: ఎంఈవో



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో

కొలిమిగుండ్ల: ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఎంఈవో శ్రీధర్ రావు సూచించారు. మంగళవారం బెలుంఓబిగవరం పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల హాజరును పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో పిల్లల సంఖ్యను పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి రోజూ భోజనాన్ని రుచి చూసి రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో సీఆర్పీ రాజేష్, మద్దిలేటి పాల్గొన్నారు.

'చెరువులను అవుకు జలాలతో నింపాలి'



మానవతా ర్యాలీలో పాల్గొన్న సభ్యులు

కొలిమిగుండ్ల: కొలిమిగుండ్ల చెరువులను అవుకు రిజర్వాయరు జలాలతో నింపాలని మానవతా సేవా సంస్థ గౌరవ అధ్యక్షుడు ఎర్రబోతుల వెంకటరెడ్డి కోరారు. మంగళవారం కొలిమిగుండ్లలో మండల మానవతా సేవా సంస్థ ఆవిర్భావ దినోత్సవాన్ని సంస్థ సభ్యులు నిర్వహించారు. ఇందులో భాగంగా సంస్థ సభ్యులు, ఎస్ఎల్ఎన్ డిగ్రీ కళాశాల విద్యార్థులు తహసీల్దారు కార్యాలయం వద్ద నుంచి పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించి బస్టాండులో మానవహారం నిర్మించారు. కొలిమిగుండ్ల చెరువులకు అవుకు జలాలు మళ్లిస్తే, తాగు, సాగు నీటికి పరిష్కారం లభిస్తుందని ఎర్రబోతుల వెంకటరెడ్డి పేర్కొన్నారు. సంస్థ ద్వారా ఉచిత అంబులెన్స్, బాడీ ఫ్రీజర్, వాటర్ ట్యాంకర్, ప్రజలకు అందుబాటులో ఉంచామన్నారు. కార్యక్రమంలో మానవతా సేవా సంస్థ డైరెక్టర్లు డాక్టర్ చంద్రశేఖర్ నాయుడు, వైవీఎస్ నారాయణ రెడ్డి, గువ్వల వెంకటేశ్వర రెడ్డి, లక్ష్మయ్యశెట్టి, రామచంద్రారెడ్డి, నాగేశ్వర రెడ్డి, అధ్యక్షుడు శివయ్య, ఎస్‌పీ పెద్ది రెడ్డి, రాముడు పాల్గొన్నారు.

సరస్వతీ విద్యాలయాలు హిందూ సంప్రదాయాలకు నిలయాలు



జ్ఞాపికను అందచేస్తున్న తిమ్మారెడ్డి

బేతంచెర్ల: సరస్వతీ శిశుమందిర్ విద్యాలయాలు హిందూ సంప్రదాయాలకు నిలయాలు అని సరస్వతీ శిశుమందిర్ జిల్లా కార్యవర్గ సభ్యుడు తిమ్మారెడ్డి తెలిపారు. ప్రస్తుత సమాజంలో సంస్కారానికి నిలయాలుగా సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలు నిలిచాయని ఆయన తెలిపారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, డిజిటల్ ప్రొజెక్టర్ల ఏర్పాటును తిమ్మారెడ్డి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి బసిరెడ్డి పుల్లారెడ్డి, పాఠశాల అధ్యక్షుడు గౌరు హుస్సేన్ రెడ్డిలకు తిమ్మారెడ్డి జ్ఞాపికలను అందచేశారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ్ రెడ్డి, శ్రీనివాసులు, పుల్లయ్యశెట్టి, మోహన్ రావు, అశ్వర్థ నారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటకృష్ణయ్య పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్

ఏర్పాటు హామీపై హర్షం



విలేఖర్లతో మాట్లాడుతున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

బనగానపల్లె: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆర్యవైశ్యులకు ప్రత్యేకకార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించడం పట్ల మండల ఆర్యవైశ్యసంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక వాసవీ భవనంలో ఆర్యవైశ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి హామీ ఇవ్వడం హర్షణీయమన్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేసిన రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్, మంత్రి సిద్దా రాఘవరావు, ఆర్యవైశ్య హక్కులసాధన సమితి అధ్యక్షుడు భరత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్యవైశ్యుల్లో చాలా మంది పేదలు ఉన్నారని, రాష్ట్రంలో 10 శాతం ఆర్యవైశ్యులు ఉన్నారని, వారికి ప్రాముఖ్యత ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్పొరేషన్ ఏర్పాటు వలన విద్య, ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. సమావేశంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం శాశ్వత గౌరవాధ్యక్షుడు పీఎస్ఎస్ నారాయణ, పట్టణ అధ్యక్షుడు సత్యంశెట్టి, ఆర్యవైశ్య హక్కుల సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షుడు శీనయ్య, జిల్లా పొలిటికల్ అడ్వయిజరీ కమిటీ అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, సెక్రటరీ మధుసూదన్ గుప్త, ట్రెజరర్ శివచంద్రయ్య, భరతుడు, సుబ్బయ్య, జక్కా నాగరాజు, జిల్లా మహిళా మండలి అధ్యక్షురాలు నూకల వాసంతి, బనగానపల్లె మహిళా మండలి అధ్యక్షురాలు లలిత పాల్గొన్నారు.

పిల్లలకు ఎంఆర్ టీకాలు



మాట్లాడుతున్న అడిషినల్ డీఎంఅండ్ హెచ్‌వో డాక్టర్ దేవసాగర్

కొలిమిగుండ్ల: కొలిమిగుండ్ల మండలం తుమ్మలపెంటలోని రెండు పాఠశాలల్లో 756 మంది పిల్లలకు మంగళవారం మీజిల్స్ రుబెల్లా టీకాలు వేసినట్లు డాక్టర్ ముక్తార్ పాషా తెలిపారు. రామకృష్ణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో, ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు టీకాలు వేశామన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ చిన్నకంబయ్య, పీహెచ్ఎన్ సరోజమ్మ, మార్తమ్మ, ఆరోగ్య కార్యకర్తలు కొండయ్య, రామలక్ష్మి, దానమ్మ, మాధవి పాల్గొన్నారు.

కోవెలకుంట్ల మండలంలో..

కోవెలకుంట్ల: తట్టు, రుబెల్లా నివారణకు పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని అడిషినల్ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ దేవసాగర్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో డాక్టర్ బాబు ఆధ్వర్యంలో విద్యార్థినులకు వ్యాక్సిన్ వేశారు. మండలంలో ఇప్పటి వరకు ఎంత 420 మంది విద్యార్థులకు టీకాలు వేశారు.

పనుల పరిశీలన

బనగానపల్లె: మండలంలోని వెంకటాపురం- బత్తులూరుపాడు గ్రామాల మధ్య పంట కాలువలకు నీటిని విడుదల చేసే రెండు గేట్ల మరమ్మతు పనులను, ప్యాకేజీ పనులను ఎస్సార్బీసీ ఈఈ విశ్వనాథం తమ బృందంతో మంగళవారం పరిశీలించారు. గేట్ల లాకర్ల మరమ్మతులు, ప్యాకేజీ పనులు సుమారు రూ.60లక్షల వ్యయంతో జరుగుతున్నాయి.

రోగులకు బ్రెడ్ల పంపిణీ

సంజామల: మానవతా స్వచ్ఛంద సంస్థ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం సంజామల ఆరోగ్య కేంద్రంలో రోగులకు బ్రెడ్లను పంపిణీ చేశారు. సంస్థ అధ్యక్షుడు గని రమణారెడ్డి, స్థానిక టీడీపీ నాయకులు తోట వెంకటరామిరెడ్డి ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులకు బ్రెడ్లను అందచేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు మాట్లాడారు. మానవతా స్వచ్ఛంద సంస్థ మండలంలో ఏర్పాటు కావడం హర్షించదగిన విషయమన్నారు. సంస్థ ఆధ్వర్యంలో మండల ప్రజలకు ఉచిత సేవలను అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ గోపాల్, సంస్థ సభ్యులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

యంగ్‌ముడోలో విద్యార్థి ప్రతిభ

కోవెలకుంట్ల: పట్టణంలోని స్థానిక రోజా డీఈడీ కళాశాలలో రవికుమార్ అనే విద్యార్థి ప్రతిభ కనబర్చినట్లు కరస్పాండెంట్ శివశంకర్ రెడ్డి మంగళవారం తెలిపారు. ఈ నెల 13న నందికొట్కూరులోని రవీంద్రభారతి ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి యంగ్‌ముడో పోటీల్లో రవికుమార్ ప్రతిభ కనబర్చి బంగారు పతకం సాధించారన్నారు. రవికుమార్‌ను అధ్యాపక బృందం అభినందించారు.

'పొదుపు సంఘాలను పటిష్ఠం చేసుకోవాలి'

ప్యాపిలి: పొదుపు సంఘాలను పటిష్ఠం చేసుకోవాలని వెలుగు ఏరియా కో-ఆర్డినేటర్ తిమ్మప్ప అన్నారు. మంగళవారం స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో ఆయన పొదుపు మహిళలతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా తిమ్మప్ప మాట్లాడుతూ పొదుపు మహిళలు తీసుకున్న రుణాలను ఎప్పటికప్పుడు కట్టాలన్నారు. ఈ సమావేశంలో ఏపీఎం లక్ష్మమ్మ, సీసీ శేఖర్, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

డోన్ సినిమాలు

రాజా : జయ జానకినాయక
శ్రీరామ : నేనే రాజు నేనే మంత్రి
రాఘవేంద్ర: ఆనందోబ్రహ్మ
శ్రీనివాస : పిడా

గణేశ్ నిమజ్జనానికి నీళ్లు కరువు

- ఒట్టిపోయిన చెరువులు, బావులు
- ఆందోళనలో నిర్వాహకులు, భక్తులు


ఒట్టిపోయిన చెరువు

ప్యాపిలి: గణేశ్ నిమజ్జనానికి నీళ్లు కరువయ్యాయి. మండలంలోని చెరువులు, దిగుడు బావులు వర్షాలు లేక వెలవెలబోతున్నాయి. దీంతో వినాయక చవితి సందర్భంగా విగ్రహాలను ఎక్కడ నిమజ్జనం చేయాలో దిక్కుతోచక గణేశ్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, భక్తులు ఆందోళనకు గురవుతున్నారు. ఎలాగైనా వర్షాలు కురిసి చెరువులు నిండేలా కరుణించాలంటూ లంబోదరుడిని వారు వేడుకుంటున్నారు.

గ్రామగ్రామాన వినాయక చవితి వేడుకలు

పూర్వం పట్టణాల్లో మాత్రమే వినాయక చవితి వేడుకలను నిర్వహించేవారు. ఇప్పుడు ప్రతి గ్రామంలో కూడా ఈ వేడుకలను నిర్వహిస్తున్నారు. ఒక్కో గ్రామంలో రెండు, మూడు విగ్రహాలను కొలువుదీరుస్తున్నారు. వినాయక చవితి సమీపిస్తుండటంతో ఇప్పటికే ఏర్పాట్లలో భక్తులు నిమగ్నమయ్యారు. కమిటీలను ఏర్పాటు చేసుకొని ఈ ఏడాది ఉత్సవాలను ఎలా జరుపుకోవాలని ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు.

వెలవెలబోతున్న చెరువులు, బావులు

మండలంలోని ప్యాపిలి, వెంగళాంపల్లి, కలచట్ల, జలదుర్గం, చంద్రపల్లి, ఏనుగమర్రి, పెద్దపూదిళ్ల, ఊటకొండ తదితర గ్రామాల్లో ప్రధాన చెరువులున్నాయి. ఆయా చెరువుల్లో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేవారు. సంబంధిత గ్రామాల విగ్రహాలనే కాక దాదాపు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న విగ్రహాలను ఆయా చెరువుల్లో నిమజ్జనం చేసేవారు. అయితే ఈ ఏడాది ఆ పరిస్థితి లేదు. సరైన వర్షాలు పడకపోవడంతో చెరువుల్లోకి నీళ్లు రాలేదు. దీంతో ఈ ఏడాది వినాయక విగ్రహాలను ఎక్కడ నిమజ్జనం చేయాలో దిక్కుతోచక భక్తులు ఆందోళనకు గురవుతున్నారు.

ఎక్కడ నిమజ్జనం చేయాలో దిక్కుతోచడం లేదు



ఈ ఏడాది చెరువులకు నీళ్లు రాలేదు. మూడు, నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న చెరువులది కూడా అదే పరిస్థితి. దీంతో వినాయక విగ్రహాలను ఎక్కడ నిమజ్జనం చేయాలో దిక్కుతోచడం లేదు.

- ఎస్.నాగేశ్వరరావు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుడు, రాంపురం

ప్రభుత్వ రంగ బ్యాంకులను కాపాడుకుందాం

సమ్మెతో మూతపడిన బ్యాంకులు



సమ్మెతో మూతపడిన ఎస్‌బీఐ

డోన్: ప్రభుత్వ రంగ బ్యాంకులను కాపాడుకునేందుకు ఎలాంటి ఉద్యమాలకైనా వెనుకాడబోమని యునైటెడ్ ఫోరం బ్యాంక్ యూనియన్ డోన్ నాయకులు అన్నారు. మంగళవారం యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ ఇచ్చిన పిలుపు మేరకు పట్టణంలోని బ్యాంక్ అధికారులు, సిబ్బంది సమ్మె నిర్వహించారు. పట్టణంలోని బ్యాంకులను మూసివేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ యశోదకృష్ణారావు మాట్లాడుతూ బ్యాంకులను ప్రైవేటీకరణ చేసేందుకు కేంద్రం ప్రయత్నిస్తుందన్నారు. జీఎస్టీ పేరుతో బ్యాంకు చార్జీలను పెంచే ఆలోచనను విరమించుకోవాలని, కేంద్రం ప్రతిపాదించిన ఎఫ్ఆర్‌డీఐ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

ఘనంగా శ్రీకృష్ణుడి గ్రామోత్సవం

ప్యాపిలి: ప్యాపిలిలో మంగళవారం శ్రీకృష్ణుడి విగ్రహ గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. కృష్ణాష్టమి సందర్భంగా 10రోజులపాటు స్థానిక ఆర్టీసీ బస్టాండు ఎదురుగా శ్రీకృష్ణుడి విగ్రహానికి కొలువుతీర్చారు. త్రైతసిద్ధాంతరం ప్రబోధదస్వామి ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఆర్టీసీ బస్టాం డు నుంచి ప్రారంభమైన గ్రామోత్సవం వీధుల గుండా సాగింది. కార్యక్ర మంలో ఎంపీపీ సరస్వతి, మాజీ ఎంపీపీ టి.శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ రామ్మోహన్‌యాదవ్, ప్రబోదనంద స్వామి సేవా సమితి సభ్యులు కేశవులు, హరి, రమేష్, రామదాసు, సుధాకర్‌నాయుడులతో పాటు ఏనుగమర్రి, మెట్టుపల్లి, హుసేనాపురం, జలదుర్గం గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

తెల్లరేషన్ కార్డుదారులకే వనితా కార్డు: డీఎం

ప్యాపిలి: తెల్లరేషన్‌కార్డు కలిగిన పేదలకు మాత్రమే ఆర్టీసీ వనితా కార్డును అందజేస్తామని డోన్ ఆర్టీసీ డిపో మేనేజర్ భాస్కర్ అన్నారు. మంగళవారం ప్యాపిలి ఆర్టీసీ డిపో కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. ప్రయాణికులను ఆర్టీసీ పలు రాయితీలు ఇస్తుందన్నారు. కేవలం రూ.100కే వనితా కార్డు అందిస్తుందన్నారు. కుటుంబంలో 5మంది సభ్యులకు పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులలో 10శాతం రాయితీ కల్పిస్తుందన్నారు. రూ.లక్ష ప్రమాద బీమా కూడా కల్పిస్తామన్నారు. ఆర్టీసీ రాయితీలపై అవగాహన కల్పిస్తామన్నారు.

ఉపాధి బిల్లులు పంపిణీ చేయండి: ఎంపీడీవో

ప్యాపిలి: మండలంలో పెండింగ్‌లో ఉన్న ఉపాధి బిల్లులను పంపిణీ చేయాలని ఎంపీడీవో అమృతరాజ్ సూచించారు. మంగళవారం తన కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ బ్యాంక్ ఖాతాకు ఆధార్ అనుసంధానం చేస్తేనే బిల్లులు జమ అవుతాయన్నారు. జాబ్‌కార్డులు లేని కూలీలుంటే వారికి వెంటనే కార్డులు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఏపీడీ పద్మావతి, ఏపీవో షుకూర్ పాల్గొన్నారు.

పంట నష్టపరిహారం పంపిణీలో అక్రమాలను నిరూపిస్తాం

- వ్యవసాయ కార్యాలయం ముట్టడి
- జేడీఏ ఎదుట రైతుల ఆందోళన


జేడీఏ ఎదుట ఆందోళన చేస్తున్న రైతులు

డోన్(రూరల్): పంట నష్ట పరిహారం పంపిణీలో జరిగిన అక్రమాలను నిరూపిస్తామని సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి రంగనాయుడు అన్నారు. మంగళవారం వ్యవసాయ కార్యాలయంలో జరిగిన సమావేశానికి వ్యవసాయ శాఖ జేడీ ఉమామహేశ్వరమ్మ హాజరయ్యారు. విషయం తెలుసుకున్న రైతులు సీపీఐ ఆధ్వర్యంలో వ్యవసాయ కార్యాలయాన్ని ముట్టడించారు. వ్యవసాయ శాఖ జేడీ ఉమామేశ్వరమ్మతో వాగ్వాదానికి దిగారు. అనంతరం రంగనాయుడు మాట్లాడుతూ మండలంలోని ఎద్దుపెంట పంచాయతీలో పంపిణీ చేసిన పంట నష్ట పరిహారంలో అక్రమాలు చోటు చేసుకున్నాయన్నారు. అక్రమాలపై గ్రామాలకు వెళ్లి విచారణ చేస్తామని ఆమె హామీ ఇవ్వడంతో సమస్య సద్దుమణిగింది. కార్యక్రమంలో సీపీఐ, ప్రజా సంఘాల నాయకులు నక్కిశ్రీకాంత్, సుంకయ్య, మోటారాముడు, నారాయణ పాల్గొన్నారు.

'ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి'

డోన్(రూరల్): ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఉమామహేశ్వరమ్మ అన్నారు. మంగళవారం డోన్ పట్టణంలోని వ్యవసాయ కార్యాలయంలో గ్రామీణ వ్యవసాయ ఎంపీఈవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించే పంటలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. సేంద్రియ వ్యవసాయ పద్ధతుల వల్ల కలిగే లాభాల గురించి రైతులకు వివరించాలన్నారు. ఈ సమావేశంలో డోన్ వ్యవసాయ ఏడీ రామసుబ్బారెడ్డి, వ్యవసాయాధికారి బాలవర్ధిరాజు, వివిధ మండలాల వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

క్రైస్తవులపై దాడికి నిరసనగా శాంతి ర్యాలీ


అంబేద్కర్‌కు నివాళి అర్పిస్తున్న దృశ్యం

డోన్(రూరల్): క్రైస్తవులపై జరుగుతున్న దాడులకు నిరసనగా డోన్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు విజయభాస్కర్‌బాబు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం సాయి ఫంక్షన్ హాల్‌లో సంఘ కాపరుల సువార్తకుల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా అపోస్తలులు డాక్టర్ రంజిత్‌ఓఫర్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో పాస్టర్స్ ఫెలోషిప్ సంఘం సభ్యులు, క్రైస్తవులు పాల్గొన్నారు.

వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి: ఎస్ఐ

క్రిష్ణగిరి: వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసే వారు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ సోమ్లానాయక్ అన్నారు. మంగళవారం పోలీసుస్టేషన్‌లో ఆయన విలేఖరులతో మాట్లాడారు. వినాయక విగ్రహాలను 27వ తేదీ తప్పక నిమజ్జనం చేయాలన్నారు.

నంద్యాల ఉప ఎన్నిక పోలింగ్‌కు తరలిన అధికారులు

డోన్: నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గానికి బుధవారం జరుగుతున్న ఉప ఎన్నిక పోలింగ్ విధులకు డోన్‌లోని పలువురు అధికారులు తరలివెళ్లారు. డోన్ తహసీల్దార్ మునిక్రిష్ణయ్య, మైనర్ ఇరిగేషన్ ఏఈ నారాయణ ఎన్నిక పోలింగ్‌కు తరలివెళ్లారు. అదే విధంగా పట్టణ ఎస్ఐ శ్రీనివాసులు, రూరల్ ఎస్ఐ రామసుబ్బయ్య పోలీసు బందోబస్తు నిమిత్తం అక్కడకు వెళ్లారు. మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు పోలింగ్ విధులకు తరలివెళ్లారు.

26న కాశిరెడ్డినాయన ఆశ్రమంలో అన్నదానం

ప్యాపిలి: ప్యాపిలి కాశిరెడ్డినాయన ఆశ్రమంలో ఈనెల 26న అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మంగళవారం విలేఖరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. కాశిరెడ్డినాయనకు పూజలు నిర్వహిస్తే కోరుకున్న కోరికలు నెరవేతాయన్నారు. అందుకోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అక్రమ నియామకాలు రద్దు చేయాలి: ఏఐఎస్‌ఎఫ్


వీసీకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కర్నూలు(ఎడ్యుకేషన్): రాయలసీమ విశ్వవిద్యాలయంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్, రోస్టర్ పాటించకుండా నియమించిన 36 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలను హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం రద్దు చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) డిమాండ్ చేసింది. ఈ మేరకు యూనివర్సిటీలో వైస్ చాన్సలర్ వై.నరసింహులకు ఏఐఎస్ఎఫ్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.మహేంద్ర, ఏఐవైఎఫ్ సుబ్బరాయుడు, ఏఎస్ఏ రాఘవేంద్ర మాట్లాడుతూ జూన్ 29న నోటిఫికేషన్ విడుదల చేసి ఏవిధమైన రూల్ ఆఫ్ రిజర్వేషన్, రోస్టర్ పాటించలేదని అన్నారు. అర్హులైన వారికి పోస్టులు ఇవ్వకుండా అనర్హులకు పోస్టులు కేటాయించి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. అక్రమ నియామకాలు రద్దు చేయకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో యూనివర్సిటీ సహాయ కార్యదర్శి విష్ణు, ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, వెంకట్, వంశీ పాల్గొన్నారు.

మట్టి గణపతిని పూజించండి

● టీజీ భరత్ వినతి ● ఆలయాల్లో విగ్రహాల పంపిణీ


వినాయక ప్రతిమలు అందజేస్తున్న టీజీ భరత్

కర్నూలు(కార్పొరేషన్): పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ మట్టి విగ్రహాలను పూజించాలని టీజీవీ యూత్ అధ్యక్షుడు టీజీ భరత్ కోరారు. వినాయకచవితి పూజల కోసం మంగళవారం నగరంలోని రాంబొట్ల దేవాలయం, కాళికాంబ దేవాలయం, మేడంవారి సత్రం రామాలయం, టీజీవీ కళ్యాణ మండపం, గంగమ్మ ఆలయం ప్రాంతాల్లో టీజీ భరత్ ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి విగ్రహాలతో పండుగ జరుపుకోవడం వల్ల వాతావరణ కాలుష్యం తగ్గి ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ప్రజలు వర్షాలు సమృద్ధిగా కురవాలని వినాయకుని ప్రార్థించాలని సూచించారు. పదవులున్నా, లేకున్నా టీజీ కుటుంబం ప్రజలకు సేవలు అందిస్తుందన్నారు. నగరంలోని గంగమ్మ ఆలయం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆలయం వద్ద వృద్ధురాలికి వినాయక విగ్రహాన్ని భరత్ అందజేశారు. కార్యక్రమంలో టీజీవీ యూత్ నాయకులు తిరుపాల్‌బాబు, విఠల్‌శెట్టి, ప్రసాద్, శ్రీధర్, శేషన్న తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కర్నూలు(ఎడ్యుకేషన్): నగరంలోని ప్రభుత్వ టౌన్ మోడల్ జూనియర్ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.చెన్నయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు గణితం పోస్టులు, ఒక జువాలజీ పోస్టు ఖాళీగా ఉన్నాయన్నారు. పీజీలో 55 శాతం మార్కులు కలిగినవారు అర్హులన్నారు. ఈ నెల 26వ తేదీ సాయంత్రం 3 గంటలలోగా దరఖాస్తులను సమర్పించాలన్నారు. ఖాళీలు పూర్తిగా తాత్కాలిక పోస్టులని తెలిపారు. రెగ్యులర్‌గాని, కాంట్రాక్ట్, రీ డిప్లాయిడ్‌గానీ వచ్చినప్పుడు వెళ్లిపోవాల్సి ఉంటుందన్నారు. రిటైర్డ్ అధ్యాపకులకు ప్రాధాన్యం ఉంటుందని, వారు లేకుంటే ప్రెషర్స్‌కు అవకాశం ఇస్తామని తెలిపారు. గంటకు రూ.150 చొప్పున నెలకు రూ.10 వేలకు మించకుండా వేతనం చెల్లిస్తామని తెలిపారు.

బకాయి బిల్లులు ఇవ్వాలి: శ్రామిక మహిళ

కర్నూలు(రూరల్): మధ్యాహ్న భోజన కార్మికుల బకాయి బిల్లులను వెంటనే చెల్లించాలని శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ నిర్మల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేకే భవన్‌లో మంగళవారం సంఘం నాయకురాలు భారతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి మధ్యాహ్న భోజన నిర్వాహకులకు బిల్లులు ఇవ్వలేదన్నారు. ప్రతినెల బిల్లులు మొదటి వారంలో చెల్లించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ నగర అధ్యక్ష, కార్యదర్శులు టి.రాముడు, అంజిబాబు మాట్లాడుతూ మదరసా బిల్లులను కూడా వెంటనే ఇవ్వాలని కోరారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులపై వేధింపులు ఆపాలన్నారు. లేని పక్షంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో లీలావతి, విజయలక్ష్మి, అక్తర్ ఉన్నీసా పాల్గొన్నారు.

బాలికలకు భరోసా: కేవీ


చిన్నారులకు పథకం ధ్రువపత్రం అందజేత

కర్నూలు(న్యూసిటీ): పదేళ్ల లోపు బాలికలకు సుకన్య సమృద్ధి పథకంతో భరోసా ఉంటుందని కర్నూలు డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ కేవీ సుబ్బారావు తెలిపారు. కల్లూరు ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిప్యూటీ పోస్టుమాస్టర్ ఎద్దుల డేవిడ్ సహకారంతో కల్లూరులోని ముగ్గురు పేద బాలికలకు సుకన్య సమృద్ధి పథకాన్ని ప్రారంభించారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్‌కే బాషా ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున ముగ్గురికి రూ.3000 డిపాజిట్ చేశారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ బాలికలకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. ప్రస్తుతం డివిజన్ పరిధిలో సమృద్ధి పథకంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తపాలా సిబ్బంది లలిత, క్రిష్ణవేణి, మద్దిలేటి రెడ్డి, బాలికల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'ర్యాగింగ్ అనాగరికం'

కర్నూలు(ఎడ్యుకేషన్): ర్యాగింగ్ అనాగరిక చర్య అని, ప్రతి విద్యార్థి ర్యాగింగ్‌కి దూరంగా ఉండాలని రాయలసీమ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు అన్నారు. వర్సిటీలో మంగళవారం ర్యాగింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. జూనియర్స్‌తో సీనియర్లు సోదరభావంతో మెలగాలని సూచించారు. ర్యాగింగ్‌ను తరిమికొట్టాలని విద్యార్థులకు ఆయన పిలుపునిచ్చారు. ర్యాగింగ్ కొరల్లో చిక్కుకొని జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, ర్యాగింగ్ చట్టాలు కఠినంగా ఉంటాయని వివరించారు. ర్యాగింగ్ జరిగితే అధ్యాపకులు, విద్యార్థులు విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకుంటామన్నారు. క్యాంపస్‌లో యాంటి ర్యాగింగ్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ర్యాగింగ్ అడ్డుకునేందుకు ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు పలు సూచనలు చేశారు.

టీడీపీతోనే అర్చకుల సంక్షేమం

● బ్రాహ్మణ కార్పొరేషన్ జిల్లా కో ఆర్డినేటర్ సముద్రాల

కర్నూలు(సి.క్యాంప్): అర్చకుల సంక్షేమం కోసం పాటుపడుతున్న ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమేనని బ్రాహ్మణ కార్పొరేషన్ జిల్లా కోఆర్డినేటర్ సముద్రాల హనుమంత రావు అన్నారు. సంకల్‌బాగ్ శ్రీవెంకటేశ్వర దేవాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్చకుల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్తశుద్ధితో పాటు పడుతున్నారని అన్నారు. బ్రాహ్మణులలో కొందరు అపోహలు సృష్టిస్తూ అర్చకులలో చీలికలు తెచ్చేందుకు కుట్రలు పన్నుతున్నారని, వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు హెచ్‌కే రాజశేఖర్, హెచ్‌కే మనోహర్, సముద్రాల శ్రీధర్, దుర్గాప్రసాద్, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

సీ.క్యాంప్ రైతు బజార్

మంగళవారం ధరలు (కిలో.. రూ.)

టమోటా	30
వంకాయ	30-34
బెండ	12
పచ్చిమిర్చి	16-20
కాకర	16
బీర	12
క్యాలీఫ్లవర్	30
క్యారెట్	60
క్యాబేజీ	24
బీన్స్	56
దొండ	10
ఆలు	20
ఉల్లి	16-20
చౌలేకాయలు	16
సొరకాయ	10
బుడంకాయ	14
దోసకాయ	12
చిక్కుడు	34
బీట్‌రూట్	36
ముల్లంగి	18
సీమవంకాయ	30
మునగ(1)	3
నిమ్మ(1)	2
అల్లం	60
చామ	40
క్యాప్సికం	46
ఎర్రమిర్చి	42

- కర్నూలు(అగ్రికల్చర్)

ఘనంగా మహావీర జయంతి


విగ్రహమూర్తితో ఊరేగింపులో పాల్గొన్న జైనులు

కర్నూలు(న్యూసిటీ): జైనుల ఆరాధ్యదైవం మహావీరుని జయంతి వేడుకలు పాతనగరంలోని జైన మందిరంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మహావీరుని మాతృమూర్తి త్రిశాల మాత విగ్రహంతో పాతనగరంలో ఊరేగింపు నిర్వహించారు. జైనులు సంప్రదాయ దుస్తులతో పూజా కార్యక్రమాల్లో పాల్గొని నైవేద్యం సమర్పించారు. త్రిశాల మాత కన్న 14 కలల అనుసారంగా మందిరంలో పూజా కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో చేపట్టారు. రాత్రి జాగరణ చేస్తూ మహావీరుని గ్రంథ పఠనం చేశారు. ఈ కార్యక్రమంలో మందిర కమిటి నిర్వాహకులు జయంతి లాల్ జైన్, సుశీల్ కుమార్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

త్రివిక్రమరావు మృతికి సంతాపం

కర్నూలు(న్యూసిటీ): ఆర్‌ఎస్‌ఎస్ సీనియర్ ప్రచారకులు, వీహెచ్‌పీ పశ్చిమాంధ్ర ప్రాంత సంఘటన కార్యదర్శిగా సుదీర్ఘ కాలం బాధ్యతలు నిర్వహించిన అంగర త్రివిక్రమరావు మృతి పట్ల వీహెచ్‌పీ జిల్లా కార్యాధ్యక్షుడు కృష్ణన్న, నగర అధ్యక్షుడు అమరసింహారెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో సంతాపం తెలిపారు. కర్నూలు తో త్రివిక్రమరావుకు ప్రత్యేక అనుబంధం ఉందని, నగరంలోని కార్యకర్తలను ఉత్తేజపరచడంతో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఆయన క్రమశిక్షణను ప్రతి కార్యకర్త అలవర్చు కోవాలని సూచించారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా, నగర శాఖల తరఫున సంతాపం తెలిపారు.

ఎయిడ్స్, కుష్టుపై అవగాహన

కర్నూలు(ఎడ్యుకేషన్): బీ క్యాంప్ వొకేషనల్ జూనియర్ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఎయిడ్స్, కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించారు. విద్యార్థులు అంటువ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని కళాశాల ప్రిన్సిపాల్ గాంధీ సూచించారు. విద్యార్థి దశ నుంచే వ్యాధులపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఎయిడ్స్, లెప్రసీ డిపార్టుమెంట్ డిప్యూటీ ప్యారా మెడికల్ ఆఫీసర్లు చంద్రమౌళి, జీవీ ప్రకాష్ ఎయిడ్స్, కుష్టువ్యాధులు రావడానికి గల కారణాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ విజయశేఖర్, అధ్యాపకులు సురేష్ చంద్ర, మాధవరావు, రవీంద్రకుమార్ గౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు బస్సుల్లో ఖాళీ సీట్ల వివరాలు

రూటు	ఏ/సీ బస్సుల్లో		నాన్ ఏ/సీ బస్సుల్లో	
	పగలు	రాత్రి	పగలు	రాత్రి
హైదరాబాద్	106	36	250	168
బెంగళూరు	25	33	199	185
చెన్నై	0	52	67	31
విజయవాడ	0	00	248	157

రిజర్వేషన్ కోసం సెల్: 9959225826 (కర్నూలు రూరల్)

చైతన్య యాత్ర పోస్టర్ విడుదల


పోస్టర్లను విడుదల చేస్తున్న సమితి నాయకులు

కర్నూలు(రూరల్): సీపీఐ జిల్లా కార్యాలయంలో మంగళవారం అగ్రిగోల్డ్ బాధితుల చైతన్య యాత్ర పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర సమితి గౌరవాధ్యక్షుడు నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వచ్చేనెల 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాల్లో అగ్రిగోల్డ్ బాధితుల చైతన్య యాత్ర శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు నిర్వహిస్తామని తెలిపారు. కర్నూలులో వచ్చేనెల 11, 12, 13వ తేదీలలో జరుగుతుందన్నారు. ఈ యాత్రలో ఏజెంట్లు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎన్.రసూల్, రామాంజనేయులు పాల్గొన్నారు.

విజేతలు వీరే

- జాతీయ క్రీడా దినోత్సవ పోటీలు
- వాలీబాల్, ఖోఖో, హ్యాండ్ బాల్, షటిల్ పోటీల్లో క్రీడాకారుల సత్తా



హ్యాండ్ బాల్ వీజేతలతో అతిథులు

కర్నూలు(స్పోర్ట్స్): జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా కర్నూలు డీఎస్ఏ ఔట్‌డోర్ స్టేడియంలో మంగళవారం నిర్వహించిన వివిద క్రీడాంశాలలో విజేతలను జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి జగన్నాథ్‌రెడ్డి ప్రకటించారు.

వాలీబాల్ విజేత: రవీంద్ర పాఠశాల కర్నూలు విన్నర్ , జడ్పీహెచ్ఎస్ కుంకునూర్ (దేవనకొండ మండలం) రన్నర్, జడ్పీహెచ్ఎస్ శరీన్‌నగర్ కర్నూలు మూడో స్థానం సాధించారు

ఖో-ఖో విజేత: నెరవాడ కేశవరెడ్డి పాఠశాల విన్నర్, ఇండస్ పాఠశాల రన్నర్, ఆదర్శ రెసిడెన్షియల్ హెచ్ఎస్ జట్టు కర్నూలు తృతీయ స్థానం.

హ్యాండ్‌బాల్ విజేతలు: ప్రభుత్వ బాలుర పాఠశాల బి.క్యాంప్ విన్నర్, ఇండస్ పాఠశాల జట్టు రన్నర్, జోన్ ఒనేరో పాఠశాల తృతీయ స్థానం.

షటిల్ బాడ్మింటన్: సింగిల్ విజేత బాలుర విభాగంలో తనాయ్ విన్నర్, ఆసీఫ్ రన్నర్, బాలికల విభాగంలో ఫరీహా విన్నర్, హరిణి రన్నర్.

డబుల్ విభాగంలో: అభినవ్, తనాయ్ జంట విన్నర్, ఆఫీఫ్, ఆదిబ్ జంట రన్నర్, బాలికల విభాగంలో ఫరీహా, అమ్ము జంట విన్నర్ హరిని, మీహవ రన్నర్. విజేతలకు ఈ నెల 29న బహుమతులు అందజేస్తారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం..

విద్యార్థులకు క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు అన్నారు. గ్రామ శివారులోని మిలిటరీ కాలనీ జడ్పీ పాఠశాలలో సిల్వర్‌జూబ్లీ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్ల సహకారంతో విద్యార్థులకు మంగళవారం క్రీడాపోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. విద్యార్థులకు క్రీడావస్తువులను ఆయన విరాళం అందించారు. పాఠశాల పీఈటీ ఎంఎండీ బాషా, విద్యార్థులకు కబడ్డీ, ఫుట్‌బాల్, త్రోబాల్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో సిల్వర్ జూబ్లీ కళాశాల అధ్యాపకులు పార్వతి దేవి, లలిత కుమారి, పాఠశాల హెచ్ఎం విజయమ్మ, టీచర్లు కృష్ణుడు, చంద్రశేఖర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యులకు గుర్తింపు పై హర్షం



మాట్లాడుతున్న గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు

కర్నూలు(హాస్పిటల్): తమ సేవలను గుర్తిస్తూ చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై జిల్లా ఆర్ఎంపీ, పీఎంపీ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఓ హాస్పిటల్‌లో మంగళవారం వారు మాట్లాడుతూ 40 ఏళ్ల పోరాటం ఫలితంగా గుర్తింపు లభించిందని, ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, కోశాధికారి రఘునాథ్‌రెడ్డి నాయకులు ఈశ్వరయ్య, రామచంద్రుడు, ఆచారి, మల్లప్ప సమావేశంలో పాల్గొన్నారు.

'మట్టి వినాయకులనే పూజిద్దాం'

కర్నూలు(ఎడ్యుకేషన్): చిత్తారివీధిలోని కేశవరెడ్డి పాఠశాల విద్యార్థులు ఎకో ఫ్రెండ్లీ గణేష్ ప్రతిమలను తయారు చేశారు. మట్టి వినాయకులనే పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అనే నినాదంతో విద్యార్థులు మట్టి వినాయకుల ప్రతిమలను తయారు చేశారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల డైరెక్టర్ ఎన్.భరత్‌రెడ్డి మాట్లాడుతూ మట్టి విగ్రహాలను వాడడం వలన నీటి కాలుష్యం అరికట్టవచ్చని అన్నారు. మట్టి విగ్రహాల ప్రయోజనాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని ఎగ్జిక్యూటివ్ డీన్ మల్లికార్జుననాయుడు తెలిపారు.



మట్టి వినాయక ప్రతిమతో విద్యార్థులు

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

కర్నూలు(న్యూసిటీ): నగరంలో మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఆయన 62వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బంగారు పేటలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాముల కుమార్ మాదిగ మంగళవారం ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో అభిమానులు ఇమ్మానియేల్, కుమార్, అంజి, మైకేల్, జాన్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



వేడుకల్లో చిరు అభిమానులు

తనిష్క్‌లో రక్తదానం శిబిరం



రక్తదానం చేస్తున్న తనిష్క్ షోరూం సిబ్బంది

కర్నూలు(న్యూసిటీ): రోటరీ క్లబ్ ఆఫ్ కర్నూలు ఆధ్వర్యంలో నగరంలోని ఎస్వీ కాంప్లెక్స్‌లోని తనిష్క్ షోరూం సహకారంతో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. 123 మంది దాతలు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా షోరూం నిర్వాహకులు మల్లికార్జున మాట్లాడుతూ రక్తదానం చేసి ప్రాణాల్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి భారతీయునిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు రాజశేఖర్‌రావు, కార్యదర్శి నూకల కృష్ణమూర్తి, రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది

కర్నూలు(ఎడ్యుకేషన్): రామచంద్రనగర్‌లోని శ్రీసాయికృష్ణ డిగ్రీ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. గ్యాస్ సిలిండర్ నుంచి మంటలు వచ్చినప్పుడు ఆర్పే విధానాన్ని, పెట్రోల్ బంకుల్లో ప్రమాద నివారణ విధానాన్ని స్టేషన్ ఫైర్ ఆఫీసర్ బసిరెడ్డి ప్రయోగాత్మకంగా చూపించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రోసిరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియం తనిఖీ

కర్నూలు(స్పోర్ట్స్): నగరంలోని ఇండోర్ స్టేడియాన్ని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి జగన్నాథరెడ్డి మంగళవారం తనిఖీ చేశారు. షటిల్ కోచ్‌లను ఏర్పాటు చేయాలని శిక్షణ తీసుకుంటున్న క్రీడాకారుల తల్లిదండ్రులు డీఎస్‌డీవోను కోరారు. దీంతో త్వరలో కోచ్‌ల ఖాళీలను భర్తీ చేస్తామని ఆయన తెలిపారు. ఎన్ఐఎస్ శిక్షణ చేసిన క్రీడాకారులు కోచ్‌ల కొరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. గతంలో ఎంపీ టీజీ వెంకటేశ్ ఇద్దరు కోచ్‌లను సొంతంగా వేతనం చెల్లించి నియమించారని, వారి సేవలు వినియోగించుకోవచ్చని సూచించారు.



డీఎస్‌డీవోతో క్రీడాకారుల తల్లిదండ్రులు

27న నృత్యరూపక పోటీలు

కర్నూలు(న్యూసిటీ): యువతకు సామాజిక సమస్యలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ నెల 27న నృత్యరూపక పోటీలను నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, కర్నూలు ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. 17వ సాంస్కృతిక మేళాలో భాగంగా ఎస్వీ సుబ్బారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రిష్ణానగర్ రైల్వేగేట్ పక్కనే ఉన్న శ్రీలక్ష్మి ఫంక్షన్ హాలులో ఉదయం 9 గంటల నుంచి పోటీలు మొదలౌతాయని ఆయన తెలిపారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, వరకట్న నిషేధం, పర్యావరణ పరిరక్షణ, ధూమపానం, మద్యపానం, వాతావరణ కాలుష్యం, అంటరానితనం తదితర అంశాలపై దృశ్య రూపక నృత్య పోటీలు సబ్ జూనియర్, జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో నిర్వహిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఆసక్తిగల వారు శ్రీరామ థియేటర్ పక్కన ఉన్న నైస్ కంప్యూటర్స్ కార్యాలయలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని, వివరాలకు 9396861308కు సంప్రదించాలని కోరారు.



బయోమెట్రిక్‌పై అవగాహన కల్పిస్తున్న టెక్నికల్ అసిస్టెంట్

బయోమెట్రిక్ హాజరుపై అవగాహన

కర్నూలు(ఎడ్యుకేషన్): బీసీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల బయోమెట్రిక్ హాజరును వందశాతం నమోదు చేయాలని జిల్లా బీసీ సంక్షేమ అధికారి సంజీవరాజు సూచించారు. బీసీ స్టడీ సెంటర్‌లో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్‌కు బయోమెట్రిక్ ఆపరేటింగ్ సిస్టమ్స్‌పై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు నుంచి బయోమెట్రిక్ ద్వారా మాత్రమే డైట్ బిల్లులు చెల్లిస్తారని అన్నారు. పాత విధానంలో మెస్ బిల్లులకు స్వస్తి పలకాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యూవో రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు పాలెగార్ సత్యనారాయణరాజు, కార్యదర్శి శివుడు, కార్యాలయ సూపరింటెండెంట్ గోవర్ధన్ , సహాయ సంక్షేమ అధికారులు, డబ్ల్యూహెచ్‌వోలు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక



నూతనంగా ఏర్పాటైన శ్రీ వైష్ణవ బ్రాహ్మణ ద్రవిడ సంఘం

కర్నూలు(న్యూసిటీ): తెలుగు రాష్ట్రాల శ్రీ వైష్ణవ బ్రాహ్మణ ద్రవిడ సంఘం నూతన కార్యవర్గాన్ని గౌరవాధ్యక్షుడు వేదాంత రంగనాథ ఆచార్యుల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. నగరంలోని కొత్తబస్టాండు వద్ద ఓ లాడ్జిలో మంగళవారం నూతన కార్యవర్గం ఏర్పాటు జరిగింది. అధ్యక్షుడుగా ఆసూరి సునీల్‌కుమార్, గౌరవఉపాధ్యక్షుడు నందిపాటి నరసింహయ్య, ఉపాధ్యక్షుడు నరేంద్ర, ప్రధాన కార్యదర్శి టి.అశోక్ కుమార్, కోశాధికారి సూర్యనారాయణ,డైరెక్టర్ వేణుగోపాల్ ఆచార్యులు, గౌరవ సలహదారులు వేదాంతం కేవి.రంగస్వామి, సౌందర్యరాజన్, మదన్‌మోహన్‌ఆచార్యులుతో పాటు 6మంది కార్యవర్గసభ్యులను ఎన్నుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మొట్టమొదటి సారిగి సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అధ్యక్షుడు సునీల్‌కుమార్ పేర్కొన్నారు.

ఏడో రోజుకి చేరిన నిరవధిక సమ్మె



పోస్టాఫీసు వద్ద సమ్మెలో పాల్గొన్న గ్రామీణ తపాలా ఉద్యోగులు

కర్నూలు(న్యూసిటీ): సమస్యల పరిష్కారం కోసం గ్రామీణ తపాలా ఉద్యోగుల చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారానికి ఏడో రోజుకి చేరింది. నగరంలోని ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట సమ్మెనుద్దేశించి డివిజన్ కార్యదర్శి లక్ష్మీకాంత్ మాట్లాడారు. తపాలా ఉద్యోగుల్లో 30 శాతం వహిళలు ఉన్నారని, వారికి స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు ఈ శాఖలో ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ డిమాండ్లను పరష్కరించుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.తాండ్రపాడు పోస్టుమాస్టర్ ఎన్.శేఖర్‌బాబు, మహిళా ఉద్యోగుల కన్వీనర్ పి.రాధారుక్మిణి, ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రక్షాళన

● పెద్దాసుపత్రిలో 47 మందికి స్థాన చలనం

● త్వరలో వైద్య ఆరోగ్యశాఖలో కూడా..



కర్నూలు(హాస్పిటల్): జిల్లా సర్వజన ప్రభుత్వ వైద్యశాలలో ఏళ్ల తరబడి ఒకే సీటులో తిష్టవేసిన కార్యాలయ ఉద్యోగులకు స్థానచలనం కలిగింది. యూనియన్ అండతో కొందరు ఉద్యోగులు ఆసుపత్రిలో చక్రం తిప్పుతున్నారు. సంఘ నాయకులమంటూ పది పదిహేనేళ్ల ఆదాయాన్ని కురిపిస్తున్న సీట్లలో పాతుకుపోయారు. బదిలీల సమయంలో గుర్తింపు పొందిన సంఘాల లెటర్‌ప్యాడ్‌లతో కొందరు ఉద్యోగులు ఒకే సీట్లలో సాగుతున్నారు. ఈ పరిస్థితి పసిగట్టిన జిల్లా ఉన్నతాధికారిగా సమూల ప్రక్షాళన చేయాలని ఆదేశించారు. మొదట ట్రెజరీ, తరువాత ప్రభుత్వాసుపత్రిలో ప్రక్షాళన చర్యలు మొదలు కాగా.. జాబితాలో తరువాత జిల్లా వైద్య ఆరోగ్య శాఖదే అని తెలిసింది.

కదిలిన సీట్లు..

ఇటీవల ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ పి.చంద్రశేఖర్ గత వారం క్రితం ఆఫీసులోని సెక్షన్ల సీట్లలను మార్చారు. పరిపాలన సౌలభ్యం కోసం ఈ మార్పులు చేశారు. ఏకంగా 47 మందిని సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్లను కదిలించారు. సూపరింటెండెంట్ నిర్ణయంపై వైద్య ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఏళ్ల తరబడి పాతుకుపోయినవారిని కదల్చడం సాహసమే అని కొందరు ఉద్యోగులు పేర్కొంటున్నారు. దీర్ఘకాలికంగా ఒకే సీటును అతిపెట్టుకోవడం వల్ల అవినీతికి ఆస్కారం ఎక్కువ అని, అవినీతి రహిత పాలన కోసం సూపరింటెండెంట్ చేపట్టిన చర్యలను వైద్య ఉద్యోగుల సంఘాలు సమర్థిస్తున్నాయి. బాధ్యతలు చేపట్టిన వెంటనే సూపరింటెండెంట్ ప్రక్షాళన దిశగా అడుగులేస్తున్నారు. విధులకు హాజరు కాని ఉద్యోగులపట్ల కఠినంగా వ్యవరిస్తున్నారు.

తర్వాత వైద్యశాఖదే..

కర్నూలు పెద్దాసుపత్రిలో సీట్ల మార్పిడి తర్వాత జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో కూడా సీట్ల మార్పిడి చేపట్టాలని ఉన్నతాధికారులు ఆదేశించినట్లు సమాచారం. ఏళ్ల తరబడి ఒకే సీటులో పని చేస్తున్న ఆందరి స్థానాలను మార్చాలని ఆదేశించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఏడుగురు సీనియర్ అసిస్టెంట్లు, నలుగురు జూనియర్ అసస్టెంట్లు, సిబ్బంది పని చేస్తున్నారు. కార్యాలయంలో పాతుకుపోయిన కొందరు ఉద్యోగులు అక్రమ వసూలు చేస్తున్నట్లు ఎప్పటి నుంచో ఫిర్యాదులు ఉన్నాయి. వీరి సీట్లను సమూలంగా మార్చాల్సిన అవసరం ఉంది.

పరిపాలన సౌలభ్యం కోసమే..

పరిపాలన సౌలభ్యం కోసం కార్యాలయంలో పాతుకుపోయిన ఉద్యోగుల సీట్లను మార్చాం. రోగులకు నాణ్యమైన సేవలందించేందుకు, పారదర్శకంగా ఉండేందుకు మార్పులు చేశాం.

- డాక్టర్ పి.చంద్రశేఖర్, సూపరింటెండెంట్

మూడు నెలల గడువు కోరిన ఉద్యోగులు

ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పరిపాలన విభాగంలో సీట్ల మార్పిడిపై ఉద్యోగుల ఆందోళన మొదలైంది. ఉన్నఫలంగా సీట్లను మార్చడంపై ఉద్యోగులు బుధవారం సూపరిటెండెంట్ చంద్రశేఖర్‌ను కలిశారు. సీట్ల మార్పిడి వల్ల ఇబ్బందులను ఆయనకు వివరించారు. దీంతో మూడు నెలల్లో పనులు పూర్తి చేసి జనవరి నుంచి కొత్త సీట్లలో పని చేయాలని ఆదేశించారు.

'దూషించడం తగదు'

కర్నూలు(రాజ్‌విహార్): వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీని దూషించడం తగదని కాంగ్రెస్ నగర అధ్యక్షుడు సర్దార్ బుచ్చిబాబు, నాయకుడు ఆకెపోగు వెంకటస్వామి అన్నారు. జిల్లా కాంగ్రెస్ కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో మంగళవారం వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నుంచి టీడీపీకి, టీడీపీ నుంచి వైసీపీకి.. ఊసరవెల్లిలా పార్టీలు మార్చిన శిల్పాకు కాంగ్రెస్‌ను వేలెత్తి చూపే అర్హత లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఒక సిద్ధాంతం ఉందన్నారు. జగన్ ఇచ్చే డబ్బులకు ఆశపడి ఆడిన రాజీనామా డ్రామాలు ప్రజలకు తెలుసన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు గోపాల్‌రెడ్డి, అశోక్‌రత్నం, పెద్దరెడ్డి పాల్గొన్నారు.

అశ్లీల వెబ్‌సైట్లను నిషేధించాలి: ఏఐఎంఎస్‌ఎస్

కర్నూలు(న్యూసిటీ): రాష్ట్రంలో మద్యం, మాదక ద్రవ్యాలు అశ్లీల సినిమాలకు సంబంధించిన వెబ్‌సైట్లను నిషేధించాలని అఖిల భారత మహిళా సాంస్కృతిక సంఘం (ఏఐఎంఎస్‌ఎస్) జిల్లా కన్వీనర్ తేజోవతి డిమాండ్ చేశారు. పసిపిల్లలు, యువతులు, వివాహితులు, వృద్ధులపై జరుగుతున్న అత్యాచారాలకు వ్యతిరేకంగా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం బిర్లాగేట్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తేజోవతి మాట్లాడుతూ 70 సంవత్సరాల స్వతంత్ర్య భారతదేశంలో మహిళలపై విచక్షణ లేకుండా అత్యాచారాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలను చూసే సామాజిక దృక్పథంలో మార్పురావాలని ఆమె పిలుపునిచ్చారు. మద్యం, మదకద్రవ్యాలను నిషేధించి ముఖ్యంగా ఇంటర్‌నెట్‌లో ఉన్న పోర్న్‌వెబ్‌సైట్స్‌ను తొలగించి మహిళలకు రక్షణ కల్పించాలని భాద్యత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. మహిళలు చైతన్యవంతులై ఇలాంటి వాటికి వ్యతిరేకంగా పోరాటాలు సాగించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సత్యవతి, రాధ, అరుణ, భార్గవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న ఏఐఎంఎస్‌ఎస్ సభ్యులు

శిథిలమార్గం

● గుంతలుపడిన సుంకేసుల రహదారి

● ఏళ్ల తరబడి పట్టించుకోని వైనం

కర్నూలు(రాజ్‌విహార్): రెండు నియోజకవర్గాలను, తెలంగాణను కలిపే రహదారి ధ్వంసమైంది. నిత్యం వందలాది వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే సుంకేసుల రహదారి ప్రమాదకరంగా మారింది. కర్నూలు నుంచి మునగాలపాడు మీదుగా సుంకేసుల వరకు వెళ్లే దారి పూర్తి అధ్వానంగా తయారైనా అధికారులు పట్టించుకోవడం లేదు. సుంకేలసుల నుండి కోడుమూరు, గూడూరు, ఎమ్మిగనూరు, ఆదోని, నందవరం, మంత్రాలయం ప్రాంతాలతో పాటు అటు తెలంగాణ రాష్ట్రంలోని ప్రాంతాలకు ఈ రహదారిపై రాకపోకలు సాగిస్తుంటారు.

భారీ వాహనాలతో గుంతలు

సుంకేసుల పైభాగంలో ఉన్న ఈర్లదిన్నె గ్రామం వద్ద తుంగభద్ర నదిలో ఇసుక తవ్వుకునేందుకు ప్రభుత్వం ఇసుక రీచ్‌కు అనుమతి ఇచ్చింది. దీంతో భారీ వాహనాలు టిప్పర్లు, లారీలు, ట్రాక్టర్ల ద్వారా ఇసుకను చేరవేస్తున్నారు. దీంతో రహదారి దెబ్బతిని గుంతలు పడ్డాయి.

ఏళ్లు గడుస్తున్నా విడుదలకాని నిధులు

గతంలో ఆర్ అండ్ బీ అధికారులు 2003-2004లో (0/0 నుంచి 24/6) మున్సిపల్ కార్పొరేషన్ నుంచి సుంకేసుల డ్యాం వరకు రూ. 11 కోట్లతో రహదారిని నిర్మించారు. తర్వాత 2008లో 4/02 నుంచి 10/2 వరకు మునగాలపాడు నుంచి నిడ్జూరు వరకు దెబ్బతిన్న రోడ్డును పునరుద్దరించారు. తిరిగి 2013లో 21/0 నుంచి 22/0 వరకు నిడ్జూరు, సింగవరం మధ్య ఒక కిలోమీటరు రోడ్డును బాగు చేశారు.



ఇలా ఉంటే.. ప్రయాణం ఎలా..?

సాధారణంగా రహదారిపై తిరిగే వాహనాల టన్నేజీని బట్టి అంచనాలతో రహదారిని ఏర్పాటు చేస్తారు. రహదారి మన్నిక కనీసం ఐదేళ్లు ఉంటుంది. ఆ తర్వాత పునర్నిర్మించాల్సిందే. అయితే ఏళ్లు గడుస్తున్నా రహదారి నిర్మాణానికి ప్రభుత్వం పైసా కూడా విదల్చలేదు. అంచనాలతో కూడిన నివేదికలు ఆర్ అండ్ బీ అధికారులు ప్రభుత్వానికి పంపుతున్న నివేధికలు బుట్టదాఖలయ్యాయి.

ఇబ్బందుల్లో ప్రయాణికులు

సుంకేసుల డ్యాంను చూసేందుకు ఇతర రాష్ట్రాల నుంచి ప్రయాణికులు వస్తుంటారు. దారి పొడవునా గుంతలు పడ్డాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి పూట ప్రయాణం చేస్తే ప్రమాదాలు జరుగుతాయని భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రతిపాదనలు పంపాం..



కర్నూలు - సుంకేసుల రహదారిని పూర్తిస్థాయిలో నిర్మించి 10 ఏళ్లకు పైబడింది. గతంలో రూ.25 కోట్లతో రోడ్డు విస్తరణ, నిర్మాణానికి ప్రభుత్వానికి నివేదిక పంపాం. ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చింది. కానీ జీవో జారీ చేయలేదు. తిరిగి రూ. 12.50 కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు పంపాం. అనుమతి వస్తే నిర్మిస్తాం.

- జయరామిరెడ్డి, ఈఈ, ఆర్ అండ్ బీ

ఉపాధి పనుల పరిశీలన

కోడుమూరు(రూరల్): మండలంలోని వివిధ గ్రామాల్లో జరిగిన ఉపాధి పనులను జిల్లా క్వాలిటీ కంట్రోల్ అధికారులు మంగళవారం పరిశీలించారు. సీనియర్ క్వాలిటీ కంట్రోల్ అధికారి గంగాధర్ నేతృత్వంలో ముడుమలగుర్తి, పులకుర్తి గ్రామాల్లో ఫారంపాండ్లు, లద్దగిరిలో చెరువు పూడికతీత, అనుగొండలో చెక్‌డ్యాం మేజర్ కెనాల్ పూడికతీత పనులను, కోడుమూరులో సాలిడ్ వేస్ట్ మేనేజర్‌మెంట్ నిర్మాణాన్ని పరిశీలించి నాణ్యతను తనిఖీ చేశారు. ఆయన వెంట జూనియర్ క్వాలిటీ కంట్రోల్ అధికారి శివారెడ్డి, ఏపీవో మోదిన్‌సాహెబ్, ఈసీ రాగిని, టెక్నికల్ అసిస్టెంట్ రజిత ఉన్నారు.

ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి నిర్మాణం లక్ష్యం

ఎంపీడీవో అన్వరాబేగం

కల్లూరు: ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీవో అన్వరాబేగం తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని కే.మార్కాపురం గ్రామాన్ని ఆమె సందర్శించి బహిరంగ మలవిసర్జన రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామస్థులకు అవగాహన కల్పించారు. గ్రామంలో 243 మరుగుదొడ్లు అవసరమని ఇంటింటి సర్వే ద్వారా నిర్ధారించినట్లు తెలిపారు. అక్టోబర్ 2వ తేదీలోగా లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆమె కార్యదర్శి, సర్పంచ్‌కు సూచించారు. అనంతరం కే.మార్కాపురం గ్రామంలో డంప్ యార్డుకు అవసరమైన స్థలాన్ని ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో కల్లూరు మండల టీడీపీ అధ్యక్షుడు రామాంజనేయులు, సర్పంచ్, కార్యదర్శి పాల్గొన్నారు.



డంప్ యార్డు స్థలాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో అన్వరాబేగం

'జాతీయ బ్యాంకుల ప్రైవేటీకరణను ఆపాలి'

ఓర్వకల్లు: కేంద్ర ప్రభుత్వం జాతీయ బ్యాంక్‌ల ప్రైవేటీకరణను వెంటనే ఆపాలని ఓర్వకల్లు సిండికేట్ బ్యాంకు ఉద్యోగులు డిమాండ్ చేశారు. మంగళవారం ఈ సందర్భంగా బ్యాంకులు బంద్ నిర్వహించారు. బ్యాంకు ఉద్యోగుల సమ్మెలో భాగంగా సిబ్బంది మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా బ్యాంకుల్లో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీచేయాలని, బ్యాంకు అప్పుల ఎగవేతదారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. బ్యాంకు సమ్మె వల్ల ఖాతాదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.



మూతపడిన సిండికేట్ బ్యాంకు

'పండ్లతోటల పెంపకాన్ని సద్వినియోగం చేసుకోవాలి'

గూడూరు: పండ్లతోటల పెంపకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం శ్రీనివాసగౌడ్ కోరారు. మంగళవారం గూడూరులోని వెలుగు కార్యాలయంలో పండ్లతోటల పెంపకంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరు మండలంలో పండ్లతోటలపెంపకానికి 150 ఎకరాలు ప్రతిపాదనలు పంపగా 114 ఎకరాలకు మంజూరైందన్నారు. ప్రస్తుతం 88 ఎకరాల్లో మామిడి, జామ, నిమ్మ సపోట మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. కార్యక్రమంలో ఏరియా కో-ఆర్డినేటర్ చంద్రశేఖర్, వెలుగు సీసీలు శకుంతల, వసుంధర, లక్ష్మీ పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న శ్రీనివాసగౌడ్

'భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు తథ్యం'

ఓర్వకల్లు: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి, మండల కన్వీనర్ గోవిందరెడ్డి అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నంద్యాలలో చేసిన అభివృద్ధి పనులే భూమా బ్రహ్మానందరెడ్డిని గెలిపిస్తాయని అన్నారు. విలేఖరుల సమావేశంలో నాయకులు కాంతయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గోవిందరెడ్డి, మోహన్‌రెడ్డి

'వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి'

ఓర్వకల్లు: వైద్య శిబిరాలను గ్రామీణులు సద్వినియోగం చేసుకోవాలని కర్నూలులోని మైక్యూర్ ఆసుపత్రి వైద్యుడు శ్రీకాంత్ కోరారు. మండల పరిధిలోని ఎన్.కొంతలపాడు గ్రామంలో మంగళవారం మైక్యూర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. సుమారు 100 మందికి బీపీ, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ తమ వైద్యశాలలో ఎన్టీఆర్‌వైద్యసేవలు, హెల్త్‌స్కీమ్ వంటి సౌకర్యాలు ఉన్నాయన్నారు. గుండె సంబంధిత పరీక్షలు, ఆపరేషన్ కూడా చేస్తారని తెలిపారు. వచ్చేనెల ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, వారి కుటుంబ సభ్యులకు కన్సొలేషన్ పరీక్షలపై 50 శాతం తగ్గింపు ఉందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు



కోడుమూరులో పిల్లలకు పండ్లు పంపిణీ చేస్తున్న అభిమానులు

కోడుమూరు(రూరల్): మెగా స్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించా రు. పట్టణంలోని నబీ థియేటర్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ ఎద్దుల మ హేశ్వరరెడ్డి హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం కొండపేట ప్రాథమిక పాఠశాలలో వి ద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రఫీక్‌బాషా, షేక్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, చిరు అభిమానులు పాల్గొన్నారు.

గూడూరు: మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం గూడూరు పట్టణంలోని చిరు అభిమాన సంఘం నాయకులు రవిప్రతాప్, తులసీకృష్ణ ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేసి విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.



గూడూరులో చిరంజీవి జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న అభిమానులు

ఉపాధి బిల్లుల కోసం వ్యకాసం దీక్షలు

కల్లూరు: ఉపాధి పెండింగ్ బిల్లుల కోసం ఈనెల 29 నుంచి సెప్టెంబర్ 1 వరకు అన్ని మండల కేంద్రాల్లో రిలేదీక్షలు చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం కల్లూరు సూర్యనారాయణ భవన్‌లో నాగన్న అధ్యక్షతన నిర్వహించిన పాణ్యం డివిజన్ కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని విమర్శించారు. వెంటనే ఉపాధి పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని 200 రోజులు పనిదినాలు, రూ. 300 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

గ్రామ సభలు

సి.బెళగల్: చుక్కల భూములపై గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ అన్వర్‌హుసేన్ తెలిపారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని కొత్తకోట, బ్రాహ్మణదొడ్డి, సి.బెళగల్, బురాన్‌దొడ్డి, కంబందహాల్ గ్రామాల్లోని చుక్కల భూములపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

'ఫారంపాండ్లు తవ్వుకునేందుకు ముందుకు రావాలి'

సి.బెళగల్: రైతులు తమ పొలాల్లో ఫారంపాండ్లు తవ్వుకునేందుకు ముందుకురావాలని అడిషనల్ ఏపీడీ బ్రహ్మానందరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో టెక్నికల్ అసిస్టెంట్లు, ఈసీలు, ఎంపీడీవోల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 12 గ్రామ పంచాయతీల్లో ఫారంపాండ్లపై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన ఫారంపాండ్‌లను సర్వేనెంబర్లు, పట్టాదారు పాసుపుస్తకాలు, రైతుల ఆధార్ నెంబర్లతో ఆన్‌లైన్ చేయాలన్నారు. సమావేశంలో ఈసీ మల్లికార్జునగౌడ్, టెక్నికల్ అసిస్టెంట్లు కిశోర్‌కుమార్, రామశంకర్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న అడిషనల్ ఏపీడీ

'కౌలు రైతులకు రుణ సౌకర్యం కల్పించాలి'

సి.బెళగల్: కౌలు రైతులకు రుణ సౌకర్యం కల్పించేందుకు డిప్యూటీ తహసీల్దార్ రైతులతో అవగాహన సదస్సు నిర్వహించారు. మండల పరిధిలోని బ్రాహ్మణదొడ్డి, బురాన్‌దొడ్డి, పోలకల్, సి.బెళగల్ గ్రామాల్లో నిదాదాపు 130 మంది కౌలు రైతు లకు రుణ అర్హత కార్డులు అందజేశామన్నారు. ఆయా గ్రామాల పరిధిలోని బ్యాంకు మేనేజర్లను సంప్రదించి రుణ సౌకర్యం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సర్వేయర్ శంకర్‌మాణిక్యం, వీఆర్వోలు ఉన్నారు.



డిప్యూటీ తహసీల్దార్

'ప్రకృతి సేద్యం లాభదాయకం'

గూడూరు: ప్రకృతి సేద్యంతో రైతులు లాభదాయక పంటలు సాగు చేసుకోవాలని ఏడీఏ రమణారెడ్డి సూచించారు. మంగళవారం గూడూరు మండలంలోని చనుగొండ్ల, వై.కానాపురం, పెంచికలపాడు గ్రామాల్లో ప్రకృతి సేద్యంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ సుబ్బారావు, వ్యవసాయ విస్తరణ అధికారులు ఈశ్వర్, వేణుగోపాల్ పాల్గొన్నారు.



ప్రకృతి సేద్యాన్ని పరిశీలిస్తున్న ఏడీఏ రమణారెడ్డి

మంత్రాలయంలో 12.5 మి.మీ వర్షపాతం

మంత్రాలయం: మంత్రాలయంలో సోమవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు ఓ మోస్తరు వర్షం కురిసింది. దీంతో 12.5 మి.మీ వర్షపాతం నమోదైనట్లు డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్ వర్మ తెలిపారు. దీంతో రైతులు పంట పొలాల్లో బీజీ బీజీగా ఎరువులు చల్లేందుకు సిద్ధమయ్యారు. మంత్రాలయంలోని ఆయా కాలనీల్లో జలమయమై మురుగునీరంతా రోడ్లపైనే ప్రవహించాయి.

కోసిగి పీహెచ్‌సీలో డాక్టర్ల కొరత

- గైనకాలజిస్టు లేక ఆరేళ్లుగా నిలిచిపోయిన కు.ని అపరేషన్లు
- ఇబ్బందుల్లో రోగులు

కోసిగి: కోసిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ల కొరత వేధిస్తోంది. దీంతో వైద్యం అందక రోగులు ఇబ్బందులు పడుతున్నారు. గత ఆరేళ్ల నుంచి గైనకాలజిస్టు డాక్టర్ లేకపోవడంతో కు.ని అపరేషన్లు నిలిచిపోయాయి. మండలంలో 71 వేల జనాభా ఉంది. 26 గ్రామాలు ఉన్నాయి. కోసిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో పది ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలున్నాయి. అయితే మండల ప్రజలకు సరైన వైద్యం అందక ఆదోని, ఎమ్మిగనూరు వంటి పట్టణాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం ఆసుపత్రిలో ఆరుగురు డాక్టర్లు ఉండాలి. ఒక డాక్టర్ డిప్యుటేషన్‌పై ఉండగా మరో డాక్టర్ కాంట్రాక్టర్ పద్ధతిలో విధులు నిర్వర్తిస్తున్నారు. ఐదు మంది స్టాఫ్ నర్సులకు గానూ ముగ్గురే ఉన్నారు. ముగ్గురు సూపర్‌వైజర్లు ఉండాల్సి ఉండగా ఇద్దరే ఉన్నారు. ఇద్దరు ఎంపీహెచ్‌ఈవోలకు గానూ ఒక్కరే ఉన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్లు ఇద్దరు, ఒక డెంటిస్టు, ఒక గైనకాలజిస్టు, డిప్యూటీ సివిల్ సర్జన్, ఒక ఫిజీషియన్ ఉండాలి. అయితే వీరిలో ఒకరు మాత్రమే విధులు నిర్వహిస్తుండంతో ప్రజలకు సరైన వైద్యం అందడం లేదు. రాత్రి పూట డాక్టర్లు లేకపోవడంతో అత్యవసర వేళల్లో ఏవైనా జరిగితే మండలంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చే రోగులు ఆదోని, ఎమ్మిగనూరు పట్టణాలకు వెళ్లలేక ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్యాధికారులు స్పందించి ఈ ఆసుపత్రిలో రెగ్యులర్ డాక్టర్లను నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.


కోసిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

గైనకాలజిస్టును నియమించాలి

ప్రభుత్వ ఆసుపత్రిలో కు.నిఆపరేషన్లు చేయడానికి గైనకాలజిస్టు డాక్టర్ లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం. ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.

- రాముడు, కోసిగి

'బ్యాంకుల బంద్ విజయవంతం'



మూతబడిన సిండికేట్ బ్యాంక్

కౌతాళం: మండలంలో మంగళవారం బ్యాంకుల బంద్ విజయవంతంగా ముగిసింది. యూనైటెడ్ కోరం ఆఫ్ బ్యాంకు యూనియన్, ఆల్ ఇండియా బ్యాంకు యూనియన్ పిలుపు మేరకు ఎస్‌బీఐ, సిండికేట్ బ్యాంకు, ఆంధ్ర బ్యాంకు కౌతాళం, ఉరుకుందలలో మూతపడ్డాయి. బ్యాంకు సిబ్బంది సమ్మెలో పాల్గొనడంతో లావాదేవీలు పూర్తిగా నిలిచిపోయాయి.

గోనెగండ్లలో ఓ మోస్తరు వర్షం

గోనెగండ్ల: గోనెగండ్లలో మంగళవారం తెల్లవారుజామున ఓ మోస్తరు వర్షం కురిసింది. సోమవారం రాత్రి 5.2ఎంఎంలు, మంగళవారం తెల్లవారుజామున 9 ఎంఎంల వర్షం కురిసింది. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఎండిన పంటలు కళకళలాడుతున్నాయి.

రూ.20లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం

కౌతాళం: మండలంలోని ఉప్పరహల్ గ్రామంలో రూ. 20లక్షలతో ఆయా కాలనీల్లో సిమెంట్ రోడ్లను నిర్మిస్తున్నట్లు సర్పంచ్ పార్వతి తెలిపారు. మంగళవారం ఆమె సీసీ రోడ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి నిధులు, జిల్లా పరిషత్, పంచాయతీ నిధులతో మొత్తం రూ. 20లక్షలతో మారెమ్మ అవ్వ గుడి, కనకప్ప తాత మఠం, ఎస్సీ, బీసీ కాలనీల్లో సీసీ రోడ్లను నిర్మిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సాగునీటి సంఘం చైర్మన్ టిప్పు సుల్తాన్, ఉప సర్పంచ్ బాషా, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

'పరిశుభ్రతపై అవగాహన అవసరం'

గోనెగండ్ల: గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛతపై అవగాహన అవసరమని ఈవోపీఆర్డీ సందీప్, సతీష్, జిల్లా రీసోర్స్ పర్సన్ జేమ్స్, రవిచంద్ర అన్నారు. మంగళవారం గోనెగండ్లలోని వీధుల్లో ఎమ్మిగనూరు, మంత్రాలయం, నందవరం, గోనెగండ్ల మండలాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, ఈవోఆర్డీ, పంచాయతీ సిబ్బంది పర్యటిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఇంటి వారు తమ ఇంటిలోని తడి, పొడి చెత్తలను వేర్వేరుగా డబ్బాల్లో వేసుకోని ఉద యం పంచాయతీ సిబ్బంది తోపుడు బండిపై వచ్చిన వారికి అందించాలని వారు కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఈవోపీఆర్డీ, పంచాయతీ సిబ్బంది, గిడ్డేష్, సుందరరామన్ పాల్గొన్నారు.

'ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి'

కౌతాళం: విద్యార్థుల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని ఎంపీడీవో సూర్యనారాయణ అన్నారు. మంగళవారం మండలంలోని లింగాలదిన్నె గ్రామంలో ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. వర్షాలు కురుస్తున్నందున పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉండేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. అంటురోగాలు ప్రబలకుండా సర్పంచ్, కార్యదర్శులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యోగేశ్వరరెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

'విద్యార్థులకు పుస్తకాలే నేస్తాలు'


పాఠశాలను తనిఖీ చేస్తున్న డిప్యూటీ తహసీల్దార్

కౌతాళం: విద్యార్థులకు పుస్తకాలే నేస్తాలని డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జున అన్నారు. మంగళవారం కౌతాళంలోని ప్రతిభ హైస్కూల్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ భీమేష్, పాఠశాల కరస్పాండెంట్ దూద్ బాషా, ప్రధానోపాధ్యాయురాలు జ్ఞానేశ్వరి పాల్గొన్నారు.

పేకాటరాయుళ్లకు జైలు శిక్ష

ఎమ్మిగనూరు: పట్టణ శివారులోని మైనార్టీ కాలనీ ప్రాంతం కంప చెట్లలో పేకాట అడుతూ పట్టుబడిన కేసులో నిందితులైన ఆరుగురిపై నేరం రుజువు కావడంతో ఎమ్మిగనూరు కోర్టు జూనియర్ సివిల్ జడ్జి వాసుదేవ్ మంగళవారం మూడు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్‌ఐ హరి ప్రసాద్ తెలిపారు. వారం రోజుల క్రితం మైనార్టీ కాలనీలో అక్రమంగా పేకాట అడుతుండగా దాడి చేసి పట్టుకోని కేసు నమోదు చేశామన్నారు. కోర్టులో నేరం రుజువు కావడంతో జడ్జి ఆరుగురు నిందితులకు మూడు రోజుల జైలు శిక్ష విధించారని తెలిపారు. నిందితులను ఆదోని సబ్‌జైలుకు తరలించినట్లు తెలిపారు.

ఆర్ఎంపీ గుర్తింపు పట్ల హర్షం

కోసిగి: ప్రభుత్వం ఆర్ఎంపీ వైద్యులకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు జారీ చేస్తామని జీవోను విడుదల చేయడంతో మంత్రాలయం నియోజకవర్గం ఆర్ఎంపీ వైద్య సంఘం గౌరవ అధ్యక్షుడు లక్ష్మన్న, అధ్యక్షుడు గోపాల్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం కోసిగిలో వారు విలేఖరులతో మాట్లాడుతూ ఇటీవల జిల్లా పర్యటనకు వచ్చి ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్‌కు, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి నారా లోకేష్‌కు నియోజకవర్గ ఇన్‌చార్జి తిక్కారెడ్డి ఆధ్వర్యంలో ఆర్ఎంపీలను గుర్తించాలని వినతిపత్రం అందజేశాం. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గ విషయమని అన్నారు.

వ్యక్తికి తీవ్ర గాయాలు

మంత్రాలయం: మంత్రాలయంలోని బృందావన మఠంలో పనిచేస్తున్న అసిస్టెంట్ వంట మనిషి రాజుపై వేడి మంచినూనె పడి తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం ఉదయం వడలు చేసిన అనంతరం వేడి నూనె కళాయిని కిందకు దించుతుండగా పట్టు తప్పి కిందకు పడింది. దీంతో నూనె రాజుపై పడటంతో కుడి చేయి మొత్తం కాలి బొబ్బలు పోయాయి. చికిత్స నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గణేశ్ వేడుకల్లో అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు: ఎస్ఐ

గోనెగండ్ల: గణేశ్ వేడుకల్లో అల్లర్లకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని గోనెగండ్ల ఎస్‌ఐ కృష్ణమూర్తి హెచ్చరించారు. మంగళవారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. భక్తిశ్రద్ధలతో వినాయక చవితి పండుగను జరుపుకోవాలని అన్నారు. విగ్రహాల దగ్గర రికార్డింగ్ డ్యాన్స్, సినిమా పాటలను, డీజెలను ఏర్పాటు చేయకూడదని, అలా ఏర్పాటు చేస్తే 1861 చట్టం కింద కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. విగ్రహా ఏర్పాటు చేసుకునే వారు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు.

ఉరుకుంద ఈరన్నకు కిలో వెండి విరాళం


వెండిని విరాళంగా ఇస్తున్న దాతలు

కౌతాళం: ఉరుకుందలో వెలసిన ఈరన్న (నరసింహ) స్వామికి భక్తులు కిలో వెండిని విరాళంగా ఇచ్చారు. మహానందికి చెందిన రిటైర్డు దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ కాటమరాజు, ఆయన కుమారుడు చరణ్‌రాజు కిలో వెండి బిస్కెట్లను విరాళంగా ఆలయ పర్యవేక్షకుడు వెంకటేశ్వరరావుకు అందజేశారు. దాతలను ఆలయ సిబ్బంది శాలువ, పూలమాలలతో సత్కరించారు. ఆలయ అభివృద్ధికి దాతలు విరివిగా విరాళాలు ఇవ్వాలని అధికారులు కోరారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది రమేష్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

'ఈరన్నస్వామి మహిమాన్వితుడు'


కర్ణాటక పీఠాధిపతిని సత్కరిస్తున్న చైర్మన్ చెన్నబసప్ప

కౌతాళం: మండలంలోని ఉరుకుందలో వెలసిన ఈరన్న స్వామి మహిమాన్వితుడని కర్ణాటకలోని హరినవత మఠం పీఠాధిపతి అభినవ సిద్ధాలింగ శివాచార్యులు అన్నారు. పీఠాధిపతి స్వామిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన్ను శాలువ, పూలమాలలతో సత్కరించి స్వామి ప్రసాదాన్ని అందించారు. కార్యక్రమంలో పాలక మండలి చైర్మన్ చెన్నబసప్ప, ఈవో మల్లికార్జున ప్రసాద్, పాలక మండలి సభ్యులు కోట్రేష్ గౌడు, మల్లికార్జున, నరసన్న పాల్గొన్నారు.

'వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి'


వ్యక్తిగత మరుగుదొడ్లను పరిశీలిస్తున్న ఎంపీడీవో

మంత్రాలయం: వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో మధుసుదన్‌రెడ్డి కోరారు. మంగళవారం వగరూరు, చిలకలడోణ గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం నిర్మాణం చేపడుతున్న మరుగుదొడ్లకు జియో ట్యాగింగ్ నిర్వహించారు. ఆయన వెంట ఈవోపీఆర్డీ మల్లికార్జున, కార్యదర్శి తబిత, సిబ్బంది ఉన్నారు.

'సమ్మెతో మూతపడిన బ్యాంకులు'

నందికొట్కూరు రూరల్: బ్యాంకు ఉద్యోగులు మంగళవారం సమ్మె చేపట్టడంతో నందికొట్కూరులో బ్యాంకులు మూతపడ్డాయి. నూతన బ్యాకింగ్ విధానంపై పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ బ్యాంకు ఉద్యోగులు సమ్మె చేపట్టారు. ప్రభుత్వ రంగ బ్యాంకులను మూసివేసి ప్రైవేటు బ్యాంకులను తీసుకుని వచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. బ్యాంకులను నిర్వీర్యం చేసే ప్రయత్నాన్ని మానుకోకపోతే సమ్మెను తీవ్రం చేస్తామని ఉద్యోగ సంఘం నాయకులు హెచ్చరించారు.

పాఠశాలల్లో సమస్యల తిష్ట

జూపాడుబంగ్లా: ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు తిష్టవేశాయి. చిన్నచిన్న సమస్యలను పరిష్కరించుకునేందుకు కూడా నిధులు లేక ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జూపాడుబంగ్లా మండలంలో ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు 39 ఉన్నాయి. 4,250మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు 1 నుంచి 8వ తరగతి వరకు స్కూల్ గ్రాంటు, మెయింటెనెన్స్ నిధులు ఏడాదికి రూ.10వేలు, హైస్కూళ్లకు ఏడాదికి రూ.17వేల వరకు మంజూరు చేయాల్సి ఉంది. ఏడాదిగా పాఠశాలలకు నిర్వహణ నిధులు మంజూరు కావడం లేదు. 2016-17 విద్యాసంవత్సరానికి సంధించిన నిధుల్లో సగం నిధులు మాత్రమే గత ఫిబ్రవరి నెలలో విడుదల చేశారు. ఈ విద్యా సంవత్సరం ఒక్క రూపాయి కూడా మంజూరు కాలేదు. పుస్తకాలు, ప్రతి నెలా మధ్యాహ్న భోజనం బియ్యం, రిజిస్టర్లు, చాక్‌పీసులు, తదితర సామగ్రిని కొనేందుకు నిధులు లేక ప్రధానోపాధ్యాయులు తమ జీతాల్లోంచి కొంత సొమ్మును పాఠశాలలకు ఖర్చు చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. మండలంలోని తూడిచెర్ల గ్రామంలో ఉన్న స్పెషల్ పాఠశాలలో తరగతి గదిపై ఉన్న నీళ్ల ట్యాంకు పగిలిపోవడంతో నీరంతా లీకై గది మొత్తం వెలుస్తోంది. గోడల్లోంచి నీరు లీకై గది దెబ్బతింటోంది. బ్లాక్‌బోర్డు నీరు వెలుస్తుండటంతో విద్యార్థులకు అక్షరాలు రాసేందుకు కూడా వీలు లేదని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. అలాగే పాఠశాలలో ఉన్న మరుగుదొడ్లకు నీటి సౌకర్యం లేక అవస్థలు పడుతున్నామని విద్యార్థులు, ఉపాధ్యాయులు వాపోతున్నారు. పాఠశాలలకు నిధులు మం జూరు కాకపోవడంతో సమస్యలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జూపాడుబంగ్లాలోని జంగాలపేట ప్రాథమిక ఆదర్శ పాఠశాలలో మరుగుదొడ్ల తలుపు లు పగిలిపోయాయి. చాబో లు గ్రామంలో ప్రాథమిక పాఠశాల గది పూర్తిగా దెబ్బతినింది. ప్రభ్రుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందిస్తామని ప్రభుత్వం ప్రకటనలు చేస్తుందని, ఆచరణలో మాత్రం సాధ్యం కావడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి పాఠశాలలకు నిధులు మంజూరు చేసి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.


తూడిచెర్ల స్పెషల్ పాఠశాలలో దెబ్బతిన్న గోడలు


జూపాడుబంగ్లా జంగాలపేటలో పగిలిన మరుగుదొడ్ల తలుపులు

పాఠశాలలకు నిధులు మంజూరు కాలేదు



పాఠశాలలకు ఈ ఏడాది నిధులు మంజూరు కాలేదు. గతేడాది నిధుల్లో కూడా సగ నిధుల మాత్రమే ఫిబ్రవరిలో విడుదల చేశారు. పాఠశాలల్లో ఒక్కరూపాయి నిధులు లేక ప్రధానోపాధ్యాయులు జీతాల నుంచి రిజిస్టర్లు, చాక్‌పీసులు కొనుగలు చేస్తున్నారు. బియ్యం, పుస్తకాల రవాణా ఖర్చులు కూడా ఉపాధ్యాయులే భరిస్తున్నారు.

- శ్రీనివాసులు, ఎంఈవో, జూపాడుబంగ్లా

మట్టి వినాయక విగ్రహాలపై కళాప్రదర్శన


జూపాడుబంగ్లాలో అవగాహన కల్పిస్తున్న కళాబృందం సభ్యులు

జూపాడుబంగ్లా: వినాయక చవితికి మట్టి గణనాథుల ప్రతిమలనే వాడాలని కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మంగళవారం జూపాడుబంగ్లాలో కళాప్రదర్శన నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన కూడళ్లలో కళాబృందం సభ్యులు మట్టి వినాయక విగ్రహాలు, వాటి ఆవశ్యకత, ప్లాస్టర్‌ఆఫ్‌పారిస్ విగ్రహాల ఏర్పాటు వల్ల కలిగే నష్టాలను కళాప్రదర్శనతో ప్రజలకు వివరించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను జిప్సం, గంధకం, మెగ్నీషియం వంటి హానికర రసాయనాలతో తయారు చేయడం వల్ల నీటిలో కరిగిపోకుండా పర్యావరణం, ప్రాణకోటి జీవాలకు హాని కలిస్తాయని వివరించారు. భూమి మట్టి, సహజసిద్ధమైన రంగులు, ప్రకృతిలో లభ్యమయ్యే పత్తి, నారతో తయారు చేసిన విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళా బృందం సభ్యులు నారాయణ, రాంబాబు, హరిబాబు, కురమయ్య, వేణుబాబు పాల్గొన్నారు.

పగిడ్యాలలో..

చవితి సందర్భంగా గ్రామాల్లో నిర్వాహకులు మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మంగళవారం పగిడ్యాలలో కళాజాత ఏర్పాటు చేశారు. కళాజాత బృందం సభ్యులు ఆటపాటలతో గ్రామాల్లో ప్రచారాలు నిర్వహించి మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాజాత బృందం సభ్యులు శ్రీనివాసులు, విజయ్, మహేష్‌బాబు పాల్గొన్నారు.

'గ్రామ పంచాయతీల అనుమతులు తప్పనిసరి'

పగిడ్యాల: గ్రామాల్లో ఏవైనా నిర్మాణాలు చేపట్టాలంటే పంచాయతీ అధికారుల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని అసిస్టెంట్ టౌన్ ప్లానింగ్ అధికారి సంధ్య తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో వివిధ రకాల నిర్మాణాలపై గ్రామపంచాయతీ అధికారులకు మంగళవారం అవగాహన కల్పించారు. గ్రామాల్లో పెట్రోల్ బంకులు, గోదాములు ఏర్పాటు చేసుకునే ముందు గ్రామపంచాయతీ అదికారుల నుంచి అనుమతులు తీసుకోవాలన్నారు. అక్రమంగా నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే నిర్ణయించిన కొలతల మేరకే నిర్మాణాలు చేపట్టేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ భూముల్లో ఇంటి నిర్మాణాలు చేపట్టాలంటే ఆర్డీవో అనుమతి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, ఈవోఆర్డీ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి నూరుల్లా ఉన్నారు.

మహిళలు అభివృద్ధి చెందాలి: ఏపీఎం


పగిడ్యాలలో పొదుపు మహిళలతో మాట్లాడుతున్న ఏపీఎం అయ్యమ్మ

పగిడ్యాల: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని పొదుపు మహిళలు అభివృద్ధి చెందాలని ఏపీఎం అయ్యమ్మ అన్నారు. వెలుగు కార్యాలయంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు సుమనశ్రీ అధ్యక్షతన మండల సమాఖ్య సమావేశాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొదుపు మహిళలు బ్యాంకుల్లో తీసుకున్న రుణాలను స్వదినియోగం చేసుకుని అభివృద్ధి పథంలో నడవాలన్నారు. అలాగే పొదుపు మహిళలకు మొక్కలను సంరక్షించే బాధ్యతలను అప్పగించామని, వాటిని సమర్థవంతంగా నెరవేర్చాలన్నారు. అలాగే గ్రామాల్లో ఊరురా పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటు చేస్తామని, పొలం గట్ల వెంట మొక్కలు నాటాలని, మండల సమాఖ్య సభ్యులు పొదుపు సంఘాల మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో వెలుగు సీసీలు ముజుబుర్‌రహిమాన్, స్వాములు, మదనకుమారి, స్వర్ణమేరీ, మహిళా మండలి సభ్యులు రమణమ్మ, దానమ్మ, సాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

'మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి'

జూపాడుబంగ్లా: స్త్రీనిధి పథకం నిధులు సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని ఏపీఎం కరుణాకర్ అన్నారు. స్థానిక స్త్రీశక్తి భవన్‌లో మంగళవారం మండల మహిళా అధ్యక్షురాలు సుజాత ఆధ్యక్షతన గ్రామైక్య సంఘాల మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీశక్తి నిధులు ఇప్ప టి వరకు రూ.25వేలు మాత్రమే ఇచ్చేవారని, మహిళలు మరింతగా ఆర్థికాభివృద్ధి సాధించేందుకు దుకాణాలు, వ్యాపారులు నిర్వహించే మహిళలకు రూ.లక్ష వరకు ఇస్తామన్నారు. మహిళలు ఈ అవకాశా న్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఎం కరుణాకర్

'పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి'


మొక్కలు నాటుతున్న చిరంజీవి అభిమానులు

నందికొట్కూరు రూరల్: పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని మున్సిపల్ కౌన్సిలర్ దేశెట్టి శ్రీనివాసులు కోరారు. నందికొట్కూరు పట్టణంలో మంగళవారం సినీ హీరో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి మొక్కలను నాటారు. చిరంజీవి అభిమానులు ప్రతి ఒక్కరూ వీధులు, కాలనీల్లో మొక్కలను నాటి సంరక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. వాతావరణ కాలుష్యం వల్ల వర్షాలు సకాలంలో కురవడం లేదన్నారు. అభిమానులు సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలన్నారు. అనంతరం రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చిరంజీవి అభిమాన సంఘం నాయకులు పాల్గొన్నారు.

'రేడియో ద్వారా విద్యాబోధన కొనసాగించాలి'

పగిడ్యాల: ప్రభుత్వ పాఠశాలల్లో రేడియో పద్ధతుల ద్వారా విద్యార్థులకు విద్యాబోధన కొనసాగించాలని ఎంఈవో సుభాన్ ఉపాధ్యాయులకు సూచించారు. మండల పరిధిలోని సంకిరేణిపల్లె, ఆంజనేయనగర్, బీరవోలు గ్రామాల్లోని పాఠశాలలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను, విద్యాబోధనలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎంపీయూపీ పాఠశాలల్లో తప్పనిసరిగా రేడియోల ద్వారా, ఆటపాటలతో విద్యార్థులకు విద్యాబోధన కొనసాగించేలా చూడాలన్నారు. ఈ విధానంలో విద్యాబోధన చేయడంతో విద్యార్థులు పాఠ్యాంశాలపై ఆసక్తి పెంచుకోవడంతోపాటు ఎక్కువ రోజులు గుర్తు పెట్టుకుంటారన్నారు. అలాగే విద్యార్థులకు వారంలో మూడురోజులు గుడ్లు అందజేయాలన్నారు. మధ్యాహ్న భోజనం తయారు చేసే ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

ట్రిపుల్ తలాక్‌పై సుప్రీం కోర్టు తీర్పు హర్షణీయం: సీపీఎం

నంద్యాల రూరల్: భారతదేశ అత్యున్నత న్యాయస్థానం ట్రిపుల్ తలాక్‌పై ఇచ్చిన తీర్పు హర్షనీయమని సీపీఎం పార్టీ నాయకుడు మస్తాన్‌వలి మంగళవారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ముస్లిం దేశాల్లో లేని నిబంధనలు, ముస్లిం పర్సనల్ లా పేరున అమలుచేస్తున్న ట్రిపుల్ తలాక్‌ను దేశ అత్యున్నత న్యాయస్థానం చెల్లదని తీర్పు ఇవ్వటం ముస్లిం మహిళల్లో ఆనందాన్ని నింపిందని అన్నారు. భవిష్యత్‌లో ఇక విడాకులు కావాలంటే కోర్టుకు వెళ్లాల్సిందేనని తెలిపారు. ఇది పురుష అహంకారానికి గొడ్డలి పెట్టని అన్నారు.

ఓటు వజ్రాయుధం..

- ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలి
- డబ్బు, మద్యానికి లొంగడం ప్రజాస్వామ్య వ్యవస్థ దౌర్భాగ్యమే..
- నంద్యాల ఉప ఎన్నిక పోలింగ్ నేడు

నంద్యాల: దక్షిణాది రాష్ట్రాల్లో ప్రస్తుతం జరుగుతున్న నంద్యాల ఉప ఎన్నిక ఓ హాట్ టాపిక్.. 2014లో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ మూడున్నరేళ్ళ పాలనకు ఈ ఎన్నికలు రెఫరెండం కాబోతున్నాయి. మరో పక్క ప్రతిపక్షంలో ఉన్న వైసీపీకి 2019 ఎన్నికల భవిష్యత్‌ను నిర్ణయించే ఎన్నికలుగా మారడంతో పోరు ఉత్కంఠ రేపుతోంది. నంద్యాల ఉప ఎన్నికలో 15 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నప్పటికీ ప్రధానంగా వైసీపీ, టీడీపీల మధ్య నువ్వానేనా అన్నట్లుగా పోటీ నెలకొంది. 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ సైతం మూడున్నరేళ్ల తరువాత ప్రజల ముందుకు వచ్చింది. ఉప ఎన్నికలోతి బలహీనపడిన కాంగ్రెస్ తమ అభ్యర్థిగా ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన నేతను బరిలోకి దింపింది. తద్వారా టీడీపీ, వైసీపీలకు భారీగా ఓట్లు చీల్చడం ద్వారా గెలుపు ఓటములపై సందిగ్ధత నెలకొల్పేంతగా ఉప ఎన్నికల బరిలో పావులు కదుపుతోంది. ఈ నేపథ్యంలో ఓట్ల కొనుగోళ్ల అంశం తెరపైకి వచ్చింది. గెలుపు, ఓటములు ప్రధానంగా డబ్బుపైనే ఆధారపడి ఉన్నాయని మేధావులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నంద్యాల ఉప ఎన్నికల సమరంలో అంతిమ ఘట్టం పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఇప్పటికే ఎన్నికల సమరంలో బరిలో నిలిచిన ప్రధాన పార్టీల అభ్యర్థులం గెలుపే ధ్యేయంగా ఓట్ల కోసం వివిధ రూపాల్లో కొనుగోలు వ్యవహారం ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యం చేసేదనే అభిప్రాయం ఉంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటుకు ఉన్న విలువను నోటుతో లెక్కకట్టి చేస్తున్న ఓట్ల కొనుగోళ్లతో ఓటుకు ఉన్న విలువ భవిష్యత్ రోజుల్లో ఇంకా ఎంత స్థాయికి దిగజారుతుందోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది. తమ గెలుపు మార్గాలను అన్వేషించు కొనేందుకు ప్రధాన నేతలందరు ఓట్ల కొనుగోళ్లకు రూ. కోట్లు గుమ్మరించారు. ఈ నేపథ్యంలో ఓటుకు ఉన్న విలువ ఇది అంటూ కొన్ని ప్రాంతాల్లో కళాజాతల ద్వారా ప్రచారం, ఫేస్ బుక్ లాంటి సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం జరిగినా నోట్లకు ఓట్లు అమ్ముడయ్యాయి. ఓటు విలువను తెలియజేస్తూ భారత ఎన్నికల కమీషన్ బహిరంగ హోర్డింగ్‌లు, వాల్‌పోస్టర్లు, కరపత్రాలతో ప్రజా చైతన్యానికి ఏర్పాటు చేసినప్పటికీ డబ్బు, మద్యం ప్రవాహం ఎక్కువగా అగుపిస్తోంది.



రాజులంతా ప్రజలే.. ప్రజలే పావులు

భారత దేశ ప్రజా స్వామ్య వ్యవస్థకు ప్రపంచ స్థాయిలో గుర్తింపు ఉందని మన అందరికి తెలిసిందే. అసలు విషయానికి వస్తే ప్రజా స్వామ్య వ్యవస్థలో ప్రజలే రాజులు .. అంటే రాజులు (ప్రజలు) చెప్పిందే వేదం, శాసనం కూడా. ప్రజాస్వామ్యంలో అతికీలకమైనదిగా ఉన్నా, ప్రజలచేత ఎన్నుకోబడే ప్రభుత్వాలు. ప్రజా ప్రతినిధులు ఉన్నారు. ఎన్నికల సమయంలో మంచివారికి ఓటేయాలని, ప్రజా సమస్యలపై స్పందించే వారికి ఓటేయాలని ప్రజలు నిర్ణయించుకున్నా అమల్లో ఆచరణ సాధ్యం కాక పోతుండడంతో ఓట్లకు నోట్లు హల్‌చల్ చేస్తున్నాయి. ఎన్నికలు రాగానే ఓటును కక్కుర్తి పడి అమ్మడం, కొనడం ప్రజాస్వామ్య వ్యవస్థకు దౌర్భాగ్యమైతే .. బ్రహ్మాస్త్రమైన ఓటు విలువ అధఃపాతాళానికి వెళ్లిపోతున్నదని మేధావులు, ప్రజాస్వామ్య వాదులు వాపోతున్నారు. ఓట్లకు నోట్లు ఎరగా వేసి కొనే నాయకులంతా అధికారంలోకి వస్తే కనీసం వారిని ఏ విషయంలోనైనా నిలదీయడానికి కూడా ఓటుకు నోటు అడ్డు రావడం ఖాయం. ఒకప్పుడు రూ.100, రూ.200లతో ప్రారంభమైన ఓటు విలువ నేడు ఒక పార్టీ రూ.1000 పంచితే మరో పార్టీ రూ.2000 వరకు పంచింది. ఎవరికి వారు ఓటర్లను ప్రలోభపెట్టేందుకు వివిధ రూపాల్లో కానుకలు, బహుమానాలు, గృహోపకరణాలను సైతం పంచారు.

నిర్లక్ష్యం వీడదాం ..
ఓటు వేద్దాం..

ఓటు ఒక బ్రహ్మాస్త్రం అని, పాశుపతాస్త్రం అని తెలిసికూడా నోట్లకు అమ్ముడుపోయేవారు ఒక వైపు ఉండగా.. నాణేనికి రెండోవైపు ఓటు వేయడం ఎందుకు దండగ అంటూ ఓటు హక్కును వినియోగించని వారు కూడా చాలామంది ఉన్నారు. ఇందులో ముఖ్యంగా ఉన్నత చదువులు చదివి సమాజంలో బాగా స్థిరపడ్డవారు ఎందరో ఉన్నారు. వీరంతా నిర్లక్ష్యాన్ని వీడి ఓటు అనే వజ్రాయుధ్ధాని వినియోగించాలి. ఓటు హక్కు వినియోగంలో లక్ష్యాన్ని 60 లేదా 70 శాతం కాకుండా 100 శాతం అయ్యేటట్లుగా చేస్తే సమాజ మార్పులో ఓటుకు ఉన్న విలువకు మరింత ప్రాధాన్యత పెరుగుతుందనడంలో సందేహం లేదు.

మీరు వెళ్లిపోండి

- శిల్పా చక్రపాణిరెడ్డిని కోరిన పోలీసులు
- అభ్యంతరం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్సీ

నంద్యాల(ఎడ్యుకేషన్): వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి ఇంటి వద్ద మంగళవారం రాత్రి పోలీసులు భారీగా మోహరించారు. ఇంటి లోపల, బయట ఏజెంట్లు, కార్యకర్తలు అధిక సంఖ్యలో ఉండటంతో.. ఎన్నికల నియమావళి అమల్లో ఉందని, గుంపులు గుంపులుగా ఉండకూడదని పోలీసులు హెచ్చరించారు. మోహన్‌రెడ్డి ఇంట్లో ఆయన సోదరుడు శిల్పా చక్రపాణిరెడ్డి ఉండటంతో.. ఆయన్ను కూడా వెళ్లిపోయాలని సూచించారు. అయితే చక్రపాణిరెడ్డి నిరాకరించారు. తాను స్థానికుడినని, తమది ఉమ్మడి కుటుంబమని, తన ఆధార్ కూడా ఇక్కడిదేనని చెప్పారు. దీంతో పోలీసులు, శిల్పా సోదరుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఎంతకూ శిల్పా చక్రపాణిరెడ్డి వెళ్లకపోవడంతో పోలీసు అధికారులు వెనుతిరిగి పోయి మోహన్‌రెడ్డి ఇంటి వద్ద షాడో టీమ్‌ను ఏర్పాటు చేశారు.



సీఐతో మాట్లాడుతున్న శిల్పా మోహన్ రెడ్డి, అతని కుమారుడు

నిర్భయంగా ఓటు వినియోగించుకోవాలి : డీఎస్పీ చక్రవర్తి

గోస్పాడు: నంద్యాల ఉప ఎన్నికల నేపథ్యంలో మండలంలో ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఆళ్ళగడ్డ డీఎస్పీ చక్రవర్తి అన్నారు.

మంగళవారం మండలంలోని గ్రామాల్లో ఆయన పర్యటించారు. పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగించుకోకుండా ఎవరైనా అడ్డుపడితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ యుగంధర్‌బాబు, ఎస్ఐ నరేష్ పాల్గొన్నారు.

కట్టు దిట్టమైన భద్రత మధ్య పోలింగ్

స్వేచ్ఛగా ఓటు వేయండి: ఎస్పీ గోపీనాథ్ జెట్టీ



పొన్నాపురం పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ గోపీనాథ్‌జెట్టి

నంద్యాల రూరల్: ఓటర్లు ప్ర శాంతంగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాట్లు చేసిన ట్లు ఎస్పీ గోపీనాథ్ జెట్టీ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అయ్యలూరు, పొన్నాపురం లోని పోలింగ్ కేంద్రాలను ఆయ న పరిశీలించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఓట ర్లు నిర్భయంగా, స్వేచ్ఛగా ఓటు వేసేందుకు ప్రశాంత వాతావరణాన్ని కల్పించామన్నారు. మండలంలోని 54 కేంద్రాల వద్ద గట్టి బందోబస్తును ఏర్పాటు చేశామన్నా రు. విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది ప్రజల్లో భద్రతాభావాన్ని కల్పించే విధంగా శిక్షణ ఇచ్చామన్నారు. పోలింగ్ నిర్వహణ అంత వెబ్‌కాస్టింగ్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం ఉంటుందన్నారు. విశాఖపట్నం ఎస్పీ రాజశేఖర్‌బాబు నంద్యాల రూరల్ ఇన్‌చార్జిగా ని యమించామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది, ప్రజలు గుంపులు గుంపులుగా తిరగరాదన్ని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం అమ్మితే చర్యలు: ఎక్సైజ్ సీఐ

తుగ్గలి: ఎన్నికలు కోడ్ అమలులో ఉండడం వల్ల మద్యం దుకాణాలను బంద్ చేయించామని, ప్రభుత్వ నియమాలకు విరుద్ధంగా అక్రమంగా మద్యం అమ్మితే చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్ హెచ్చరించారు. మండల కేంద్రంలో బంద్ చేసిన వైన్స్‌షాపును పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ బెల్టు షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అందరూ ప్రభుత్వ నిబంధనలను పాటించాలని సూచించారు.

'గిట్టుబాటు ధర కల్పించడమే ఇనాం లక్ష్యం'

పత్తికొండ: రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలన్న లక్ష్యంతోనే ఇనాం(ఆన్‌లైన్ మార్కెటింగ్) విధానాన్ని ప్రభుత్వం అమలులోకి తీసుకు వచ్చిందని మార్కెటింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ లావణ్య, ఇనాం జాతీయ సమన్వయ కర్త జేఎస్ ఆనంద్ అన్నారు. ఇనాం విధానంపై పత్తికొండ మార్కెట్‌యార్డులో సెక్రెటరీ రూప్‌కుమార్ ఆధ్వర్యంలో రైతులకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ 2022 నాటికి దేశ వ్యాప్తంగా రైతుల ఆదాయం రెట్టింపు చేయాలన్న సంకల్పంతో కేంద్రం ఈ విధానాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. ముందుగా జిల్లాలోని మార్కెట్లను, తరువాత రాష్ట్రంలో మార్కెట్లను, ఆ తరువాత దేశంలో మార్కెట్లన్నింటినీ ఆన్‌లైన్‌లో అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. ఈ విధానం ద్వారా ఆన్‌లైన్ పెండింగ్ (వేలం పాట) ద్వారా వ్యాపారులు ఏ మార్కెట్‌లో



మాట్లాడుతున్న మార్కెటింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ లావణ్య

నైనా కొనుగోలు చేయవచ్చని తెలిపారు. అలాగే రైతులు కూడా మొబైల్ యాప్ ద్వారా ఏ మార్కెట్లలో ఎంత ధరకు సరుకు అమ్ముడుబోతుందో గుర్తించి ఆ మార్కెట్‌యార్డులలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కమీషన్ ఏజెంట్లను సంప్రదించి పంటను అమ్ముకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఒకే లైసెన్సు విధానం ద్వారా గుర్తింపు పొందిన వ్యాపారులు దేశంలో ఏ మార్కెట్‌లోనైనా సరుకును కొనవచ్చన్నారు. దేశ వ్యాప్తంగా 418 మార్కెట్లలో ఇనాం విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 324 మార్కెట్‌యార్డులు ఉండగా, అందులో 22 మార్కెట్‌యార్డులు ఇనాం విధానం అమలు చేస్తున్నాయన్నాని తెలిపారు. జిల్లాలో పత్తికొండ, ఎమ్మిగనూరు, ఆదోని, కర్నూలు మార్కెట్లలో ఇనాం విధానం అమలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఇనాం జాతీయ ట్రైనర్ జేడీఆర్ చక్రవర్తి, స్టేట్ ట్రైనర్ మోహినుద్దీన్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

'బ్యాంకుల విలీనాన్ని విరమించుకోవాలి'

పత్తికొండ: దేశవ్యాప్తంగా నేషనల్ బ్యాంకులను విలీనం చేసే దిశగా ప్రభుత్వం చేపడుతున్న విధానాన్ని విరమించుకోవాలని స్టేట్‌బ్యాంక్ యూనియన్ లోకల్ కార్యదర్శి రమ్య, ఆఫీసర్స్ అసోసియేషన్ కార్యదర్శి సలీం అహమ్మద్ డిమాండ్ చేశారు. బ్యాంక్‌లలో నెలకొన్న వివిధ సమస్యలను పరిష్కరించాలని యూనిటెడ్ కోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ ఇచ్చిన పిలుపు మేరకు పత్తికొండ స్టేట్ బ్యాంక్ సిబ్బంది మంగళవారం బంద్ నిర్వహించారు. బ్యాంక్ ఎదుట వారు నినాదాలు చేశారు. రూ.లక్షల కోట్లు తిరిగిరాని అప్పులతో బ్యాంకులు దివాలాస్థితికి చేరుకున్నాయని, అప్పుల రికవరీకి కేంద్రం ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న



బ్యాంకు ఎదుట సిబ్బంది ధర్నా

పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ రవీంద్రనాయక్, హెడ్ క్యాషియర్ శరత్, ఫీల్డ్ ఆఫీసర్ గఫర్, బ్యాంక్ సిబ్బంది నరసింహులు, సుదర్శన్‌రెడ్డి, వెంకటరమణ, మురళి, నవీన్, మారుతి, దుర్గా, లక్ష్మీప్రసన్న, రంగన్న, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'కరువు ప్రాంతంగా ప్రకటించాలి'

పత్తికొండటౌన్: పత్తికొండ నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఎం డివిజన్ కార్యదర్శి వీరశేఖర్, నాయకులు రంగారెడ్డి, దస్తగిరి, అంజి డిమాండ్ చేశారు. స్థానిక ఈశ్వర్‌రెడ్డి భవన్‌లో మంగళారం వారు విలేఖర్లతో మాట్లాడారు. నియోజకవర్గంలో ఉన్న చెరువులన్నింటిలో హంద్రీ నీవా జలాలను నింపాలని, పందికోన రిజర్వాయర్ కింద కుడి, ఎడమ కాలువలను పూర్తి చేసి పంట పొలాలకు సాగునీరు అందించాలని కోరారు.

'ఉన్నత స్థాయికి చేరుకోవాలి'

మద్దికెర: విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి ఆకాంక్షించారు. మద్దికెర గ్రామానికి చెందిన రంజాన్‌బీ జడ్పీ బాలికల పాఠశాలలో పదో తరగతి చదివి ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీకి ఎంపిక కావడంతో అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోండి: సీఐ

పత్తికొండటౌన్: గణేశ్ ఉత్సవాలను శాంతి యుతంగా జరుపుకోవాలని సీఐ విక్రమ సింహ నిర్వాహకులకు సూచించారు. మంగళవారం స్థానిక తన కార్యాలయంలో ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ నిర్వాహకులు పోలీసుల అనుమతి తీసుకోవాలని తెలిపారు. పత్తికొండ మండలంలో కొత్తపల్లి, అటికెల గుండు, హోసూరు, తుగ్గలి మండలంలో రాంపల్లి, కడమకుంట్ల, దేవనకొండ మండలంలో వెంకటాపురం గ్రామాల్లో గణేష్ ఉత్సవాలకు అనుమతి లేదని తెలిపారు. అల్లర్లకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

క్రీడా పోటీలు ప్రారంభం

తుగ్గలి: జొన్నగిరి జిల్లాపరిషత్ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ప్రధానోపాధ్యాయుడు రమేష్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 29న క్రీడా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ తదితర క్రీడా పోటీలను ఏర్పాటు చేస్తున్నామని, ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి క్రీడా దినోత్సవం రోజు బహుమతులను అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు పాండురాజు తదితరులు పాల్గొన్నారు.

'లింగాకర్షణ బుట్టలతో పురుగుల నివారణ'

మద్దికెర: లింగాకర్షణ బుట్టలతో పత్తి పంటలో పురుగులు నివారించవచ్చని వ్యవసాయ శాఖాధికారి కిరణ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన మద్దికెర గ్రామంలోని పత్తి పొలంలో లింగాకర్షణ బుట్టలపై రైతులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఎకరాకు 10 నుంచి 12వరకు లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ కార్యాలయంలో లింగాకర్షణ బుట్టలు నిలువ ఉన్నాయని, కేవలం ఒక బుట్ట రూ.10 మాత్రమేనని తెలిపారు. కార్యక్రమంలో రైతులు చంద్రశేఖర్‌చౌదరి, కృష్ణ, హనుమప్ప, నాగరాజు, రామాంజనేయులు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



లింగాకర్షణ బుట్టలపై అవగాహన

అందరికీ ఉచితంగా విత్తనాలు

వర్షాభావ పరిస్థితుల వల్ల ప్రభుత్వం ఉచితంగా మంజూరు చేసిన ఉలువ విత్తనాలు రైతులందరికీ అందజేస్తామని సింగిల్‌విండో అధ్యక్షుడు చంద్రశేఖర్‌చౌదరి, ఉపాధ్యక్షుడు నాగరాజు, వ్యవసాయ శాఖాధికారి కిరణ్‌కుమార్ తెలిపారు. రైతులు వేరే పంటలు సాగు చేసి విత్తనాలు తీసుకున్నట్లు తెలిస్తే వారి వద్ద నుండి రికవరీ చేస్తామని హెచ్చరించారు. మరికొన్ని రోజుల్లో కొర్ర విత్తనాలు కూడా వస్తాయని తెలిపారు.

'కుమార్‌గౌడ్ మృతి తీరని లోటు'

పత్తికొండ: రాష్ట్ర అపెక్స్ కమిటీ సభ్యుడు కుమార్‌గౌడ్ మృతి బాధాకరమని పత్తికొండ వీరశైవలింగాయత్ నాయకులు దండి మల్లికార్జున, నాగరాజు, రామలింగ అన్నారు. మంగళవారం పత్తికొండలో కుమార్‌గౌడ్ సంతాప సభను నిర్వహించారు. వీరశైవలింగాయత్‌కు చెందిన కుమార్‌గౌడ్ రాజకీయాల్లో ఇటు వ్యాపార రంగాల్లో అంచెలంచెలుగా ఎదుగుతూ మృతి చెందడం సంఘానికి తీరని లోటు వారు అన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు తుప్పటినాగన్న, శంకరప్ప, నీలకంఠ, శేఖర్, నాగభూషి, లక్ష్మన్న, నాగేష్, మల్లికార్జున పాల్గొన్నారు.

సాగు చేస్తున్న వారికే పట్టాలి ఇవ్వాలి

● ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య



మాట్లాడుతున్న దండు వీరయ్య

దేవనకొండ: మండలంలోని అసైన్డ్‌భూములు సాగు చేసుకుంటున్న దళితులకే పట్టాలు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండువీరయ్య కోరారు. జిల్లడబుడకల రెవెన్యూలోని దళితులు సాగు చేసుకుంటున్న సర్వేనెం 163, 164లోని 42 ఎకరాలు అనుభవంలో దళితులు ఉన్నారని, అయితే భూస్వాములు బినామీ పేర్లతో 15 నుంచి 20ఎకరాలకు ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని పట్టాలు పొందారని ఆరోపించారు. పేదలకు ఇవ్వాల్సిన భూమి ధనవంతులు ఆక్రమించుకున్నారని, వారిపై కలెక్టర్ విచారణ జరిపి పేద దళితులకు స్వాధీన పరచాలని కోరారు. ఓబులాపురం గ్రామంలోని దళితులు వారి అనుభవంలో ఉన్న అసైన్డ్‌భూములను కమిటీలో పెట్టి ఒక్కొక్కరికి 2ఎకరాలకు పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గూడూరు సుభాకర్, పొట్లపాడు సుధాకర్, అంజినయ్య, ఓబులాపురం గ్రామ దళితులు దస్తగిరి, సామేలు, దేవరాజు, రాజు, తిమోతి, వెంకటేష్, కౌలుట్ల, రంగన్న, దేవదానం తదితరులు పాల్గొన్నారు.

'యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి'

పత్తి కొండ టౌన్: కట్టమంచిరామలింగారెడ్డి పాఠశాల విద్యార్థిని ప్రీతిబాయి ఆత్మహత్యకు యాజమాన్యమే కారణమని, చర్యలు తీసుకోవాలని గిరిజన, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఆందోళన చేపట్టారు. గిరిజన, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తూ నాలుగు స్తంభాల కూడలిలో ధర్నా నిర్వహించారు. గిరిజన సంఘం, విద్యార్థి సంఘాల నాయకులు భాస్కర్, సురేంద్ర, నరేష్ మాట్లాడుతూ విద్యార్థి కుటుంబానికి



నాలుగు స్తంభాల కూడలిలో ఆందోళన

రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందించారు.కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు నబిరసూల్, వీరశేఖర్, నెట్టికంఠయ్య, అంజి, రాజశేఖర్, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'చైనా వస్తువులను బహిష్కరిద్దాం'

మద్దికెర: చైనా వస్తువులను బహిష్కరిద్దామని బీజేపీ జిల్లా మాజీ కార్యదర్శి చంద్రశేఖర్‌యాదవ్, మండల నాయకుడు శ్రీనివాసులు ఆర్ఎస్ఎస్ నాయకుడు శ్రీరాములు పిలుపునిచ్చారు. మద్దికెర గ్రామంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ చైనా కుట్రలను తిప్పి కొట్టాలంటే ఆ దేశ వస్తువులను బహిష్కరించినప్పుడే సాధ్యమన్నారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

'నష్ట పరిహారం జమచేయాలి'

దేవనకొండ: మండలంలోని 2014-2015 సంవత్సరంలో పెండింగ్‌లో ఉన్న నష్టపరిహారం బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని సీపీఐ మండల కార్యదర్శి నర్సారావు డిమాండ్ చేశారు. సీపీఐ, ప్రజా సంఘాల నాయకులు రైతులతో కలిసి తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా చేశారు. అనంతరం ఇన్‌చార్జి తహసీల్దార్ పుల్లయ్యకు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ 2014-2015 సంవత్సరానికి సంబంధించిన పరిహారం ఇవ్వడానికి అధికారులు కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న పరిహార నిధుల్లో రైతులు ఖాతా నెంబర్లలో తప్పులు ఉన్నట్ల అధికారులు చెబుతున్నారని, సవరణ చేసినా ఇప్పటికీ బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమకాలేదని తెలిపారు. 2016 సంవత్సరంలో కూడా వర్షాభావంతో పంటలు ఎండుదశకు చేరుకున్నాయని, మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ, ప్రజా సంఘాల నాయకులు కృష్ణ, రామాంజి, ఏఐఎస్ఎఫ్ కార్యవర్గ సభ్యులు జనార్దన్, గుమ్మరాళ్ళ సంజప్ప, పల్లెదొడ్డి లక్ష్మీనారాయణ, యువజన సంఘం నాయకులు నెట్టేకల్లు, రామాంజి పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం అమ్మితే చర్యలు: ఎక్సైజ్ సీఐ

తుగ్గలి: ఎన్నికలు కోడ్ అమలులో ఉండడం వల్ల మద్యం దుకాణాలను బంద్ చేయించామని, ప్రభుత్వ నియమాలకు విరుద్ధంగా అక్రమంగా మద్యం అమ్మితే చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్ హెచ్చరించారు. మండల కేంద్రంలో బంద్ చేసిన వైన్స్‌షాపును పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ బెల్టు షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అందరూ ప్రభుత్వ నిబంధనలను పాటించాలని సూచించారు.

‘గిట్టుబాటు ధర కల్పించడమే ఇనాం లక్ష్యం’

పత్తికొండ: రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలన్న లక్ష్యంతోనే ఇనాం(ఆన్‌లైన్ మార్కెటింగ్) విధానాన్ని ప్రభుత్వం అమలులోకి తీసుకు వచ్చిందని మార్కెటింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ లావణ్య, ఇనాం జాతీయ సమన్వయ కర్త జేఎస్ ఆనంద్ అన్నారు. ఇనాం విధానంపై పత్తికొండ మార్కెట్‌యార్డులో సెక్రెటరీ రూప్‌కుమార్ ఆధ్వర్యంలో రైతులకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ 2022 నాటికి దేశవ్యాప్తంగా రైతుల ఆదాయం రెట్టింపు చేయాలన్న సంకల్పంతో కేంద్రం ఈ విధానాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. ముందుగా జిల్లాలోని మార్కెట్లను, తరువాత రాష్ట్రంలో మార్కెట్లను, ఆ తరువాత దేశంలో మార్కెట్లన్నింటినీ ఆన్‌లైన్‌లో అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. ఈ విధానం ద్వారా ఆన్‌లైన్ పెండింగ్ (వేలం పాట) ద్వారా వ్యాపారులు ఏ మార్కెట్‌లో



మాట్లాడుతున్న మార్కెటింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ లావణ్య

నైనా కొనుగోలు చేయవచ్చని తెలిపారు. అలాగే రైతులు కూడా మొబైల్ యాప్ ద్వారా ఏ మార్కెట్లలో ఎంత ధరకు సరుకు అమ్ముడుబోతుందో గుర్తించి ఆ మార్కెట్‌యార్డులలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కమీషన్ ఏజెంట్లను సంప్రదించి పంటను అమ్ముకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఒకే లైసెన్సు విధానం ద్వారా గుర్తింపు పొందిన వ్యాపారులు దేశంలో ఏ మార్కెట్ లోనైనా సరుకును కొనవచ్చన్నారు. దేశవ్యాప్తంగా 418 మార్కెట్లలో ఇనాం విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 324 మార్కెట్‌యార్డులు ఉండగా, అందులో 22 మార్కెట్‌యార్డులు ఇనాం విధానం అమలు చేస్తున్నాయన్నాని తెలిపారు. జిల్లాలో పత్తికొండ, ఎమ్మిగనూరు, ఆదోని, కర్నూలు మార్కెట్లలో ఇనాం విధానం అమలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఇనాం జాతీయ ట్రైనర్ జేడీఆర్ చక్రవర్తి, స్టేట్ ట్రైనర్ మోహినుద్దీన్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

‘బ్యాంకుల విలీనాన్ని విరమించుకోవాలి’

పత్తికొండ: దేశవ్యాప్తంగా నేషనల్ బ్యాంకులను విలీనం చేసే దిశగా ప్రభుత్వం చేపడుతున్న విధానాన్ని విరమించుకోవాలని స్టేట్‌బ్యాంక్ యూనియన్ లోకల్ కార్యదర్శి రమ్య, ఆఫీసర్స్ అసోసియేషన్ కార్యదర్శి సలీం అహమ్మద్ డిమాండ్ చేశారు. బ్యాంక్‌లలో నెలకొన్న వివిధ సమస్యలను పరిష్కరించాలని యూనిటెడ్ కోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ ఇచ్చిన పిలుపు మేరకు పత్తికొండ స్టేట్ బ్యాంక్ సిబ్బంది మంగళవారం బంద్ నిర్వహించారు. బ్యాంక్ ఎదుట వారు నినాదాలు చేశారు. రూ.లక్షల కోట్లు తిరిగిరాని అప్పులతో బ్యాంకులు దివాలాస్థితికి చేరుకున్నాయని, అప్పుల రికవరీకి కేంద్రం ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న



బ్యాంకు ఎదుట సిబ్బంది ధర్నా

పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ రవీంద్రనాయక్, హెడ్ క్యాషియర్ శరత్, ఫీల్డ్ ఆఫీసర్ గఫర్, బ్యాంక్ సిబ్బంది నరసింహులు, సుదర్శన్‌రెడ్డి, వెంకటరమణ, మురళి, నవీన్, మారుతి, దుర్గా, లక్ష్మీప్రసన్న, రంగన్న, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

‘కరువు ప్రాంతంగా ప్రకటించాలి’

పత్తికొండటౌన్: పత్తికొండ నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఎం డివిజన్ కార్యదర్శి వీరశేఖర్, నాయకులు రంగారెడ్డి, దస్తగిరి, అంజి డిమాండ్ చేశారు. స్థానిక ఈశ్వర్‌రెడ్డి భవన్‌లో మంగళారం వారు విలేఖర్లతో మాట్లాడారు. నియోజకవర్గంలో ఉన్న చెరువులన్నింటిలో హంద్రీ నీవా జలాలను నింపాలని, పందికోన రిజర్వాయర్ కింద కుడి, ఎడమ కాలువలను పూర్తి చేసి పంట పొలాలకు సాగునీరు అందించాలని కోరారు.

‘ఉన్నత స్థాయికి చేరుకోవాలి’

మద్దికెర: విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి ఆకాంక్షించారు. మద్దికెర గ్రామానికి చెందిన రంజాన్‌బీ జడ్పీ బాలికల పాఠశాలలో పదో తరగతి చదివి ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీకి ఎంపిక కావడంతో అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోండి: సీఐ

పత్తికొండటౌన్: గణేశ్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని సీఐ విక్రమసింహ నిర్వాహకులకు సూచించారు. మంగళవారం స్థానిక తన కార్యాలయంలో ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ నిర్వాహకులు పోలీసుల అనుమతి తీసుకోవాలని తెలిపారు. పత్తికొండ మండలంలో కొత్తపల్లి, అటికెలగుండు, హోసూరు, తుగ్గలి మండలంలో రాంపల్లి, కడమకుంట్ల, దేవనకొండ మండలంలో వెంకటాపురం గ్రామాల్లో గణేష్ ఉత్సవాలకు అనుమతి లేదని తెలిపారు. అల్లర్లకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

క్రీడా పోటీలు ప్రారంభం

తుగ్గలి: జొన్నగిరి జిల్లాపరిషత్ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ప్రధానోపాధ్యాయుడు రమేష్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 29న క్రీడా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ తదితర క్రీడా పోటీలను ఏర్పాటు చేస్తున్నామని, ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి క్రీడా దినోత్సవం రోజు బహుమతులను అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు పాండురాజు తదితరులు పాల్గొన్నారు.

‘లింగాకర్షణ బుట్టలతో పురుగుల నివారణ’

మద్దికెర: లింగాకర్షణ బుట్టలతో పత్తి పంటలో పురుగులు నివారించవచ్చని వ్యవసాయ శాఖాధికారి కిరణ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన మద్దికెర గ్రామంలోని పత్తి పొలంలో లింగాకర్షణ బుట్టలపై రైతులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఎకరాకు 10 నుంచి 12వరకు లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ కార్యాలయంలో లింగాకర్షణ బుట్టలు నిలువ ఉన్నాయని, కేవలం ఒక బుట్ట రూ.10 మాత్రమేనని తెలిపారు. కార్యక్రమంలో రైతులు చంద్రశేఖర్‌చౌదరి, కృష్ణ, హనుమప్ప, నాగరాజు, రామాంజనేయులు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



లింగాకర్షణ బుట్టలపై అవగాహన

అందరికీ ఉచితంగా విత్తనాలు

వర్షాభావ పరిస్థితుల వల్ల ప్రభుత్వం ఉచితంగా మంజూరు చేసిన ఉలువ విత్తనాలు రైతులందరికీ అందజేస్తామని సింగిల్‌విండో అధ్యక్షుడు చంద్రశేఖర్‌చౌదరి, ఉపాధ్యక్షుడు నాగరాజు, వ్యవసాయ శాఖాధికారి కిరణ్‌కుమార్ తెలిపారు. రైతులు వేరే పంటలు సాగు చేసి విత్తనాలు తీసుకున్నట్లు తెలిస్తే వారి వద్ద నుండి రికవరీ చేస్తామని హెచ్చరించారు. మరికొన్ని రోజుల్లో కొర్ర విత్తనాలు కూడా వస్తాయని తెలిపారు.

‘కుమార్‌గౌడ్ మృతి తీరని లోటు’

పత్తికొండ: రాష్ట్ర అపెక్స్ కమిటీ సభ్యుడు కుమార్‌గౌడ్ మృతి బాధాకరమని పత్తికొండ వీరశైవలింగాయత్ నాయకులు దండి మల్లికార్జున, నాగరాజు, రామలింగ అన్నారు. మంగళవారం పత్తికొండలో కుమార్‌గౌడ్ సంతాప సభను నిర్వహించారు. వీరశైవలింగాయత్‌కు చెందిన కుమార్‌గౌడ్ రాజకీయాల్లో ఇటు వ్యాపార రంగాల్లో అంచెలంచెలుగా ఎదుగుతూ మృతి చెందడం సంఘానికి తీరని లోటు వారు అన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు తుప్పటినాగన్న, శంకరప్ప, నీలకంఠ, శేఖర్, నాగభూషి, లక్ష్మన్న, నాగేష్, మల్లికార్జున పాల్గొన్నారు.

సాగు చేస్తున్న వారికే పట్టాలి ఇవ్వాలి

● ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య



మాట్లాడుతున్న దండు వీరయ్య

దేవనకొండ: మండలంలోని అసైన్డ్‌భూములు సాగు చేసుకుంటున్న దళితులకే పట్టాలు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండువీరయ్య కోరారు. జిల్లడబుడకల రెవెన్యూలోని దళితులు సాగు చేసుకుంటున్న సర్వేనెం 163, 164లోని 42 ఎకరాలు అనుభవంలో దళితులు ఉన్నారని, అయితే భూస్వాములు బినామీ పేర్లతో 15 నుంచి 20ఎకరాలకు ప్రభుత్వ భూములను స్వాదీనం చేసుకుని పట్టాలు పొందారని ఆరోపించారు. పేదలకు ఇవ్వాల్సిన భూమి ధనవంతులు ఆక్రమించుకున్నారని, వారిపై కలెక్టర్ విచారణ జరిపి పేద దళితులకు స్వాధీన పరచాలని కోరారు. ఓబులాపురం గ్రామంలోని దళితులు వారి అనుభవంలో ఉన్న అసైన్డ్‌భూములను కమిటీలో పెట్టి ఒక్కొక్కరికి 2ఎకరాలకు పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గూడూరు సుభాకర్, పొట్లపాడు సుధాకర్, అంజినయ్య, ఓబులాపురం గ్రామ దళితులు దస్తగిరి, సామేలు, దేవరాజు, రాజు, తిమోతి, వెంకటేష్, కౌలుట్ల, రంగన్న, దేవదానం తదితరులు పాల్గొన్నారు.

‘యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి’

పత్తికొండ టౌన్: కట్టమంచిరామలింగారెడ్డి పాఠశాల విద్యార్థిని ప్రీతిబాయి ఆత్మహత్యకు యాజమాన్యమే కారణమని, చర్యలు తీసుకోవాలని గిరిజన, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఆందోళన చేపట్టారు. గిరిజన, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తూ నాలుగు స్తంభాల కూడలిలో ధర్నా నిర్వహించారు. గిరిజన సంఘం, విద్యార్థి సంఘాల నాయకులు భాస్కర్, సురేంద్ర, నరేష్ మాట్లాడుతూ విద్యార్థి కుటుంబానికి



నాలుగు స్తంభాల కూడలిలో ఆందోళన

రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందించారు.కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు నబిరసూల్, వీరశేఖర్, నెట్టికంఠయ్య, అంజి, రాజశేఖర్, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

‘చైనా వస్తువులను బహిష్కరిద్దాం’

మద్దికెర: చైనా వస్తువులను బహిష్కరిద్దామని బీజేపీ జిల్లా మాజీ కార్యదర్శి చంద్రశేఖర్‌యాదవ్, మండల నాయకుడు శ్రీనివాసులు ఆర్‌ఎస్‌ఎస్ నాయకుడు శ్రీరాములు పిలుపునిచ్చారు. మద్దికెర గ్రామంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ చైనా కుట్రలను తిప్పి కొట్టాలంటే ఆ దేశ వస్తువులను బహిష్కరించినప్పుడే సాధ్యమన్నారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

‘నష్ట పరిహారం జమచేయాలి’

దేవనకొండ: మండలంలోని 2014-2015 సంవత్సరంలో పెండింగ్‌లో ఉన్న నష్టపరిహారం బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని సీపీఐ మండల కార్యదర్శి నర్సారావు డిమాండ్ చేశారు. సీపీఐ, ప్రజా సంఘాల నాయకులు రైతులతో కలిసి తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా చేశారు. అనంతరం ఇన్‌చార్జి తహసీల్దార్ పుల్లయ్యకు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ 2014-2015 సంవత్సరానికి సంబంధించిన పరిహారం ఇవ్వడానికి అధికారులు కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న పరిహార నిధుల్లో రైతులు ఖాతా నెంబర్లలో తప్పులు ఉన్నట్ల అధికారులు చెబుతున్నారని, సవరణ చేసినా ఇప్పటికీ బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమకాలేదని తెలిపారు. 2016 సంవత్సరంలో కూడా వర్షాభావంతో పంటలు ఎండుదశకు చేరుకున్నాయని, మండలాన్ని కురువు ప్రాంతంగా ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ, ప్రజా సంఘాల నాయకులు కృష్ణ, రామాంజి, ఏఐఎస్ఎఫ్ కార్యవర్గ సభ్యులు జనార్దన్, గుమ్మరాళ్ళ సంజప్ప, పల్లెదొడ్డి లక్ష్మీనారాయణ, యువజన సంఘం నాయకులు నెట్టేకల్లు, రామాంజి పాల్గొన్నారు.

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

ఎమ్మిగనూరు: మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను మంగళవారం అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ప్రభుత్వ భవిత మానసిక దివ్యాంగుల పాఠశాలలో చిరంజీవి, పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, స్థానిక శివథియేటర్ కాంప్లెక్స్‌లో థియేటర్ నిర్వాహకులు, సిబ్బంది, చిరంజీవి అభిమానులు కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో చిరంజీవి, పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ సభ్యులు నాగరాజు, దామోదార్‌రెడ్డి, ఎంఎస్ నగర్, శివ తదితరులు పాల్గొన్నారు.

చెత్తకుప్పగా ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయం

ఇబ్బందుల్లో ఉపాధి సిబ్బంది



కార్యాలయంలో కుప్పలుగా పడి ఉన్న రికార్డుల సంచులు

ఎమ్మిగనూరు రూరల్: ఎమ్మిగనూరు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యాలయం చెత్తకుప్పగా మారింది. గత కొన్నేళ్లుగా ఆయా గ్రామాలకు సంబంధించిన రికార్డులను సంచుల్లో నింపి కార్యాలయంలో పల వెనుక భాగంలో పడేయడంతో చెత్తకుప్పగా మారింది. కార్యాలయంలో రికార్డులను భద్రపరిచేందుకు ఎలాంటి బీరువాలు, అల్మారాలు, పెట్టెలను ఏర్పాటు చేయలేదు. దీంతో రికార్డులను అధికారులు బస్తాల్లో నింపి గదిలోనే ఉంచుతున్నారు. కార్యాలయంలో సగం వరకు రికార్డుల సంచులే దర్శనమిస్తున్నాయి. కార్యాలయం లోపల అపరిశుభ్రంగా ఉండడంతో పాములు, తేళ్లు వస్తాయేమోనని సిబ్బంది భయాందోళనకు గురవుతున్నారు. రికార్డుల సంచులను ఒకదానిపై ఒకటి పడేయడంతో ఎలుకలు పెరిగిపోయాయి. రాత్రివేళల్లో గదిలోని రికార్డులను ఎలుకలు నాశనం చేస్తున్నాయని ఉపాధి సిబ్బంది పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రికార్డులను భద్రపరిచేందుకు బీరువాలు, పెట్టెలను ఏర్పాటు చేయాలని ఉపాధి సిబ్బంది కోరుతున్నారు.

అల్మారాలను ఏర్పాటు చేస్తాం



కార్యాలయంలో రికార్డులను భద్రపరిచేందుకు త్వరలో అల్మారాలను ఏర్పాటు చేస్తాం. ప్రస్తుతం రికార్డులను బస్తాల్లో భద్రపరిచాం. దీనివల్ల ఎలుకలు పెరిగిపోయి ఫైళ్లను నాశనం చేస్తున్నాయి. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలో అల్మారాలను ఏర్పాటు చేస్తాం.

– చంద్రశేఖర్, ఏపీవో

వైద్య సిబ్బందిపై డీఎంఅండ్‌హెచ్‌వో ఆగ్రహం



వైద్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో

గోనెగండ్ల: మీకు ఎన్నిమార్లు హెచ్చరించిన మీలో మార్పు రాదు.. ఇదే మీకి చివరి అవకాశం.. పాత పద్ధతిని అవలంబిస్తే ఇక మిమ్మల్ని ఇంటికి పంపుతామంటూ జిల్లా వైద్యాధికారి నరసింహులు గోనెగండ్ల వైద్య సిబ్బందిని హెచ్చరించారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. రికార్డులు అస్తవ్యస్తంగా ఉండటం పట్ల తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆసుపత్రిలో ఆరు మంది వైద్యులు నిర్వహించాల్సి ఉండగా కేవలం ఒకరు మాత్రమే విధులకు హజరవ్వడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఎన్ఎంలు, సూపర్‌వైజర్లు, డ్రస్సు కోడ్ లేకపోవడంతో వారు ఇకపై తప్పనిసరిగా విధి నిర్వహణ సమయం లో డ్రస్సు కోడ్‌ను వేసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

'బ్యాంకు ఉద్యోగుల సమ్మె విజయవంతం'



స్టేట్ బ్యాంకు ముందు ధర్నా చేస్తున్న ఉద్యోగులు

ఎమ్మిగనూరు: బ్యాంకు ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం చేపట్టిన సమ్మె విజయవంతమైంది. ఈ సందర్భంగా బ్యాంకు ఉద్యోగులు స్థానిక స్టేట్ బ్యాంకు ప్రధాన కార్యాలయం ముందు యూఎఫ్‌బీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ బ్యాంకు విలీనాలను రద్దు చేయాలని, బ్యాంకులకు రుణాలు చెల్లించకుండా ఉన్న బడా బకాయిదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, బ్యాంకుల ప్రైవేటీకరణను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగ సంఘాల నాయకులు సుధాకర్‌బాబు, ఈరమణి, శ్రీనివాసులు, తిమ్మప్ప, మల్లికార్జున పాల్గొన్నారు.

దైవందిన్నె వీఆర్ఏ మృతి

ఎమ్మిగనూరు రూరల్: మండలంలోని దైవందిన్నె వీఆర్ఏగా పనిచేస్తున్న లక్ష్మి(40) మంగళవారం తెల్లవారుజామున మృతిచెందింది. గత కొన్ని మాసాలుగా అనారోగ్యంతో బాధపడుతుండేది. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందింది. ఈ విషయాన్ని తెలుసుకున్న డీటీ లక్ష్మణ్‌దాస్ దహన సంస్కరణలకు రూ. 15వేల నగదును అందజేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

'పది వేల మరుగుదొడ్లు నిర్మించడమే లక్ష్యం'

గోనెగండ్ల: మండలంలోని పలు గ్రామాల్లో ఈ ఏడాది చివరి లోపు పది వేల మరుగుదొడ్లను నిర్మించడమే ప్రధాన లక్ష్యమని ఎంపీడీవో నాగరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మునెయ్య అన్నారు. మంగళ వా రం మండలంలోని పలు గ్రామాల్లోని మరుగుదొడ్లను వారు పరిశీలించారు. ఒక్కొక్క మరుగుదొడ్డి నిర్మాణానికి ప్రభుత్వం రూ. 15వేలు అందిస్తుందని తెలిపారు. వీరి వెంట అయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.

ఎల్లెల్సీకి నీరు విడుదల



మాట్లాడుతున్న తహసీల్దార్, ఎల్లెల్సీ ఏఈ

ఎమ్మిగనూరు రూరల్: ఎమ్మిగనూరు ఎల్లెల్సీ కాలువకు మంగళవారం సాయంత్రం తుంగభద్ర డ్యాం నీరు చేరింది. ఈ నీటిని తాగునీటి అవసరాల కోసం టీబీ డ్యాం నుంచి ఎల్లెల్సీ కాలువకు నీటిని విడుదల చేస్తున్నట్లు తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎల్లెల్సీ ఏఈ రామాంజినేయులు తెలిపారు. మంగళవారం వారు విలేఖరులతో మాట్లాడుతూ టీబీ డ్యాం నుంచి 700ల క్యూసెక్కుల నీటిని ఎల్లెల్సీకి వది లారని, ఆంధ్ర సరిహద్దుకు చేరే సరికి 500 క్యూసెక్కుల మేరా నీరు వస్తుందన్నారు. ఈ నీటితో సిరాళదొడ్డి, మల్కాపురం, బనవాసి, కోటేకల్లు, చెన్నాపురం, వెంకటాపురం, నక్కలమిట్ట, ఎస్. నాగలాపురం, ఎర్రకోట, కడిమెట్ల చెరువులను నింపుతున్నట్లు తెలిపారు.

'విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం'

ఎమ్మిగనూరు టౌన్: విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయమని డీఎం అండ్ హెచ్‌వో నరసింహులు అన్నారు. మంగళవారం అయా పాఠశాలలో చేపట్టిన ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో చదివే విద్యార్థులందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలు కనుమరుగవుతాయి: యూటీఎఫ్

గోనెగండ్ల: స్వయం పోషక స్వతంత్ర్య పాఠశాలల బిల్లు అమల్లోకి వస్తే ప్రభుత్వ పాఠశాలలు కనుమరుగవుతాయని యూటీఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు రంగన్న, రంగస్వామి, మండల శాఖ అధ్యక్షులు శేఖర్‌బాబు, నరసింహులు అన్నారు. స్థానిక ఎంఆర్‌సీ భవనం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వం స్వయం పోషక స్వతంత్ర్య పాఠశాల బిల్లును తీసుకొని వస్తే రాష్ట్రంలో చాలా ప్రభుత్వ పాఠశాలలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందన్నారు. ఇందుకు సంబంధించిన బిల్లులో పిల్లల తల్లిదండ్రుల నుంచి ఫీజులను వసూలు చేసి పాఠశాలలను వాళ్లే నడుపుకోవాలని ఆ బిల్లులో పొందుపర్చిరన్నారు. కార్యక్రమంలో మునెప్ప, సలోమీ, విశ్రాంతి, లక్ష్మీదేవి, రంగన్న, రంగనాథ్, మునెప్ప, జోసెఫ్ పాల్గొన్నారు.

విద్యార్థుల కొవ్వొత్తుల ప్రదర్శన

ఎమ్మిగనూరు: కర్నూలులోని కట్టమంచి రామలింగారెడ్డి పాఠశాలలో చనిపోయిన ప్రీతిబాయి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ మంగళవారం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థినులు పట్టణంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. హాస్టల్ నుంచి ర్యాలీగా వచ్చిన వారు స్థానిక సోమప్ప సర్కిల్‌లో కొవ్వొత్తులు వెలిగించి ప్రీతిబాయి ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు నరసన్న మాట్లాడుతూ ప్రీతిబాయి మృతికి కారణమైన వారిపై నిర్భయ కేసు నమోదు చేయాలని, వారి కుటుంబానికి రూ.30లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ బెన్నమ్మ, సంఘం నాయకులు ఖాజ, మంజు, రామాంజినేయులు పాల్గొన్నారు.

'సమస్యలు పరిష్కరించాలి'

ఎమ్మిగనూరు: పట్టణంలోని 26వ వార్డు న్యూ ఇందిరా నగర్ కాలనీలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని కాలనీ వాసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మున్సిపల్ కమిషనర్ రఘురామిరెడ్డిని కలిసి వినతిప్రతం ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీకి చెందిన యువకులు మాట్లాడుతూ కాలనీలో రోడ్లు, డ్రైనేజీలు లేకపోవడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

పురాతన ఆలయానికి మహర్దశ

- ఆలయ అభివృద్ధికి ముందుకు వచ్చిన దాతలు
- రూ. 10లక్షలతో ఆలయ నిర్మాణానికి శ్రీకారం



పురాతన ఆంజనేయస్వామి ఆలయంలో నిర్మాణం చేపడుతున్న దృశ్యం

నందవరం: నందవరంలో వెలసిన ఆంజనేయస్వామి పురాతన ఆలయానికి మహర్దశ వచ్చింది. ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు దాతలు దేశాయి గ్రూప్ ముందుకు వచ్చింది. రూ.10లక్షలతో ఆలయ నిర్మాణానికి మంగళవారం శ్రీకారం చుట్టారు. గ్రామంలో దసర ఉత్సవాలు జరగాలంటే ఆంజనేయస్వామి ఆలయం దగ్గర జమ్మిచెట్టుకు పూజలు చేసిన అనంతరం ఊరేగింపుగా వచ్చి ఉత్సవాలు జరుపుకోవడం అనవాయితీ. అయితే ఆలయం శిథిలావస్థకు చేరుకోవడంతో దానిని అభివృద్ధి చేసేందుకు దేశాయి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు.

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

ఎమ్మిగనూరు: మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను మంగళవారం అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. పట్టణం లోని ప్రభుత్వ భవిత మానసిక దివ్యాంగుల పాఠశాలలో చిరంజీవి, పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, స్థానిక శివథియేటర్ కాంప్లెక్స్‌లో థియేటర్ నిర్వాహకులు, సిబ్బంది, చిరంజీవి అభిమానులు కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో చిరంజీవి, పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ సభ్యులు నాగరాజు, దామోదార్‌రెడ్డి, ఎంఎస్ నగర్, శివ తదితరులు పాల్గొన్నారు.

చెత్తకుప్పగా ఎన్‌ఆర్‌ఈజీఎస్ కార్యాలయం

ఇబ్బందుల్లో ఉపాధి సిబ్బంది

ఎమ్మిగనూరు రూరల్: ఎమ్మిగనూరు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యాలయం చెత్తకుప్పగా మారింది. గత కొన్నేళ్లగా ఆయా గ్రామాలకు సంబంధించిన రికార్డులను సంచుల్లో నింపి కార్యాలయంలో పల వెనుక బాగంలో పడేయడంతో చెత్తకుప్పగా మారింది. కార్యాలయంలో రికార్డులను భద్రపరిచేందుకు ఎలాంటి బీరువాలు, అల్మారాలు, పెట్టెలను ఏర్పాటు చేయలేదు. దీంతో రికార్డులను అధికారులు బస్తాల్లో నింపి గదిలోనే ఉంచుతున్నారు. కార్యాలయంలో సగం వరకు రికార్డుల సంచులే దర్శనమిస్తున్నాయి. కార్యాలయం లోపల అపరిశుభ్రంగా ఉండడంతో పాములు, తేళ్లు వస్తాయేమోనని సిబ్బంది భయాందోళనకు గురవుతున్నారు. రికార్డుల సంచులను ఒకదానిపై ఒకటి పడేయడంతో ఎలుకలు పెరిగిపోయాయి. రాత్రివేళల్లో గదిలోని రికార్డులను ఎలుకలు నాశనం చేస్తున్నాయని ఉపాధి సిబ్బంది పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రికార్డులను భద్రపరిచేందుకు బీరువాలు, పెట్టెలను ఏర్పాటు చేయాలని ఉపాధి సిబ్బంది కోరుతున్నారు.


కార్యాలయంలో కుప్పలుగా పడి ఉన్న రికార్డుల సంచులు

అల్మారాలను ఏర్పాటు చేస్తాం

కార్యాలయంలో రికార్డులను భద్రపరిచేందుకు త్వరలో అల్మారాలను ఏర్పాటు చేస్తాం. ప్రస్తుతం రికార్డులను బస్తాల్లో భద్రపరిచాం. దీనివల్ల ఎలుకలు పెరిగిపోయి ఫైళ్లను నాశనం చేస్తున్నాయి. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలో అల్మారాలను ఏర్పాటు చేస్తాం. - చంద్రశేఖర్, ఏపీవో



వైద్య సిబ్బందిపై డీఎంఅండ్‌హెచ్‌వో ఆగ్రహం

గోనెగండ్ల: మీకు ఎన్ని మార్లు హెచ్చరించిన మీలో మార్పు రాదు.. ఇదే మీకే చివరి అవకాశం.. పాత పద్ధతిని అవలంబిస్తే ఇక మిమ్మల్ని ఇంటికి పంపుతామంటూ జిల్లా వైద్యాధికారి నరసింహులు గోనెగండ్ల వైద్య సిబ్బందిని హెచ్చరించారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. రికార్డులు అస్తవ్యస్తంగా ఉండటం పట్ల తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆసుపత్రిలో ఆరు మంది వైద్యులు నిర్వహించాల్సి ఉండగా కేవలం ఒకరు మాత్రమే విధులకు హాజరవ్వడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఎన్ఎంలు, సూపర్‌వైజర్లు, డ్రస్సు కోడ్ లేకపోవడంతో వారు ఇకపై తప్పనిసరిగా విధి నిర్వహణ సమయం లో డ్రస్సు కోడ్‌ను వేసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.


వైద్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో

'బ్యాంకు ఉద్యోగుల సమ్మె విజయవంతం'


స్టేట్ బ్యాంకు ముందు ధర్నా చేస్తున్న ఉద్యోగులు

ఎమ్మిగనూరు: బ్యాంకు ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం చేపట్టిన సమ్మె విజయవంతమైంది. ఈ సందర్భంగా బ్యాంకు ఉద్యోగులు స్థానిక స్టేట్ బ్యాంకు ప్రధాన కార్యాలయం ముందు యూఎఫ్‌బీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ బ్యాంకు విలీనాలను రద్దు చేయాలని, బ్యాంకులకు రుణాలు చెల్లించకుండా ఉన్న బడా బకాయిదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, బ్యాంకుల ప్రైవేటీకరణను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగ సంఘాల నాయకులు సుధాకర్‌బాబు, ఈరమణి, శ్రీనివాసులు, తిమ్మప్ప, మల్లికార్జున పాల్గొన్నారు.

దైవందిన్నె వీఆర్ఏ మృతి

ఎమ్మిగనూరు రూరల్: మండలంలోని దైవందిన్నె వీఆర్ఏగా పనిచేస్తున్న లక్ష్మి(40) మంగళవారం తెల్లవారుజామున మృతిచెందింది. గత కొన్ని మాసాలుగా అనారోగ్యంతో బాధపడుతుండేది. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందింది. ఈ విషయాన్ని తెలుసుకున్న డీటీ లక్ష్మణ్‌దాస్ దహన సంస్కరణలకు రూ. 15వేల నగదును అందజేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

'పది వేల మరుగుదొడ్లు నిర్మించడమే లక్ష్యం'

గోనెగండ్ల: మండలంలోని పలు గ్రామాల్లో ఈ ఏడాది చివరి లోపు పది వేల మరుగుదొడ్లను నిర్మించడమే ప్రధాన లక్ష్యమని ఎంపీడీవో నాగరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మునెయ్య అన్నారు. మంగళ వారం మండలంలోని పలు గ్రామాల్లోని మరుగుదొడ్లను వారు పరిశీలించారు. ఒక్కొక్క మరుగుదొడ్డి నిర్మాణానికి ప్రభుత్వం రూ. 15వేలు అందిస్తుందని తెలిపారు. వీరి వెంట ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.

ఎల్లెల్సీకి నీరు విడుదల

ఎమ్మిగనూరు రూరల్: ఎమ్మిగనూరు ఎల్లెల్సీ కాలువకు మంగళవారం సాయంత్రం తుంగభద్ర డ్యాం నీరు చేరింది. ఈ నీటిని తాగునీటి అవసరాల కోసం టీబీ డ్యాం నుంచి ఎల్లెల్సీ కాలువకు నీటిని విడుదల చేస్తున్నట్లు తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎల్లెల్సీ ఏఈ రామాంజినేయులు తెలిపారు. మంగళవారం వారు విలేఖరులతో మాట్లాడుతూ టీబీ డ్యాం నుంచి 700ల క్యూసెక్కుల నీటిని ఎల్లెల్సీకి వది లారని, ఆంధ్ర సరిహద్దుకు చేరే సరికి 500 క్యూసెక్కుల మేరా నీరు వస్తుందన్నారు. ఈ నీటితో సిరాల్‌దొడ్డి, మల్కాపురం, బనవాసి, కోటేకల్లు, చెన్నాపురం, వెంకటాపురం, నక్కలమిట్ట, ఎస్. నాగలాపురం, ఎర్రకోట, కడిమెట్ల చెరువులను నింపుతున్నట్లు తెలిపారు.


మాట్లాడుతున్న తహసీల్దార్, ఎల్లెల్సీ ఏఈ

'విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం'

ఎమ్మిగనూరు టౌన్: విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయమని డీఎం అండ్ హెచ్‌వో నరసింహులు అన్నారు. మంగళవారం ఆయా పాఠశాలలో చేపట్టిన ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలు కనుమరుగవుతాయి: యూటీఎఫ్

గోనెగండ్ల: స్వయం పోషక స్వతంత్ర్య పాఠశాలల బిల్లు అమల్లోకి వస్తే ప్రభుత్వ పాఠశాలలు కనుమరుగవుతాయని యూటీఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు రంగన్న, రంగస్వామి, మండల శాఖ అధ్యక్షులు శేఖర్‌బాబు, నరసింహులు అన్నారు. స్థానిక ఎంఆర్సీ భవనం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వం స్వయం పోషక స్వతంత్ర్య పాఠశాల బిల్లును తీసుకొని వస్తే రాష్ట్రంలో చాలా ప్రభుత్వ పాఠశాలలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందన్నారు. ఇందుకు సంబంధించిన బిల్లులో పిల్లల తల్లిదండ్రుల నుంచి ఫీజులను వసూలు చేసి పాఠశాలలను వాళ్లే నడపుకోవాలని ఆ బిల్లులో పొందుపర్చిన్నారు. కార్యక్రమంలో మునెప్ప, సలోమీ, విశ్రాంతి, లక్ష్మీదేవి, రంగన్న, రంగనాథ్, మునెప్ప, జోసెఫ్ పాల్గొన్నారు.

ఉరుకుంద ఈరన్నకు
కిలో వెండి విరాళం


వెండిని విరాళంగా ఇస్తున్న దాతలు

కౌతాళం: ఉరుకుందలో వెలసిన ఈరన్న (నరసింహ) స్వామికి భక్తులు కిలో వెండిని విరాళంగా ఇచ్చారు. మహానందికి చెందిన రిటైర్డ్ దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ కాటమరాజు, ఆయన కుమారుడు చరణ్‌రాజు కిలో వెండి బిస్కెట్లను విరాళంగా ఆలయ పర్యవేక్షకుడు వెంకటేశ్వరరావుకు అందజేశారు. దాతల ను ఆలయ సిబ్బంది శాలువ, పూలమాలలతో సత్కరించారు. ఆలయ అభివృద్ధికి దాతలు విరివిగా విరాళాలు ఇవ్వాలని అధికారులు కోరారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది రమేష్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థుల కొవ్వొత్తుల ప్రదర్శన

ఎమ్మిగనూరు: కర్నూలులోని కట్టమంచి రామలింగారెడ్డి పాఠశాలలో చనిపోయిన ప్రీతిబాయి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ మంగళవారం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థినులు పట్టణంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. హాస్టల్ నుంచి ర్యాలీగా వచ్చిన వారు స్థానిక సోమప్ప సర్కిల్‌లో కొవ్వొత్తులు వెలిగించి ప్రీతిబాయి ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు నరసన్న మాట్లాడుతూ ప్రీతిబాయి మృతికి కారణమైన వారిపై నిర్భయ కేసు నమోదు చేయాలని, వారి కుటుంబానికి రూ.30లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ జెన్నమ్మ, సంఘం నాయకులు ఖాజ, మంజు, రామాంజినేయులు పాల్గొన్నారు.

'సమస్యలు పరిష్కరించాలి'

ఎమ్మిగనూరు: పట్టణంలోని 26వ వార్డు న్యూ ఇందిరా నగర్ కాలనీలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని కాలనీ వాసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మున్సిపల్ కమిషనర్ రఘురామిరెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీకి చెందిన యువకులు మాట్లాడుతూ కాలనీలో రోడ్లు, డ్రైనేజీలు లేకపోవడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

పురాతన ఆలయానికి మహర్దశ

- ఆలయ అభివృద్ధికి ముందుకు వచ్చిన దాతలు
- రూ. 10లక్షలతో ఆలయ నిర్మాణానికి శ్రీకారం

నందవరం: నందవరంలో వెలసిన ఆంజనేయస్వామి పురాతన ఆలయానికి మహర్దశ వచ్చింది. ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు దాతలు దేశాయి గ్రూప్ ముందుకు వచ్చింది. రూ.10లక్షలతో ఆలయ నిర్మాణానికి మంగళవారం శ్రీకారం చుట్టారు. గ్రామంలో దసర ఉత్సవాలు జరగాలంటే ఆంజనేయస్వామి ఆలయం దగ్గర జమ్మిచెట్టుకు పూజలు చేసిన అనంతరం ఊరేగింపుగా వచ్చి ఉత్సవాలు జరుపుకోవడం ఆనవాయితీ. అయితే ఆలయం శిధిలావస్థకు చేరుకోవడంతో దానిని అభివృద్ధి చేసేందుకు దేశాయి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు.


పురాతన ఆంజనేయస్వామి ఆలయంలో నిర్మాణం చేపడుతున్న దృశ్యం